

ఆంధ్ర ప్రదేశ్

ఏప్రిల్ 1958
సంపుటి 2 చైత్రము, శాలివాహనశకము - 1879 సంచిక






జాగీర్దారు శ్రీ జానం వెంకటరాజారాం తల్లి శ్రీమతి రంగమ్మగారిచే నిర్మితమైన భవనం, ప్రభుత్వపాఠశాల నిమిత్తం 12-3-58 న ప్రభుత్వాని కివ్వబడింది. ఆ సందర్భంలో, నల్గొండజిల్లా రామలింగం గ్రామంలో జరిగిన పుత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు



24-3-1958 న హైదరాబాదులోని సరోజినీదేవిహాలు వద్ద వేన్ స్టేట్ యూనివర్సిటీ



ఆంధ్రప్రదేశ్

ఏప్రిల్, 1958.

సంపుటి 2 — సంచిక 6

చైత్రము, శాలివాహనశకము - 1880

విషయసూచిక


— చందా వివరాలు —

సంవత్సరానికి రూ. 1-8-0 లేక 1 రూపాయి 50 నయాపైసలు

విడిప్రతి 2 అణాలు లేక 12 నయాపైసలు


ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధముల శాఖచే ప్రచురింపబడి

సిటిజన్ ప్రెస్‌లో ముద్రింపబడినది.



ముఖచిత్రం

భద్రాచలంలోని శ్రీరామాలయం



హుస్సేన్ సాగర్ మత్స్య పోషణ కేంద్రం.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో

మత్స్యసంపద అభివృద్ధి

సాధారణంగా భారతీయుల ఆహారంలో ధాతు పుష్టికి మిక్కిలి అవసరమైన మాంసకృత్తులు లోపించి వుంటాయి జంతుమాంసం, కోడిమాంసం మున్నగు వాటికంటె చేపలు మంచివి అవి చౌకగా కూడా లభిస్తాయి. అదైన అవి దేశంలో పెద్ద ప్రాంతాలలోని సగటు మానవుని ఆహారంలో ఒక ముఖ్య భాగమై వున్నాయి అదృష్టవశాత్తూ, ఆంధ్రప్రదేశ్‌కి 600 మైళ్ళ పొడుగు తీర ప్రదేశ మున్నది. చేపలు పట్టడానికనువైన సముద్రప్రదేశం 12,000 చ. మైళ్లు లేక 76,80,000 యెకరాలు అని అంచనా వేయబడింది

మత్స్యసంపద అభివృద్ధి కార్యక్రమంలో 5 ప్రధానమైన భాగాలున్నాయి 1. డైరెక్షన్ 2. సముద్ర రేవుల అభివృద్ధి 3. ఇతర రేవుల అభివృద్ధి 4. పరిశోధన 5. సోషియో-యెకనమిక్సు

తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రలో 97 67 లక్షల చిరు చేపలు సేకరించబడి, ప్రభుత్వ శాఖకు చెందిన నీటి వనరులలో నిలువచేయ బడినవి. ప్రైవేటు మత్స్య పోషకులకు కూడా అవి పంపిణీ చేయబడినవి. , మొత్తం యించుమించు 10,000 టన్నుల చేపలు వుత్పత్తి చేయబడినవి. మనది వుష్ణదేశం కావడంవల్ల పట్టిన చేపలు త్వరగా చెడిపోతాయి. కాబట్టి తొలి ప్రణాళిక కాలంలో 3 మత్స్య శుద్ధి కేంద్రాలు ప్రారంభింప బడినవి. చేపల

శుద్ధికై వుప్పు యిక్కడ సబ్సిడీ ధరలకు యివ్వ బడేది. ఈ కేంద్రాలలో సుమారు 2,500 టన్నుల చేపలు శుద్ధి చేయబడినవి. రేవు కేంద్రాల నుంచి చేపల శీఘ్రరవాణాకై ప్రభుత్వ మత్స్య శాఖ రెండు వాన్‌లను యేర్పరచింది. అవి యించుమించు 268 టన్నుల చేపల్ని రవాణా చేసినవి. జాలర్లు వలల్ని బాగు చేసుకుని యెక్కువ చేపలు పట్టుకోడానికై వారికి నూలును సబ్సిడీ ధరలకు యీ శాఖ లభింపు చేసింది. సముద్రంలో లోతురేవుల్లో చేపలు పట్టడానికై సమష్టి మద్రాసు రాష్ట్రంలో 8 మోటారు బోట్లు కొనబడినవి. వాటిలో ఒకటి కాకినాడలో వుంచబడింది. తొలి ప్రణాళిక కాలంలో అది కొంతకాలం పనిచేసింది కాని అది యెక్కువగా మరమ్మతులలో వుండేది. చేపలుపట్టే స్థానిక నావలు రెండింటికి 10 హా. ప. మారిన్ డీసెల్ ఇంజన్లు అమర్చ బడినవి. ఇవి సముద్రంలో చేపలు పట్టడానికి బాగా వుపయోగించేవి. చేపలు చెడిపోకుండా నిలవ చేయడానికి 50 టన్నులు పట్టే మంచుగడ్డ యంత్రం ఒకటి టి. సి. ఏ. క్రింద కానుకగా లభించింది కాని అది స్థాపించ బడలేదు.

తెలంగాణా ప్రాంతంలో, మహబూబ్‌నగరం, కరీంనగరం జిల్లాల్లోని మత్స్యసంపద అభివృద్ధి పరచ బడినది. చిరు చేపల్ని సేకరించి, ఆ జిల్లాల్లోని వివిధ నీటి వనరుల్లో నిలవ చేయడం జరిగింది. ఇందు మూలంగా, తొలి ప్రణాళిక కాలంలో 80 లక్షల పౌనులకు మించి చేపలు వుత్పత్తి అయినవి.

ముప్పది పథకాలు

రాష్ట్రంలో మత్స్యసంపద అభివృద్ధికి యింకా యెంతో అవకాశ మున్నది. దీనిని బట్టి చూస్తే, తొలి ప్రణాళిక కాలంలో జరిగిన పనిదీ లెఖ్ఖలోది కాదు. కాబట్టి మిగిలిన దానిని ద్వితీయ ప్రణాళిక కాలంలో పూర్తి చేయాలని సంకల్పించ బడింది. ఇందు నిమిత్తం మొత్తం మీద 30 పథకాలు—18 ఆంధ్రలోను, 12 తెలంగాణాలోను—మొత్తం రూ. 110.51 లక్షల—రూ. 76.06 ఆంధ్రలోను, 34.45 తెలంగాణాలోను వ్యయంపై అమలు జరుపబడగలవు. ఈ సందర్భంలో రూ. 18.08 లక్షల వరకూ కేంద్ర ప్రభుత్వం నుంచి లభించ గలవు. ఇందులో రూ. 17.08 లక్షలు గ్రాంట్ల రూపంలో లభిస్తాయి.

ఆంధ్ర ప్రాంతంలో, ద్వితీయ ప్రణాళిక కాలంలో హెడ్‌క్వార్టర్సు సిబ్బందిని బలపరచాలని సంకల్పం. ప్రారంభమైన పథకాలు యింకా బాగా అమలు జరగాలనే వుద్దేశంతో యీ చర్య తలపెట్ట బడింది. ప్రభుత్వ శాఖ కార్యక్రమాల్ని గురించి ప్రజలకి, జాలర్లకి కూడా తెలియ చేయడం అవసరం. కాబట్టి ద్వితీయ ప్రణాళిక కాలంలో ఒక సమాచార యూనిట్టును యేర్పరచాలని సంకల్పం. రాష్ట్రంలో ఒక జలజంతు ప్రదర్శన స్థావరం కూడా నిర్మించబడగలదు. 'ఉప్పు సబ్సిడీ పథకం' క్రింద మరి 10 మత్స్య శుద్ధి కేంద్రాలు ప్రారంభింప బడగలవు. ఆపైన జాలర్లకి 45 మోటారు బోట్లు సబ్సిడీ ధరలకి యివ్వబడగలవు. బోట్ల ఖరీదు చిన్న చిన్న వాయిదాలలో 5 సంవత్సరాలలో వసూలు చేయబడుతుంది. ఈ 5 సంవత్సరాలలోను చేపలు పట్టని నెలలు చేరి వుండవు. జాలర్లకి ,000 నైలాన్ వలలు కూడా సబ్సిడీ ధరలకు యివ్వబడతాయి. మామూలు పడవలన్నిటి స్థానే మోటారు బోట్లను ప్రవేశ పెట్టడానికి చాలా కాలం పడుతుంది. కాబట్టి మోటారు బోట్లతో చేపలు పట్టడం యిప్పుడప్పుడే వ్యాప్తిలోకి రాదు. కాబట్టి మత్స్య శాఖ జాలర్లకి తెప్పలు చేసుకోడానికి పనికి వచ్చే 1 000 దుంగలను సబ్సిడీ ధరలకు యిస్తుంది. రాష్ట్రంలో అనువైన స్థలాల్లో 9 మారిన్‌ఫిషరీ కేంద్రాలు యేర్పాటు చేయబడతాయి. ఇక్కడ బోట్ల మరమ్మతుకి, మోటారు బోట్ల కవసరమయే విడి భాగాలు, నూనెల సరఫరాకి, వాతావరణ పరిస్థితుల్ని తెలియ జేయడానికి వసతి వుంటుంది. వినియోగ కేంద్రాలకి చేపల శీఘ్ర రవాణాకై ద్వితీయ ప్రణాళిక కాలంలో 10 వాన్‌లను, 2 కారియర్ బోట్లను కొనాలని కూడా సంకల్పించ బడింది.


త్వరగా పెరిగే రకం చిరుచేపలు కావాలని ప్రైవేటు మత్స్య పోషకులు చాల మంది అడుగు

తున్నారు. పొరుగు రాష్ట్రంలో యీ రకాలు వీలేనందున అక్కడివారు కూడా చాలమంది టిని అడుగుతున్నారు. కాబట్టి ప్రణాళిక కాలంలో 350 లక్షల చిరు చేపలు సేకరించ బడ గలవు ప్రస్తుతం వూరికే పడివున్న 600 చెరువుల్ని తీసుకుని వాటిలో కూడా చేపల్ని పెంచాలని సంకల్పం. చేపలు, చిరు చేపల్ని పెంచి కావలసిన మత్స్య పోషకులకివ్వడాని కేమి, చేపల యొక్క ఉత్పత్తి హెచ్చింపు విషయంలో ప్రయోగాలు జరపడానికేమి ప్రతి జిల్లాకు ఒక మత్స్య పోషణ కేంద్రం తప్పక వుండాలి. కాబట్టి జిల్లాల్లో 8 ప్రయోగ మత్స్య పోషణ కేంద్రాలు ప్రారంభించబడతాయి.

6 అడుగుల కంటె యెక్కువ లోతున్న చెరువుల్లో జాలర్లు ప్రస్తుతం చేపలు పట్టడం లేదు. వేసవికాలంలో నీటిలోతు తగ్గుతుంది. కాబట్టి వారు అప్పుడే చేపలు పడతారు. అయితే చెరువులలో నీరు తగ్గడంతో పాటే, మార్కెట్టుకి చేపలు విరివిగా రావడం, తన్మూలంగా వాటి ధర కూడా తగ్గడం జరుగుతుంది. అందుచేత, లోతు నీటి చేపల వేట యూనిట్టు నొకదానిని స్థాపించాలని సంకల్పించ బడింది. ఇక్కడ జాలర్లకి లోతునీటిలో చేపలు పట్టడం నేర్పబడుతుంది. అప్పుడు వారు సంవత్సరం పొడుగునా చేపల్ని పట్టి అమ్ముకుని, వాటికి సరైన ధరను పొందగలుగుతారు.

పరిశోధన కేంద్రాలు

ఏ పరిశ్రమనయినా సరైనపద్ధతిలో యేర్పాటు చేయాలంటె, అందుకు పూర్తి పరిశోధనవల్ల సేకరించిన సమాచారం కావాలి. మత్స్య పరిశ్రమాభివృద్ధివిషయంలో యిది మరీ అవసరం. ఎందువల్లనంటె, చేపల జీవిత చరిత్ర, ఆహారం, సంతానాభివృద్ధి విషయాలలో వాటి అలవాట్లు మున్నగు వాటికి సంబంధించిన సమాచార మేమీ మనకి తెలియదు. సముద్రపు చేపల విషయంలో, చేపలు పట్టడానికి మిక్కిలి అనువైనకాలం యేదో, చేపలు వలసవెళ్ళే ప్రదేశం యేమిటో, యెంతవరకూ పెరిగాక వాటిని పట్టవచ్చునో అన్న విషయాలను



జూబ్లీ హిల్ చెరువు దృశ్యం.

తెలుసుకోవలసివున్నది. అలాగే మిగిలిన రేవులవిషయంలో, చేపల వుత్పత్తిని పెంచేమార్గాలు, రవాణా సమయంలో యెక్కువ చేపలు చనిపోకుండా కాపాడే మార్గాలు మున్నగు వాటిని గురించి తెలుసుకోవలసివున్నది. కాబట్టి రెండు పరిశోధన కేంద్రాలను స్థాపించాలని సంకల్పించబడింది. ఒకటి సముద్రరేవులకి సంబంధించిన పనిని, రెండవది యితర రేవులకి సంబంధించిన పనిని చూస్తాయి

చేపలు మాంసకృత్తులు సమృద్ధంగా వున్న ఆహారమే కాదు. వాటినుంచి అనేకమైన యితర పదార్థాలను తయారు చేయవచ్చు కూడా ఈ వుపపదార్థాలను యింకా బాగా, చౌకగా తయారు చేసే విధానాలను కనుగొని వాటిని జాలర్లకి తెలియజేయాలి. మనకి సొరచేపలు చాలా యెక్కువగా లభిస్తాయి. వాటి కాలేయంతో తయారైన నూనెలో విటమిన్ 'ఎ' పుష్కలంగా వుంటుంది. కాబట్టి ఒక టెక్నలాజికల్ కేంద్రాన్ని ప్రారంభించాలని సంకల్పించబడింది దానిని చేరి ఒక చేపనూనె (షార్కు-లివర్ ఆయిల్) ఫ్యాక్టరీ వుంటుంది.

మన జాలర్లు వెనుకబడివున్న అజ్ఞానులు. చేపలు పట్టడం లేక వాటిని నిలవ చేయడంలో కొత్త పద్ధతుల్ని ప్రవేశపెట్టడానికి వీరి అజ్ఞానం ఒక ఆటంకంగా వుంటున్నది. కాబట్టి జాలరి గ్రామాలలో 20 పాఠశాలల్ని తెరచి, జాలరి పిల్లలకి వుచితంగా చదువు నేర్పాలని, వారికి పలకలు, పుస్తకాలను కూడా వుచితంగా యివ్వాలని సంకల్పించబడింది. జాలరి గ్రామాలలో అధిక భాగం యింకా రోడ్లతో కలపబడలేదు. అందుచేత, ముఖ్యమైన గ్రామాలను కలపడానికై 10 మైళ్ల ఫీడర్ రోడ్లను నిర్మించాలని సంకల్పం. శుభ్రమైన స్థలంలో, ఆరోగ్యకరమైన పరిస్థితులలో చేపలను అమ్మడానికి వీలుగా 14 మార్కెట్లు స్థానిక సంస్థల సహాయంతో నిర్మించ బడతాయి. ఇందు నిమిత్తం వీటికి ధన సహాయం చేయబడుతుంది.

తెలంగాణాలో, ద్వితీయ ప్రణాళిక కాలంలో త్వరగా పెరిగే గండు చేప పిల్లల్ని తెప్పించి పెంచాలని సంకల్పించ బడింది. ఇక్కడ హుస్సేన్ సాగర్ వంటి వివిధ సాగరాలు, జలాశయాలు వున్నాయి. శాస్త్రీయ పద్ధతిలో వాటిలో చేపలు పట్టడానికి కావలసిన పడవలు మున్నగు సాధన సంపత్తి లేదు. కాబట్టి అవి అదనంగా కొనబడగలవు. చేపలరేవుల నుంచి చేపల్ని హైదరాబాదు, సికింద్రాబాదు మార్కెట్లకి రవాణా చేయడానికి ఒక ట్రక్కు కూడా కొనబడుతుంది. నల్గొండ, ఆదిలాబాదు, హైదరాబాదు, ఖమ్మం జిల్లాల్లోని మత్స్య నిలయాల అభివృద్ధి పనిని చూడడానికి ప్రత్యేక సిబ్బంది లేక ప్రస్తుతం దానిని ప్రక్క జిల్లాల డ్రాఫ్టింగు సిబ్బంది చేస్తున్నది. ఇప్పుడీ పని నిమిత్తం అక్కడ ప్రత్యేక సిబ్బంది నియమించ బడుతుంది. జాలరి సహకార సంఘాలకి పడవలు మున్నగునవి సబ్సిడీ ధరలకు సరఫరా చేయ బడతాయి. ప్రధాన కార్యాలయం, పరిశోధన కేంద్రాలను బలపరచుటకు అదనపు సిబ్బంది నియమించ బడుతుంది. ఈవిధనీటి వనరుల్లో హెచ్చుగా, తీవ్రంగా చేపల్ని పట్టడం వల్ల ఎక్కువ చేపలు లభిస్తాయి. మిగులు చేపల్ని సరిగా నిలవ చేయక పోయినట్లయితే అమ్ముడయే లోపు అవి చెడిపోతాయి. కాబట్టి హైదరాబాదులో ఒక కోల్డు స్టోరేజ్‌ని నిర్మించాలని సంకల్పించ బడింది. ప్రణాళిక కాలంలో ప్రస్తుతపు ప్రధాన కార్యాలయ భవనం కూడా విస్తరింప చేయబడుతుంది. ప్రణాళిక క్రింద నియమించ సంకల్పించిన అదనపు పరిశోధన, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి దానిలో వసతి కల్పించ బడుతుంది.

ప్రస్తుతం మత్స్య శాఖ తన సిబ్బందికి కలకత్తా లోని కేంద్రీ ఇన్లండ్ మత్స్య సంపద పరిశోధన కేంద్రంలో శిక్షణ ఇస్తున్నది. మత్స్య సంపదాభివృద్ధిలో వున్నత శిక్షణకై 10 మందిని అమెరికా, ఇంగ్లండు, కెనడా దేశాలకి పంపాలని సంకల్పం. చిన్న చేపల పెంపకానికి వేరే వసతి వుండడం అవసరం. పెద్ద చేపల నుంచి ఆత్మరక్షణ చేసు కొనుటకు తగిన యీడు వచ్చేవరకూ అవి యీ ప్రత్యేక ప్రదేశంలో పెంచబడాలి. ప్రస్తుతం అటువంటి కేంద్రాలు రెండు మాత్రమే, ఒకటి మనైర్‌లోను, మరొకటి నిజామాబాదు లోను వున్నవి. మహబూబ్‌నగరంజిల్లా లోని కోయల్ సాగర్ కేంద్రం, ప్రధాన కాలవ గండి పడినందున, చెడిపోయింది. ద్వితీయ ప్రణాళిక కాలంలో మహబూబునగరం, మెదక్, నిజామాబాదు, కరీంనగరం జిల్లాల్లో జిల్లాకొకటి చొప్పున అట్టి కేంద్రాలు 4 నిర్మించ బడతాయి.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో విడి విడిగా అమలు పరచబడగల పథకాలు, ఒక్కొక్క దానికి వుద్దేశించ బడిన ఖర్చుల వివరాలు దిగువ యివ్వబడినవి:—

మత్స్య సంపద—ఆంధ్ర

వరుస సంఖ్య	పథకం పేరు	ప్రణాళిక కేటాయింపు రూ. లక్షలలో	రిమార్కులు
1.	హెడ్ క్వార్టర్సు సిబ్బంది	0.81	వాయిదా వేయబడింది.
2.	చిరు చేపల తీవ్రి సేకరణ, పంపిణీ	10.70	మంజూరైంది.
3.	ఉప్పు సబ్సిడీ పథకం	1.67	,,
4.	దేశవాళీ క్రాఫ్టు, టాకిల్ అభివృద్ధి	3.33	,,
5.	శీఘ్ర రవాణా సౌకర్యాల యేర్పాటు	4.00	,,
6.	కొత్తరకం చేపల వలల్ని ప్రవేశపెట్టే పథకం	5.00	,,
7.	మత్స్య నిలయాల విస్తరణ, ప్రచారం	1.00	,,
8.	చెరువుల అభివృద్ధి పథకం	12.00	,,
9.	ప్రయోగ మత్స్య పోషణ కేంద్రాలు	8.00	,,
10.	లోతు నీటిలో చేపలుపట్టే ప్రయోగాలు	2.00	ఇంకా మంజూరు కాలేదు.
11.	మారిన్ ఫిషరీ కేంద్రం	8.00	,,
12.	తెప్పలతయారీకై జాలర్లకి దుంగల సరఫరా పథకం	2.50	,,
13.	జాలరి పిల్లల నిమిత్తం పాఠశాలలు	2.40	,,
14.	రోడ్డు సౌకర్యాలు	0.50	,,
15.	చేపల మార్కెట్ల అభివృద్ధి	1.40	,,
16.	టెక్నలాజికల్ కేంద్రం	4.84	,,
17.	మత్స్యసంపద పరిశోధన	2.00	,,
18.	రాష్ట్రంలో జలజంతు ప్రదర్శన స్థావర నిర్మాణం	5.91	,,
	మొత్తం	76.06	

మత్స్య సంపద—తెలంగాణా

1	అధికాహారోత్పత్తి కార్యక్రమం క్రింది పథకం (రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పెట్టుబడి పెడుతవి)		
అ.	చిరుచేపల పంపిణీ, నిలవ	5 00	మంజూరైంది.
ఆ.	ఫిషరీకి అవసరమైన సరుకుల సరఫరా	1.50	,,
ఇ.	చేపల నిలవ, మార్కెటింగులకై రవాణా సౌకర్యాలు	0 64	,,
ఈ.	నిర్ణీతమైన చెరువులలో చేపల వుత్పత్తి హెచ్చింపు	3 00	,,
2.	నల్గొండ జిల్లాలో మత్స్య సంపదఅభివృద్ధి పథకం	3.00	,,
3.	ఖమ్మం జిల్లాలో మత్స్య సంపదఅభివృద్ధి పథకం	3 00	,,
4.	సహకార సంస్థలకి సహాయం	1 52	,,
5.	ప్రధాన కార్యాలయానికి అదనపు సిబ్బంది	1 00	,,
6	పరిశోధన కేంద్రానికి అదనపు సిబ్బంది	0 80	,,
7.	హైదరాబాదులో కోల్డు స్టోరేజి నిర్మాణం	1 43	ఇంకా మంజూరు కాలేదు
8	ప్రధాన కార్యాలయం, పురావస్తు ప్రదర్శనశాల, జలజంతు ప్రదర్శన స్థావరం, లేబొరేటరీలు	2 30	,,
9.	సిబ్బంది శిక్షణ	0 75	వాయిదా వేయబడింది
10.	ఆదిలాబాదు జిల్లాలో మత్స్య సంపదఅభివృద్ధి	3 00	మంజూరైంది.
11.	హైదరాబాదు జిల్లాలో మత్స్య సంపదఅభివృద్ధి	3 58	,,
12.	దిగువ నాలుగు జిల్లాల్లోను చిన్న చేపల పెంపకం కేంద్రాలనిర్మాణం, నిర్వహణ		
అ.	మెదక్	1 05	మంజూరైంది.
ఆ	మహబూబునగరం	1 05	,,
ఇ.	నిజామాబాదు	1 05	ఇంకా మంజూరు కాలేదు
ఈ	కరీంనగరం	1 05	,,
	మొత్తం	34 45	

ఎగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు

శ్రీ బి. ఆర్. సోమయాజులు (విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు)

ఎగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు-తొలి అంచె-ఆంధ్రప్రదేశ్‌లో అద్వితీయమైన జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అయి వున్నది. ఇందులో యెన్నో లాభదాయకమైన అంశాలున్నాయి. ఉదాహరణకి దీనిని తక్కువ వ్యయంతో త్వరగా నిర్మించ వచ్చు. దీని నిర్మాణంలో క్లిష్టమైన పనిలేదు. విద్యుచ్ఛక్తి ప్రయోజనాలను శీఘ్రగతిని పొందవచ్చు. ప్రతిఫలం యెక్కువ వస్తుంది. ప్రస్తుతపు నిర్మాణ యంత్రాలను, అనుభవజ్ఞులైన సిబ్బందిని, వ్యవస్థీకృతమైన యేర్పాట్లను వినియోగించు కోవచ్చు. దీనికి అవసరమైన విదేశ మారకం మిక్కిలి తక్కువ.

దేశంలో మిక్కిలి తక్కువ వ్యయంతో నిర్మాణ మయే జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో యిది ఒకటి. కేవలం రూ. 6 కోట్ల పెట్టుబడితో 120, ఎమ్.డబ్ల్యు., 100 వుత్పత్తి శక్తిని సాధించవచ్చు. దీని ప్రకారం స్థాపించిన ప్రతి కె.వా. కి యించుమించు రూ. 500/600 ఖర్చు కాగలదు. భారత దేశంలోని యుద్ధానంతర విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకి స్థాపించిన ప్రతి కె.వా. కి రూ. 1,000 నుంచి రూ. 2,000 మించి ఖర్చవు తున్నది.

అతి సామాన్యమైన యీ ప్రాజెక్టు మచ్‌ఖండ్ జల విద్యుచ్ఛక్తి పథకం చివరిభాగం నీటిని వుపయోగించు కుంటుంది. మచ్‌ఖండ్ పథకం యిప్పుడు అమలు జరుగు తున్నది. అది అదేనదిపై 50 మైళ్ల యెగువన వున్నది. సీలేరు ప్రాజెక్టుకి ఆనకట్ట యేమీ నిర్మించ వలసిన అవసరం లేదు. కేవలం ఒక మళ్లింపు అడ్డకట్టను నిర్మిస్తే చాలు. ఇది, ఆతరువాత అభివృద్ధి దశలలో నిర్మాణం కాబోయే ఆనకట్టలో ఒక భాగంగా వుండగలదు. దీనికి పవర్ కెనాలు వుండదు. మళ్లింపు అడ్డకట్టయొక్క నీటి వ్యాప్తికి ప్రక్కనగల ఫోర్ బే ఒక పెద్ద సరస్సు అయి వున్నది. కురుచ పెన్‌స్టాకులు నేరుగా యిక్కడినుంచి బయలు దేరతాయి.

ఆంధ్ర దేశానికి యీ ప్రాజెక్టు అత్యావసరమైనది. ఎందువల్లనంటే, ఆంధ్రలో వాడకం అవసరాల అంచనా నివేదిక ప్రకారం ప్రస్తుతపు పంచవర్ష ప్రణాళిక ఆఖరు (అనగా 1960-61) నాటికి విద్యుచ్ఛక్తి కొరత 60ఎమ్.డబ్ల్యు. లకి మించగలదు. రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన యీ నివేదికకి కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ తుది రూపమిచ్చింది. ఇందువల్ల యీ ప్రాజెక్టును ప్రారంభించడం అత్యవసర మవుతున్నది.

ఆనకట్ట, పవర్ కెనాల్ లేక టన్నెల్‌ల నిర్మాణం లేనందున యీ ప్రాజెక్టు పనికి 3, 4 సంవత్సరాల కంటె ఎక్కువ అవసరం వుండదు.

కేవలం 3 సంవత్సరాలలో యీ ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు. దీనికి ప్రధాన కారణ మేమిటంటే, మొత్తం ఆంధ్రా స్టేట్ ప్రాంతమంతటిలోను విద్యుచ్ఛక్తి గ్రిడ్ వున్నది. ఆ పైన పారిశ్రామిక ప్రయోజనాలకై విద్యుచ్ఛక్తి వాడకం నానాటికీ హెచ్చుతున్నది.

చక్కని ప్రతి ఫలం

పై కారణాలవల్ల యీ ప్రాజెక్టు చక్కని ప్రతి ఫలాన్నిస్తుంది. ఈ విషయంలో దానికదే సాటి.

మచ్‌ఖండు జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు పూర్తి అయింది. దానిలో జాలాపుట్ ఆనకట్ట, మచ్‌ఖండు విద్యుదుత్పత్తి కేంద్రం వున్నాయి. ఈ ప్రాజెక్టు మొదటి అంచె అప్పుడే ప్ర

ప్రారంభించింది. రెండవ అంచెలో అదనంగా మూడు విద్యుదుత్పత్తి యూనిట్లను యేర్పాటు చేయాలి. ఇందుకు సంబంధించిన పని చాలా భాగం పూర్తయింది. పై ప్రాజెక్టు నుంచి రెగ్యులేటెడ్ పద్ధతిలో యెగువ సీలేరుకి యించు మించు 1400 క్యూసెక్కుల యెడతెగని పవర్ డ్రాఫ్టు లభిస్తుంది. నదిపై కేవలం ఒక తక్కువ యెత్తు అడ్డ కట్ట నిర్మాణంతో యెగువ సీలేరుకి యించు మించు 1600 క్యూసెక్కుల యెడ తెగని పవర్ డ్రాఫ్టు లభిస్తుంది.

తక్కువ వ్యయంతో జల విద్యుచ్ఛక్తి అభివృద్ధికి మాచ్‌ఖండ్ సీలేరు బేసిన్‌లో [illegible] వుంది. మచ్‌ఖండ్ అభివృద్ధి యించు మించు 850 అడుగుల యెత్తు జలపాతాన్ని వుపయోగించుకుని 114 ఎమ్.డబ్ల్యు. ల విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేస్తుంది. మచ్‌ఖండు చివరి భాగం నీటిని వుపయోగించు కుంటూ దానికి 50 మైళ్ల దిగువన గల యెగువ సీలేరు పథకం 440 అడుగుల యెత్తు జల పాతాన్ని వినియోగించుకోవచ్చు. అలాగే మళ్లీ యెగువ సీలేరు పథకం చివరి భాగం నీటిని వుపయోగించుకునే దిగువ సీలేరు పథకం 1040 నుంచి 240 వరకూ 800 అడుగుల యెత్తు జలపాతాన్ని వుపయోగించుకోవచ్చు. దిగువ సీలేరు అదే నదిపై యించు మించు మరి 25 మైళ్ల దిగువన వుంది. ఈ విధంగా యీ బేసిన్‌లో మొత్తం 800 ఎమ్.డబ్ల్యు. లకి పైగా విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేయవచ్చు.

నిర్మాణ కార్యక్రమం

ప్రస్తుతపు యెగువ సీలేరు ప్రాజెక్టు, తొలి అంచెలో దిగువ పనుల నిర్మాణానికి వసతి వున్నది.

1. గుంటవాడకి సమీపంలో యించు మించు 35 అడుగుల ఎత్తు గల మళ్లింపు అడ్డ కట్ట. దీని కిరువైపులా అంత యెత్తు లేని మట్టి కట్ట లుంటాయి.

2. అడ్డ కట్టకి దిగువన ఒక ఫోర్ బేసరస్సు. దీనికి సాడిల్ పైన తక్కువ యెత్తు మట్టి కట్ట లుంటాయి. అడ్డకట్ట నీటి వ్యాప్తి నుంచి సరస్సు లోనికి వచ్చే పవర్ డ్రాఫ్టుకి రెగ్యులేటింగు గేటు లుంటాయి.

3. ఫోర్ బే నుంచి బయలుదేరి విద్యుదుత్పత్తి కేంద్రాన్ని చేరే కురుచ పెన్‌స్టాకు.

4. విద్యుదుత్పత్తి కేంద్రం భవనం, నదికి చేరే టెయిల్ రేస్.

5. ప్రారంభంలో 2-60 ఎమ్.డబ్ల్యు. విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపన, ఇక్కడ [illegible] యూనిట్ల స్థాపనకి వసతి వుంటుంది. (గుంటవాడ వద్ద ఆనకట్ట-ఇది మళ్లింపు అడ్డ కట్టను [illegible] చేసుకుంటుంది—నిర్మాణం, అదనంగా 3-60 ఎమ్. డబ్ల్యు. విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపనల కార్యక్రమం తరువాత అభివృద్ధి దశలలో చేపట్ట బడుతుంది.)

6. ఎగువ సీలేరు నుంచి రాజమండ్రీకి యించు మించు 85 మైళ్ల పొడుగు 132 కెవి ప్రసార మార్గం. రాజమండ్రీ ప్రస్తుతపు ఆంధ్రా స్టేట్ గ్రిడ్‌లో ఒక సబ్-స్టేషన్ అయి వున్నది. ఎగువ సీలేరు నుంచి ప్రస్తుతపు మచ్‌ఖండ్ విద్యుదుత్పత్తి కేంద్రానికి యించుమించు 50 మైళ్ల పొడుగు మాత్రం వుండే 132 కెవి ప్రసార మార్గం.

ఈ పథకం సరిగా పరిశోధించ బడింది. కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్‌తో సంప్రదించిన మీదట దానికి తుది రూప మివ్వబడింది.

ఎగువ సీలేరు ప్రాజెక్టు ప్రస్తుతపు మచ్‌ఖండ్ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నుంచి కేవలం కొన్ని మైళ్ల అవతల అదే నదిపై వుంది. మచ్‌ఖండ్ ప్రాజెక్టు దాదాపు పూర్తి అయింది. కాబట్టి మచ్‌ఖండ్ ప్రాజెక్టుకి వుపయోగపడిన నిర్మాణ యంత్రాలను, అనుభవజ్ఞులైన సిబ్బందిని, వ్యవస్థీకృతమైన యేర్పాట్లను యిది బాగా వుపయోగించు కోవచ్చు. నిర్మాణ యంత్రాలపై విదేశ మారకం దాదాపు రూ. 80 లక్షల వరకూ తగ్గు

తుంది. ఈ విధంగా నిర్మాణం పనిని త్వరగా ప్రారంభించి, వేగంగా పూర్తి చేయవచ్చు.

సీలేరు జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు తొలి అంచెకి రూ. 200 లక్షల విదేశ మారకం అవసరం కాగలదు. ఇది పవర్ ప్లాంటు ఖరీదుకి పరిమితమై వున్నది. లాభాలతో పోల్చినప్పుడు యిది చాలా తక్కువ కూడా.

తక్కువ వ్యయంతో కూడిన యెగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు తొలిఅంచె మచ్‌ఖండ్-సీలేరు బేసిన్‌లో యేకీకృతమైన విద్యుచ్ఛక్తి అభివృద్ధి చెయిన్‌లో ఒక ముఖ్యభాగమై వున్నది. మొత్తం 800 ఎమ్. డబ్ల్యూలను మించే విద్యుచ్ఛక్తి సులభమైన అంచెలలో అభివృద్ధి చేయవచ్చు.

ఒక దేశం ఆర్థికాభ్యుదయం ఆ దేశంలో వాడకమయ్యే విద్యుచ్ఛక్తి ప్రమాణాన్ని బట్టి నిర్ణయమవుతుంది. ఇది గుర్తించబడిన విషయం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరు యించుమించు 8 యూనిట్ల విద్యుచ్ఛక్తిని మాత్రమే వినియోగిస్తున్నారు. అఖిలభారతదేశం విషయంలో యీ అంకె 20 అయి వున్నది. పొరుగు రాష్ట్రాలైన మద్రాసు, మైసూరుల విషయంలో అది వరుసగా యించుమించు 25,60 అయి వున్నది. ఈ వినియోగంతో పోల్చినప్పుడు మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం చాలా తక్కువ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశం లోని మిక్కిలి పెద్ద రాష్ట్రాలలో ఒకటి. దానికి తగినంత ఖనిజసంపద వున్నది. దానిగుండా మహా నదులైన కృష్ణా, గోదావరులు ప్రవహిస్తున్నాయి. దానికి చక్కని రాకపోకల సౌకర్యాలున్నవి. కాబట్టి పారిశ్రామిక, ఆర్థికాభ్యుదయాలకి కావలసిన సదుపాయాలన్నీ దానికి వున్నాయి. అది ప్రస్తుతం వెనుకబడివుండడానికి ముఖ్య కారణం విద్యుచ్ఛక్తి చౌకగా లభించక పోవడమే. ఈ విషయాన్నే ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి పథకం అంచనా నివేదిక తెలియజేస్తున్నది. 1960-61 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో యించుమించు 70 ఎమ్. డబ్ల్యూ. ల విద్యుచ్ఛక్తి కొరత యేర్పడుతుంది. కాబట్టి యీ ప్రాంతంలో చౌకగా జల విద్యుచ్ఛక్తిని అభివృద్ధి చేసి, వాడుకోడానికి చాలా అవకాశ మున్నది.

ఎగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుతొలి అంచె ఆంధ్రప్రదేశ్‌కి మిక్కిలి ముఖ్యమైనది. అత్యావసరమైనది కూడా.



యాత్రీకులకు, గిరిజనులకు వరప్రసాదమైన


మున్ననూరు - నీలగంగ రోడ్డు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 18-3-58 న ఒక కొత్తరోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. దీనితో తెలంగాణా ప్రాంతం నుంచి శ్రీశైలానికి వెళ్లే యాత్రీకుల చిరకాల వాంఛితం నెరవేరుతుంది.

ఆ సందర్భంలో స్వాగతోపన్యాసం చేసిన చీఫ్ ఇంజనీరు (రహదార్లు) శ్రీ ఎస్. దురానీ దిగువ విషయాలను పేర్కొన్నారు:

శ్రీశైలం దక్షిణ భారతంలో సుప్రసిద్ధమైన యాత్రాకేంద్రం. ఈ పుణ్యక్షేత్రం కర్నూలు జిల్లాలోని నల్ల మల కొండలమీద కృష్ణానది తీరాన వున్నది. దీనికి ఇటీవలనే ఒక ఘాట్ రోడ్డు నిర్మింపబడి, రాక పోకలకు తెరువ బడినది. మహబూబునగరం జిల్లా నుంచి యిక్కడికి రావడానికి రోడ్డు లేదు. మున్న నూరు నుంచి శ్రీశైలానికి యెదురుగా వున్న కృష్ణానది ఒడ్డు వరకూ రోడ్డు నిర్మించే ప్రతిపాదన 1955 లో, కేంద్ర ప్రభుత్వపు రూ 50.00 లక్షల గ్రాంట్సు యిన్ ఎయిడ్ కార్యక్రమం క్రింద ఆమోదించ బడింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కుండా, కేంద్ర రోడ్డు నిధి (రాష్ట్రీకేటాయింపులు), కేంద్ర రోడ్డు నిధి (మామూలు రిజర్వు) నుంచి సరి సమంగా ఖర్చు పెట్టాలి.

అసలు తెలంగాణా యే వెనుక బడిన ప్రాంతం. దానిలో మరీ వెనుక బడిన జిల్లాల్లో మహబూబు నగరం ఒకటి. ఈజిల్లాలోని చాల రోడ్లు కేవలం మొరం రోడ్లు. వీటిపై చాలచోట్ల వంతెనలు



18-3-58 న రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి



నిర్మాణంలో వున్న రోడ్డు

తేనందున అన్ని కాలాల్లోను వీటి మీద రాకపోకలు జరగడానికి వీలుండదు. ఈ జిల్లా సర్వతో ముఖాభివృద్ధి కై ముందు ముఖ్యంగా యిక్కడ చక్కని రోడ్డు గ్రిడ్ యేర్పడాలి. ఈ ప్రణాళికా కాలంలో మొత్తం రూ 26 90 లక్షల వ్యయంపై 70 మైళ్ల పొడుగు రోడ్లను, మాసనరీపనులతో సహా నిర్మించాలని సంకల్పించ బడింది. వీటిలో మిక్కిలి ముఖ్యమైనది మన్ననూరు-నీలగంగ రోడ్డు నిర్మాణం.

మున్ననూరు నుంచి కృష్ణానది ఒడ్డు వరకూ మొత్తం యీరోడ్డు పొడుగు 39 మైళ్ల 2ఫర్లాంగులు. దీనికి రూ 17 00 లక్షలు ఖర్చు కాగల వని అంచనా. ఈ రోడ్డు దిగువ పేర్కొన్న మూడు విభాగాలుగా విభజించ బడింది.

1. మున్ననూరు నుంచి ఫరహాబాద్ వరకూ-పొడుగు 13 మైళ్లు ఖర్చు రూ. 4 74 లక్షలు.
2. ఫరహాబాదునుంచి పాండిబోర్ వరకూ-పొడుగు 20 మైళ్ల 2ఫర్లాంగులు. ఖర్చు రూ 7.00 లక్షలు.
3. పాండిబోర్ నుంచి కృష్ణానది ఒడ్డు వరకూ-పొడుగు 6 మైళ్లు. ఖర్చు రూ 5 26 లక్షలు.

మిగిలిన రెండు రీచ్‌ల సర్వే కూడా పూర్తయింది అంచనాలు కేంద్రప్రభుత్వం మంజూరు క్రింద వున్నాయి

గిరిజనులకి సౌకర్యం

ప్రస్తుతపు మున్ననూరు - ఫరహాబాదు రోడ్డు జడ్చెర్ల-అమరాబాదు రోడ్డు 59 వ మైలునుంచి ప్రారంభ మవుతుంది మన్ననూరు నుంచి ఫరహాబాద్ కి, అక్కడి నుంచి కృష్ణానదికి ఒక ఫెయిర్ వెదర్ రోడ్డు వున్నది ఇది బాగా మెలికలు తిరిగి వుంటుంది. కొన్నిచోట్ల బాగా నిట్రమైన గ్రేడియంట్లు, 8-10%వరకూ వున్నవి కూడా వుంటాయి ఈ రోడ్డు దట్టమైన అరణ్యాలు, గిరిజన గ్రామాల గుండా పోతుంది. ఇప్పుడు యిక్కడ పక్కారోడ్డు నిర్మాణంతో అడవి పదార్థాల మార్కెటింగ్ కు సదుపాయ మేర్పడుతుంది తద్వారా జాతీయ

రాబడి హెచ్చుతుంది. అంతేకాక చెక్కరు గిరిజనులకి చక్కని ఆవాసం కల్పించి, వారికి ఆధునిక సౌకర్యాలను కలిగించ వచ్చు కూడా. ఆ పైన దీనివల్ల తెలంగాణా ప్రాంతం నుంచి శ్రీశైల శ్రీ మల్లికార్జునస్వామి దర్శనానికి వెళ్లే వేలాది యాత్రికులు నేరుగా ప్రయాణం చేసే అవకాశ మేర్పడుతుంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన పిమ్మట నీలగంగవద్ద కృష్ణానదిపై వంతెనను కూడా నిర్మించినట్లయితే రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల మధ్య దగ్గరత్రోవను నేరుగా రాకపోకలు జరగడానికి కూడా వీలు కలుగుతుంది.

మొదటి విభాగం అనగా మన్ననూరు-ఫరహాబాదు రోడ్డు యెక్కువ భాగం దట్టమైన అడవులలో మెత్తని భూమి, గండ్రాతి ప్రదేశాల మీదుగా పోతుంది. మొదటి రెండు మైళ్ల మేరలోను సాగయే మాగాణి భూములు కూడా వున్నాయి. మిగిలిన భాగంలో రాళ్లు తగులుతాయి. వాటిని బద్దలు కొట్టాలి. 5 వ. మైలులో ఒక ఘాట్ భాగం వుంటుంది· ఘాట్ భాగం కాక యింకా 21 ఎపెక్సు ఉంటాయి. ఘాట్ భాగంలో వంపు వ్యాసార్థం కనిష్ఠ పరిమితి 100అ-0 గా వుంచబడింది. మిగిలిన భాగంలో అది 600'-0---5000'-0 మధ్య వుంటుంది ఇక్కడ సంకల్పించిన గ్రేడియంట్లు సులభమైనవి. ఘాట్‌లో 1 800'-0 పొడుగున వుండగల వీటి గరిష్ఠం 5.4%.ఇక్కడ24'-0 వెడల్పున రోడ్డు నిర్మించబడుతుంది.దానిమధ్యన12'-0మేర కంకరచేయబడుతుంది. ఘాట్ భాగంలో తగిన వంతెనలు, అవసరమైన పట్టు గోడల నిర్మాణం కూడా చేపట్టబడుతుంది ఇక్కడ వంతెనలు కట్టవలసిన ప్రవాహాలు 17 వున్నాయి వాటిలో రెండు పెద్దవి. ఈ వంతెనల, ఖర్చును కూడా యీ మంజూరు నుంచే భరించవలసి వున్నది.

స్థానికంగా వున్న పనివారు యీ పనికి పనికిరారు కాబట్టి యిందు నిమిత్తం మన్ననూరు, అమరాబాదుల నుంచి, జిల్లాలోని యితర ప్రదేశాల నుంచి పని వారిని రప్పించాలి. అక్కడ మంచినీటి సౌకర్యాలు కూడా వున్నట్టు కనపడదు. 199'-0 వరకూ త్రవ్విన బావులు కూడా వేసవిలో యెండిపోతున్నవిట. కాబట్టి పని జరిగే ప్రదేశానికి సమీపంలో తగిన చోట్ల గొట్టపు బావుల్ని నిర్మించాలని సంకల్పించబడింది


ఈ మార్గంలోని యే గ్రామంలోను కూడా సిబ్బందికి తగిన వసతి సౌకర్యంలేదు. మంచి నీటికా మహాకొరత. ఈ పరిస్థితులలో దట్టమైన అడవులలో యీ పనిని జరిపించడం నిజంగా



చెంచు బాలలు—మన్ననూరులో రాష్ట్రముఖ్యమంత్రి మన్ననూరు—నీలగంగ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించుటను చూస్తున్నారు.

కష్టమే. అయినప్పటికీ కూడా ప్రోత్సాహకరమైన తమతోడ్పాటుతో కష్ట సాధ్యమైన యీ పనిని సకాలంలో పూర్తి చేయగలనని ఆశిస్తాను.

అని చీఫ్ ఇంజనీరు ముఖ్యమంత్రిని వుద్దేశించి విన్నవిస్తూ "మున్ననూరు-నీలగంగ రోడ్డు నిర్మాణాన్ని" ప్రారంభించమని ఆయనను కోరారు. ప్రారంభిస్తూ, అధిక వేగంతో దానిని కొనసాగించడానికి సంకేతాన్నిమ్మని ఆయన ముఖ్య మంత్రిని అర్థించారు. "నరమాంస భక్షణ కలవడిన క్రూర మృగాలతో నిండివుండి వేటగాడికి స్వర్గ తుల్య" మని ప్రసిద్ధి పొందిన ఆ ప్రాంతంలో మనుషులకి ప్రమాదంరాకుండా, వస్తువాహనాలకి నష్టం రాకుండా ప్రశాంతంగా పని జరగాలని ప్రార్థించమని కూడా ఆయన ముఖ్య మంత్రిని అర్థించారు.



పంచాయతీ సమితుల అధికారాలు, రాబడి మార్గాలు

ఆడ్ హాక్ పంచాయతీ సమితుల నిర్మాణంపై యేర్పాటైన ఆఫీసర్ల స్పెషల్ కమిటీ 12-3-58 న సమావేశమయి, అన్ని ప్రభుత్వ శాఖలు, జిల్లా బోర్డుల అభివృద్ధి కార్యక్రమాల్ని, అవి ఆ యా అభివృద్ధి కేంద్రాలకి సంబంధించినంతవరకూ ఆడ్ హాక్ పంచాయతీ సమితులకి బదలీ చేయాలన్న సూత్రాన్ని అంగీకరించింది.

ఆ కమిటీ చేసిన యితర సిఫార్సులు దిగువ పేర్కొనబడినవి.

పంచాయతీ సమితులకి రసాయన యెరువుల జిల్లా కోటానుంచి ప్రత్యేకమైన కోటాలు కేటాయించబడాలని, అభివృద్ధి కేంద్రంలో సహకార సంస్థలద్వారా జరిగే రసాయన యెరువుల పంపిణీని అవి సక్రమపరచాలని, అందుకు అవసరమైన సౌకర్యాలు వాటికి కల్పించబడాలని సిఫార్సు చేయబడింది అవసరమైనచో శెల్లా అద్దె-కొనుగోలు పద్ధతి క్రింద అప్పులను వాటికి ప్రత్యేకం కేటాయించాలని, సాగునీటి సరఫరా నిమిత్తం అద్దెకివ్వడానికి ప్రత్యేకం కొన్ని ఆయిల్ ఇంజన్లను వాటి అధికారం క్రింద వుంచాలనీ కూడా సిఫార్సు చేయబడింది.

ఈ సమితులు దిగువ పనులు చేయాలని సూచించబడింది.

1. రైతులికి యెన్ని విత్తనాలు అవసరమో తెలుసుకోవాలి.
2. విత్తనాల వుత్పత్తి క్షేత్రాల ప్రారంభానికై ఆధునిక పద్ధతుల నవలంబించే రైతులను యెన్నాలి.
3. ప్రభుత్వ శాఖ సరఫరా చేసిన వుత్తమ (న్యూక్లియస్) విత్తనాలను యెక్కువగా పండించాలి.
4. విత్తనాలను సేకరించి, అభివృద్ధి కేంద్రంలోని రైతులికి పంపిణీ చేయాలి.
5. ఈ సందర్భంలో అవసరమైన బాండుపై సంతకం చేసే అధికారాన్ని బ్లాకు అభివృద్ధి అధికారికి యివ్వాలని అంగీకరించబడింది.

అప్పుల మంజూరు సందర్భంలో, దరఖాస్తుల్ని ప్రభుత్వశాఖకి చెందిన యేజన్సీకాక అభివృద్ధి కేంద్రం సిబ్బంది పరిశీలించాలనీ, వాటిని అందుకు సంబంధించిన ప్రభుత్వశాఖాధికార్లు లేక అంతకంటె వీలుగా బ్లాకు అభివృద్ధి అధికారి పరిష్కరించాలనీ అంగీకరించబడింది.

మొక్కల రక్షణ

మొక్కల రక్షణ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీలకు, సహకార సంఘాలకి అప్పగించాలని, మొక్కల రక్షణ పరికరాలు, మందుల సరఫరాకై పంచాయతీ సమితులు యేర్పాటు చేయాలనీ, ఇందుకు అవి సొమ్మును తమకి కేటాయించిన డిపార్టుమెంటల్ ఫండ్సు లేక బ్లాకు బడ్జెట్టు నుంచి తీసుకోవాలని, క్రిమి సంహారకమైన మందుల ఖరీదును వాటివల్ల లాభం పొందిన వారినుంచి రాబట్టాలని సిఫార్సు చేయబడింది.

ఈ సమితులు వ్యవసాయ కార్యక్రమాన్ని (డిపార్టుమెంటు, బ్లాకు రెండింటికి చెందినది) పూర్తిగా అమలు పరచగలిగితే, ఆ సందర్భంలో డిపార్టుమెంటల్ పథకాలకి చేసిన కేటాయింపులు వాటి అధికారం క్రింద వుంచబడాలని సిఫార్సు చేయబడింది.

అప్పుల వసూలు

అప్పుల వసూలు బాధ్యతను యీ సమితుల కప్పగించే విషయం చర్చించబడింది. ప్రస్తుతానికి ఎప్పటిలా రెవిన్యూ శాఖే యీ అప్పుల్ని వసూలు చేయాలని నిశ్చయించబడింది.

పశు పోషణ

పంచాయతీ సమితులకి దిగువ పనులు అప్ప గించాలని సిఫార్సు చేయబడింది.

1. ఆయా ప్రాంతాలకు కేటాయించబడిన ఆబోతు పోషణ, గుడ్లు పొదిగే కేంద్రాలు, పశువుల ప్రథమ చికిత్సా కేంద్రాలు, చిన్నరకం వెటర్నరీ డిస్పెన్సరీలు, కృత్రిమ పిండోత్పత్తి కేంద్రాలు మున్నగు వాటి యేర్పాటు.

2. కొత్త వెటర్నరీ సెంటర్లు, గుడ్లు పొదిగే కేంద్రాలు, కృత్రిమ పిండోత్పత్తి కేంద్రాలు మున్నగువాటి ప్రారంభం.

3. ఆయా ప్రాంతాలలో పశు వైద్యం, పశుగణాల అభివృద్ధికై విరాళాల సేకరణ.

4. అభివృద్ధి కేంద్రాలలోని గుడ్లు పొదిగే కేంద్రాలనుంచి పంపిణీకై పిట్టల, గుడ్ల ధర నిర్ణయం.

5. పశుపోషణ నిమిత్తం విరాళ మివ్వబడిన భవనాలను, వాటి నిర్వహణ బాధ్యతను స్వాధీనం చేసుకోవడం.

సహకారం

దిగువ రెండు పనుల్ని పంచాయతీ సమితులకి బదిలీ చేయాలని సిఫార్సు చేయబడింది.

1. అభివృద్ధి కేంద్రాలలో సహకార సంస్థల యేర్పాటు విషయమై సిఫార్సు చేయడం. సహకార సంఘాలను రిజిష్టరు చేసే అధికారాన్ని యీ సమితులకి అప్పగించాలనే ప్రతిపాదనకి, దానిని సంస్థలకి బదిలీ చేయడానికి వీలు లేదనే కారణంపై అభ్యంతరం చెప్పబడింది.

2. సహకార సంఘాలకి ప్రభుత్వం నుంచి అప్పులు, గ్రాంట్ల రూపంలో లభించే సహాయం విషయాన్ని పరిశీలించి, సిఫార్సు చేయడం.

సాంఘిక సంక్షేమం

దిగువ పనుల్ని పంచాయతీ సమితులకి అప్ప గించి, అందు కవసరమైన సొమ్మును వాటి అధి కారం క్రింద వుంచాలని సిఫార్సు చేయబడింది.

1. సాంఘికసంక్షేమ పాఠశాలలు.
2. సాంఘికసంక్షేమ వసతి గృహాలు.
3. వెనుకబడ్డ కులాల గృహవసతి పథకాలు.
4. వెనుకబడ్డ కులాలకై బావులు త్రవ్వడం.
5. మాజీనేరస్థ జాతుల వసతి గృహాలు, పాఠశాలలు.
6. మాజీనేరస్థ జాతుల గృహ వసతి, పథకాలు
7. మాజీ నేరస్థ జాతులకై బావులు త్రవ్వడం.

విద్య

దిగువ మూడు పనులు, అవి అభివృద్ధి కేంద్రాలలో జిల్లా బోర్డులు, ప్రభుత్వం నిర్వహించే సంస్థలకి సంబంధించి నంతవరకూ యీ సమితులకి అప్ప గించాలని సిఫార్సు చేయబడింది:

1. ప్రాథమిక పాఠశాలల నిర్వహణను యీ సమితులకి బదిలీచేసి, వాటిని ఆ పాఠశాలల నిర్వాహకులుగా గుర్తించాలి.

2. ప్రాథమిక పాఠశాలలకి సంబంధించిన అన్ని ఎస్టాబిలిష్‌మెంటు విషయాలకి, వుపాధ్యాయుల నియామకం, బదిలీలు, వారి సెలవు మంజూరులకు సంబంధించిన అధికారాలు యీ సమితులకు, సిబ్బంది రిక్రూటుమెంటు, డిసిప్లనరీ కంట్రోలుల విషయంలో నిర్ణీతమైన నిబంధనలకు లోబడి, యివ్వబడాలి.

3. జిల్లా బోర్డులు లేక ప్రభుత్వం నడిపే సెకండరీ పాఠశాలల పరిపాలనాధికారాన్ని (అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు) యీ సమితులకు బదిలీ చేయాలి. సిబ్బంది బదిలీలు మున్నగు వ్యవహారాలు మాత్రం

యథా ప్రకారం జిల్లా స్థాయిలో సందర్భాన్ని బట్టి జిల్లా కలక్టరు లేక విద్యాశాఖ డైరెక్టరుచే జరుపబడతాయి.

సంఖ్యా వివరాల సేకరణ

దిగువ అంశాలకి సంబంధించిన సంఖ్యా వివరాలను సేకరించే కార్యక్రమాన్ని యీ ఆడ్‌హాక్ పంచాయతీ సమితులకు బదిలీ చేయాలని, ఇప్పుడు యీ వివరాల్ని సేకరిస్తున్న ఏజన్సీలు యికముందు వాటిని యీ సమితులకి సరఫరా చేయాలనీ సిఫార్సు చేయబడింది.

1. వైటల్ స్టాటిస్టిక్సు
2. ధరల సంఖ్యావివరాలు-కోసిన పంటధరలు, చిల్లర వ్యవసాయ ధరలు.
3. వ్యవసాయ వేతనాలు.
4. వివిధ పంటల క్రింద వున్న ప్రదేశం.
5. ప్రధాన ఆహార, ఆహారేతర పంటలు కాని పంటల వుత్పత్తికి సంబంధించిన సంఖ్యా వివరాలు-ప్రతి పంటకీ సంబంధించిన మామూలు వుత్పత్తి మున్నగు వివరాలు.
6. సాగునీటి సరఫరాకి సంబంధించిన సంఖ్యా వివరాలు.
7. వ్యవసాయం పనుల్లో ప్రతినెలా జరిగే అభివృద్ధి.

ఇవి కాక యింకా అదనం పనులను యీ సమితులకు క్రిమేణా బదిలీ చేయడానికి అభివృద్ధి శాఖలు ప్రయత్నించాలని సిఫార్సు చేయ బడింది.

రాబడీ మార్గాలు

ఈ విషయంలో దిగువ సిఫార్సులు చేయబడినవి:-

1. ప్రభుత్వం, అఖిల భారత సంస్థలు చేసే సహాయం యీ సమితుల ద్వారా జరగాలి. అటు వంటి సహాయానికై ప్రభుత్వం లేక యితర సంస్థలకు చేసే విజ్ఞప్తులు యీ సమితుల ద్వారా చేయ బడాలి.

2. ఆ యా జిల్లా అధికార్లు బ్లాకులో మంజూరైన లేక యీ సమితులచే అమలు పరచబడిన ఆ శాఖ పథకాల సొమ్మును వాటికి బదిలీ చేయాలి.


3. వనుక బడిన ప్రాంతాలకి ప్రభుత్వం అప్పుడప్పుడు యిచ్చే గ్రాంట్లు యీ సమితులకు యివ్వ బడాలి.

4. ఈ సమితిప్రాంతంలోని భూమిశిస్తులో 6 1/4% సమితికి, అంతేమొత్తం గ్రామ పంచాయతీకి యివ్వబడాలి.

5. దిగువ పేర్కొన్న రకాల రాబడి పంచాయతీ సమితులకు వెళ్లాలి.

అ. ఇప్పుడు జిల్లా బోర్డులకు యివ్వబడే, బ్లాకు ప్రాంతంలోని భూమి శిస్తుపై సెస్సు.
ఆ. వృత్తులు మున్నగు వాటిపై విధించ బడే పన్ను.
ఇ. బ్లాకు ప్రాంతం నుంచి యిప్పుడు జిల్లాబోర్డులకు వచ్చే రాబడులు.
ఈ. ప్రజలు స్వచ్ఛందంగా యిచ్చే విరాళాలు.





రాష్ట్ర పశు ప్రదర్శనంలో ఉత్తమమైన పశువుల్ని ప్రదర్శించిన వారికి రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి 9-3-58 న బహుమతులు పంచి పెడుతున్న దృశ్యం

క్రమబద్ధమైన వస్తు విక్రయ సౌకర్యాలు, విస్తరణ

రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సంక్షేమకృషి

సరైన మార్కెటింగు సౌకర్యాలు లేనిదే ప్రభుత్వ వ్యవసాయశాఖ అమలు జరిపే వివిధ అభివృద్ధి పథకాల పూర్తి ప్రయోజనాలు రైతులకు సిద్ధించవనేది గుర్తించబడిన విషయం. వాణిజ్యపంటల మార్కెట్ల చట్టం క్రింద రెగ్యులేటెడ్ మార్కెట్ల స్థాపన ద్వారా యీ విషయంలో యిదివరకే చర్య తీసుకొనబడింది. ఆంధ్రప్రాంతంలో ఒక్క నెల్లూరు జిల్లా తప్ప మిగిలిన అన్ని జిల్లాల్లోను జిల్లా మార్కెటు కమిటీలు యేర్పాటు చేయబడినవి. నెల్లూరు జిల్లాలో ముఖ్యమైన వాణిజ్య పంటయేదీ లేనందున అక్కడ యీ కమిటీ యేర్పాటు కాలేదు. ఆయా జిల్లా కమిటీలు బాధ్యత వహించే ప్రధాన పంట వస్తువుల వివరాలు యివి:

వరుస సంఖ్య	జిల్లా పేరు	ఆ యా కమిటీలు బాధ్యత వహించే ప్రధాన పంట వస్తువులు		(ప్రారంభించిన మార్కెటు కేంద్రాల సంఖ్య)
1.	శ్రీ కాకుళం	వేరుసెనగ,	జనపనార	.. ..
2.	విశాఖపట్నం	వేరుసెనగ,	బెల్లం	.. ..
3.	తూర్పు గోదావరి	పొగాకు,	కొబ్బరి	.. ..
4.	పశ్చిమ గోదావరి	పొగాకు		
5.	కృష్ణా	పొగాకు,	వేరుసెనగ	8
6.	గుంటూరు	పొగాకు,	వేరుసెనగ	7
7.	అనంతపురం	ప్రత్తి,	వేరుసెనగ	3
8.	కర్నూలు	ప్రత్తి.	వేరుసెనగ	3
9.	కడప	వేరుసెనగ, పసుపు, వుల్లిపాయలు, మిర్చి		.. ..
10.	చిత్తూరు	వేరుసెనగ,	బెల్లం	.. ..
			మొత్తం	21

ఆంధ్రప్రదేశ్ యిప్పటికే ఆహారంలో మిగులు రాష్ట్రం. ఆ పైన యిక్కడ యింకా అనేకమైన వ్యవసాయ వస్తువుల వుత్పత్తికి చక్కని అవకాశ మున్నది. ద్వితీయపంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ వస్తూత్పత్తిలో మరికొంత అభివృద్ధి తలపెట్టబడింది. ఉత్పత్తి హెచ్చడంతో మిగులు సరుకు ఖర్చు విషయంలో చిక్కులు రాగలవని భావించబడింది. కాబట్టి, యీ చిక్కుల నివారణకై యింకెక్కువ రెగ్యులేటెడ్ మార్కెట్ల యేర్పాటు ద్వారా మార్కెటింగు పరిస్థితుల్ని అభివృద్ధి పరచి, నిపుణ వ్యాపారానికి తగినసౌకర్యాల్ని కల్పించాలని సంకల్పించబడింది. పై చర్యల అమలుతో ఆర్థిక వ్యవస్థ యింకా సమగ్రోష్ఠవంగా అభివృద్ధిచెంది, రాష్ట్ర సౌభాగ్యానికి దోహదం చేస్తుందని ఆశించబడుతున్నది.

మార్కెటింగు వ్యవస్థ

ఆంధ్రలో ముగ్గురు అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్లున్నారు. వారిముఖ్య కార్యాలయాలు కాకినాడ, విజయవాడ, కడపలలో వున్నాయి. ఒకొక్క కేంద్రంలో ఒక్కొక్క అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసరికి ఒక మార్కెటింగు అసిస్టెంటు, యిద్దరు రికార్డరుల చొప్పున తోడ్పడుతారు. వీరు వివిధ వస్తువుల ధరలు, యెగుమతి, దిగుమతులు, వివిధ పంటల సాగుబడికయ్యే ఖర్చులకు సంబంధించిన సమాచారాన్ని, అగ్ మార్కు వస్తువుల నమూనాలను సేకరిస్తారు. పంటల మార్కెటు సర్వేలను చేపుతారు. పై సిబ్బందికాక హెడ్ క్వార్టర్సులో ఒక మార్కెటింగు అసిస్టెంటు, ఒక రికార్డరు వున్నారు. పై ముగ్గురు ప్రాంతీయ అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్లు పంపే సంఖ్యా వివరాల కూర్పులో హెడ్ క్వార్టర్సు డిప్యూటీ డైరెక్టరు (మార్కెటింగు) కివీరు తోడ్పడుతారు.

II మార్కెటు కమిటీల ఆదాయ వ్యయాలు

(ఆంధ్ర ప్రాంతం)

1955, 1956 సంవత్సరాలలో మార్కెటు కమిటీల ఆయ వ్యయాల వివరాలు యివి :

మార్కెటు కమిటీ పేరు	ఆదాయం		వ్యయం	
	1955	1956	1955	1956
(1)	(2)	(3)	(4)	(5)
	రూ.	రూ. అ. పై.	రూ.	రూ. అ. పై.
రాజమండ్రీ మార్కెటు కమిటీ	79,103	74,646-4-1	39,852	44,930-4-3
విజయవాడ మార్కెటు కమిటీ	1,07,798	93,500-0-0	1,00,311	99,500-0-0
గుంటూరు మార్కెటు కమిటీ	2,50,348	2,70,458-12-0	1,08,827	2,20,371-11-6
గుంతకల్లు మార్కెటు కమిటీ	1,02,662	77,646-4-1	64,085	44,930-4-3
ఆదోని మార్కెటు కమిటీ	1,10,629	2,35,162-9-5	1,69,588	1,86,865-5-10
ఆముదాలవలస మార్కెటు కమిటీ	——	35,066-3-6	——	14,909-6-0
అనకాపల్లి మార్కెటు కమిటీ	——	31,227-14-9	——	8,980-9-6
కొవ్వూరు మార్కెటు కమిటీ	——	9,424-1-3	——	10,112-15-3
కడప మార్కెటు కమిటీ	——	39,676-7-0	——	32,164-13-9
చిత్తూరు మార్కెటు కమిటీ	——	39,700-95 న.పై	——	11,930-84 న. పై

తెలంగాణాలో, మార్కెటింగు వ్యవస్థకి పూర్వం హైదరాబాదు రాష్ట్ర ప్రధాన మార్కెటింగు ఆఫీసరు అధిపతిగా వుండేవారు. ఇప్పుడు అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ డైరెక్టరు అధ్వర్యం క్రింద హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ డైరెక్టరు (మార్కెటింగు) అజమాయిషీ క్రింద పనిచేస్తున్నది. 1956 సెప్టెంబరుకి పూర్వం ఖర్చు ఆధారాలను బట్టి దీనిలో మూడురకాల సర్వీసులుండేవి. ఖర్చు ఆధారాలు యివి : 1. ప్రభుత్వ సాధారణ ఆదాయాలు 2. రెగ్యులేటెడ్ మార్కెట్ల నుంచి వచ్చే 40% ఆదాయం నుంచి వచ్చేమొత్తాల సమీకరణ వల్ల యేర్పడిన సాధారణ మార్కెటింగు నిధి. 3. రెగ్యులేటెడ్ మార్కెట్ల ఆదాయంలో మిగిలిన 60%. 1956 సెప్టెంబరు 1వ. తేదీనుంచి, హైదరాబాదు రాష్ట్ర చట్టం (1956 లో 22 వది) ద్వారా కేంద్ర మార్కెటింగు సర్వీసులు ప్రకటింపబడినవి. ఈ చర్యతో, పూర్వపు కేంద్ర మార్కెటింగు నిధి సర్వీసులలోని అధికార్లు, సిబ్బందిల జీత భత్యాలు, పెన్షన్లు, గ్రాట్యుయిటీల కయ్యే వ్యయం యేకీకృతమైన రాష్ట్ర నిధి నుంచి చేయబడుతున్నది. ప్రతి మార్కెటు కమిటీ తన ఆదాయంలో 30%ను యీ నిధికి యివ్వాలి. ఇప్పుడు మార్కెటింగు వ్యవస్థలో రెండు రకాల సర్వీసులున్నయ్.

1. ప్రభుత్వ సర్వీసులు. వీటిపై ప్రభుత్వ సాధారణ ఆదాయంలోని సొమ్ము ఖర్చుపెట్టబడుతుంది.

2. మార్కెటు కమిటీ సర్వీసులు. వీటిపై ఆయా కమిటీల ఆదాయాలలోని సొమ్ము ఖర్చుపెట్ట బడుతుంది. కాబట్టి యివి ప్రభుత్వేతర సర్వీసులుగా పరిగణింప బడతయ్.

ఆంధ్రప్రదేశ్ యేర్పడిన పిమ్మట, ప్రభుత్వ సాధారణ ఆదాయంపై ఆధారపడిన గెజిటెడ్, నాన్-గెజిటెడ్ వుద్యోగుల పేర్లు మార్చబడినవి. 2వ తరగతి గెజిటెడ్ కేడర్‌కి చెందిన సీనియర్ అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసరు పేరు అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్ (సర్వే) గాను, అదే తరగతి అదే కేడర్‌కి చెందిన ప్రాంతీయ మార్కెటింగు ఆఫీసర్ పేరు అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్ (తనిఖీ) గాను మార్చబడినవి. నాన్-గెజిటెడ్ కేడర్‌లో, (యిద్దరు) అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్ల పేరు మార్కెటింగు అసిస్టెంటుగా, ఆంధ్రలో తోటి వుద్యోగుల పేరుతో సమానంగా మార్చబడింది. ఆడిట్ ఆఫీసర్, మార్కెట్ ఇంజనీరుల పేర్లు మాత్రం మార్చబడ లేదు.

తెలంగాణా ప్రాంతంలో యిప్పుడీవ్యవస్థ నిర్మాణ స్వరూపం సంగ్రహంగా యిది :

అ. ప్రభుత్వ బ్రాంచి :

1. ప్రభుత్వ సాధారణ ఆదాయంపై ఆధారపడిన సర్వీసులు :

అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్ (సర్వే) వ్యవసాయ వస్తువుల యొక్క మార్కెటింగు సర్వే, మార్కెటు స్టాటిస్టిక్సు, పథక నిర్మాణం పై సాధారణ అజమాయిషీ, వ్యాపార సమీక్షలు, నానావిధ మార్కెటింగు విషయాలకు సంబంధించిన పనిని చూస్తారు.

ii అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్ (తనిఖీ) రెగ్యులేటెడ్ మార్కెట్ల నిర్వహణ బాధ్యతను వహిస్తారు.

iii మార్కెటింగు అసిస్టెంట్లు వ్యవసాయ, జంతు పదార్థాల సర్వేపనిని చేస్తారు.

iv హెడ్‌క్వార్టర్సులోవున్న యితర మినిస్టీరియల్ సిబ్బంది.

2. మార్కెటుకమిటీలు సొమ్ముయిచ్చే ప్రభుత్వ యేకీకృత నిధి పై ఆధారపడిన సర్వీసులు :

i ప్రధాన కార్యాలయంలోని ఆడిట్ ఆఫీసరు రెగ్యులేటెడ్ మార్కెట్లకి సంబంధించినఆడిట్, జమా ఖర్చుల పనిని చూస్తారు.

ii ప్రధాన కార్యాలయంలోని మార్కెట్ ఇంజనీరు రెగ్యులేటెడ్ మార్కెట్లలో చేపట్టబడే నిర్మాణం పనుల్ని చూస్తున్న ఇంజనీరింగు సెక్షన్ల ఆధ్వర్యాన్ని వహిస్తారు.

iii వరంగల్లు, నిజామాబాదు సర్కిళ్లలోని యిద్దరు అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసర్లు ఆయా సర్కిళ్లలోవున్న రెగ్యులేటెడ్ మార్కెట్ల నిర్వహణను అజమాయిషీ చేస్తారు.

iv మార్కెట్ సూపరింటెండెంట్లు రెగ్యులేటెడ్ మార్కెట్లకు అధ్వర్యం వహిస్తారు.

v హెడ్‌క్వార్టర్సులోను,వరంగల్లు,నిజామాబాదు, సర్కిలు ఆఫీసుల్లోను నియమితులైన మినిస్టీరియల్ సిబ్బంది.

ఆ. ప్రభుత్వేతర బ్రాంచి :

1. మూడు 'ఎ' తరగతి మార్కెట్లు, 12 'బి' తరగతి మార్కెట్లు, 17 'సి' తరగతి మార్కెట్లు. 7 'డి' తరగతి మార్కెట్లు వున్నాయి. మార్కెట్ల యీ తరగతివారీ విభజనకి వాటివాటి ఆదాయం ప్రాతి పదికయై వున్నది. ఈ ఆదాయం వివరాలు దిగువ యివ్వబడినవి. మార్కెట్ సూపరింటెండెంట్ల జీత, భత్యాలకయే ఖర్చుమాత్రం ప్రభుత్వ యేకీకృత నిధినుంచి చేయబడుతుంది. మార్కెటు కమిటీలలోని మిగిలిన సిబ్బంది క్రింద అయే ఖర్చు ఆయా మార్కెటు కమిటీల ఆదాయంనుంచి చేయబడుతుంది.

'ఎ' తరగతి మార్కెట్టు ... ఆదాయం,సంవత్సరానికి రూ. 50,000 పైన

'బి' తరగతి మార్కెట్టు ... ,, సం॥ రూ. 20,000 రూ. 50,000 మధ్య

'సి' తరగతి మార్కెట్టు ... ,, సం॥ రూ. 8,000 రూ. 20,000 మధ్య

'డి' తరగతి మార్కెట్టు ... ,, సం॥రూ 8,000లోపు

2. మార్కెట్ల చట్టం అమలు: 1930 హైదరాబాదు వ్యవసాయ మార్కెట్ల చట్టం (1950 వరకూ సవరించబడింది) తెలంగాణాలోని 30 వ్యాపార కేంద్రాలలో అమలు జరుగుతున్నది. దూది, రద్దు, ప్రత్తి, 51 యితర వ్యవసాయ వస్తువుల వ్యవహారాలు యీ చట్టం పరిధి క్రిందకు వస్తాయ్. 1950లో యీ చట్టానికి చేయబడిన సవరణతో 'లైవ్‌స్టాక్' కూడా నోటిఫైడ్ వస్తువులలో చేర్చబడింది.

మార్కెట్ల చట్టం క్రింద, ప్రతి మార్కెటు కేంద్రానికి ఒక మార్కెటు కమిటీ యేర్పాటుకి వసతి వుంటుంది. ఈ కమిటీలో 12 మంది సభ్యులుంటారు. వీరిలో ఆరుగురు వ్యవసాయదార్ల ప్రతినిధులు. నలుగురు లైసెన్సు పొందిన వ్యాపారస్థుల ప్రతినిధులు. ఒకరు స్థానిక టౌన్‌కమిటీ ప్రతినిధులు. మరొకరు ప్రభుత్వంచే నియమితులవుతారు. ప్రభుత్వం సాధారణంగా స్థానిక రెవిన్యూ అధికారులలో వున్నతాధికారిని నియమిస్తుంది. వ్యవసాయదార్ల ప్రతినిధుల నందర్నీ జిల్లా కలక్టరు నియమించగా ప్రభుత్వం ఆమోదిస్తుంది. పూర్వం మార్కెటు కమిటీలన్నీ కూడా ప్రభుత్వం నియమించిన వారిని తమ తమ అధ్యక్షులుగా యెన్నుకుంటూ వుండేవి. పరిపాలనా సామర్థ్యం దృష్ట్యాను, ఆ కమిటీలలో ప్రాతినిధ్యం వహించే వివిధ గ్రూపు ప్రయోజనాల సమన్వయం దృష్ట్యాను యీ ఆచారం పాటింపబడేది. కాని గడచిన 6,7 సంవత్సరాలలోను యీ పద్ధతి క్రమేణా తొలగించబడి, ఆ యా కమిటీలలోని అనధికార గ్రూపుల నుంచి అధ్యక్షుని యెన్నుకొనడం ప్రారంభమయింది. తత్ఫలితంగా యిప్పుడు తెలంగాణాలోని 16 మార్కెటు కమిటీలకి అనధికార్లే అధ్యక్షులుగా వున్నారు.

మార్కెటు కమిటీలు తమ తమ 'బైలాస్' ను స్వయంగా తయారు చేసుకుంటాయి. వాటిని ప్రభుత్వం ఆమోదించవలసి వుంది. మార్కెట్ల సక్రమ నిర్వహణ, అజమాయిషీలకి, బేరసారాలు, వస్తునాణ్యం, విక్రేతలకి రావలసిన బాకీలు మున్నగు విషయాలలో విక్రేతలకు, క్రేతలకు వచ్చే వివాదాల పరిష్కారానికి మార్కెటు కమిటీలు వుపసంఘాల్ని నియమించుకోవచ్చు.

రెగ్యులేటెడ్ మార్కెట్లకి ఆదాయం (1) మార్కెటు రుసుం, (2) రిజిస్ట్రేషన్, లైసెన్సు రుసుముల ద్వారా వస్తుంది. అమ్మకానికి కాని లేక గిడ్డంగులలో నిలవచేయడానికి కాని విక్రేతలు మార్కెటుకి తీసుకువచ్చే వ్యవసాయ వస్తువుల విషయంలో రూ. 100/- విలువగల వస్తువులకి పావలా చొప్పున మార్కెటు రుసుం విధించబడుతుంది.

మార్కెటింగు వ్యవస్థకు ఆధిపత్యం వహించే ప్రభుత్వ శాఖ కార్యదర్శి సాధారణ అజమాయిషీకి లోబడి మార్కెటు కమిటీలు తమ తమ అధికారాలను వినియోగించుకొంటాయి. ఆ పైన ఆ కార్యదర్శి ముందు ఆమోదం లేనిదే అవి యేమీ "బైలాస్"ను కానిలేక ఒప్పందాన్ని కాని చేసుకోకూడదు. కొత్త రుసుమును విధించకూడదు. కొత్త తూకాలు లేక స్కేళ్లను ఆమోదించకూడదు. ఏదైనా ఒప్పందం లేక లైసెన్సు షరతులకు కొత్తవాటిని చేర్చకూడదు లేక వున్న వాటిని మార్చకూడదు. కొత్తగా మార్కెటు సూపరింటెండెంటును నియమించకూడదు. లేక కొత్త స్కేళ్లను లేక జీతాన్ని నిర్ణయించకూడదు. చారిటీ నిమిత్తం యేమీ అలవెన్సులు, తగ్గింపులు లేక కంట్రిబ్యూషన్లను ఆమోదించకూడదు.

హైదరాబాదు వ్యవసాయ మార్కెటు చట్టం అమలుతో మార్కెటింగు, వ్యాపార పద్ధతులు అనేక విధాల అభివృద్ధి చెందినవి. ముఖ్యమైనవి. యివి:

అమ్మకం యూనిట్టు: 120 శేర్ల పల్లా అమ్మకం యూనిట్టుగా నిర్ణయించబడింది.

1. చాల్నీ: కొనుక్కునే వారికిమంచి సరుకును, అమ్మేవారికి మంచి ధరను లభింపచేయడానికై ఆముదాలు, యితర ధాన్యాలు, గింజల జల్లింపుకి చేతిపరికరం 'చాల్నీ' ప్రవేశపెట్టబడింది.

2. వేలంపద్ధతి: నమూనాల ప్రాతిపదికపై అమ్మే పద్ధతిక్రమేణా తొలగించబడింది. వేలం సమయంలో చూపేనమూనాలకి, ఆతరువాత తూకం సమయంలో యిచ్చే సరుక్కి మధ్య నాణ్యంలో తేడావుండటంవల్ల క్రేత, విక్రేతల మధ్య వచ్చే వివాదాలకి యీ పద్ధతి తొలగింపు ద్వారా స్వస్తి చెప్పబడింది. విక్రేతలుసరుకును రాశిపై చూపించి, దానికి తగిన ధరను రాబట్టుకోడానికి తగిన పద్ధతి ప్రవేశపెట్టు బడింది.

3. రిఫాక్షన్ అలవెన్సులు: సరుకు కొనుక్కునేటప్పుడు స్కేలు అలవెన్సులు, యితర అలవెన్సులు యివ్వాలని, నమూనా సరుకు వుచితంగా యివ్వాలనీ చాల మార్కెట్లలో క్రేతలు తప్పక అడుగుతూవుండేవారు. ఈ పద్ధతికి క్రమేణా స్వస్తి చెప్పబడింది.

4. ఇతర సౌకర్యాలు: రైతుల షెడ్లు, పశువులకు నీటి తొట్టెలు, కార్డుపార్కింగు ప్రాంతాల చుట్టూ తీగ కంచెలు మున్నగు సౌకర్యాలు వివిధ మార్కెట్లలో యెప్పటి కప్పుడు కలిగించబడుతూవుంటాయి.

హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన వున్నతస్థాయి అడ్-హాక్ కమిటీ అప్పటి హైదరాబాదు రాష్ట్రంలోను, ప్రక్కరాష్ట్రాలలోను గల మార్కెట్లలో విస్తృత పర్యటనను సలిపి, అక్కడి పరిస్థితుల్ని పరిశీలించిన మీదట వివిధ సిఫార్సుల్ని చేసి, మార్కెట్ల చట్టంలో సవరణల్ని సూచించడం జరిగింది. గ్రామపునర్నిర్మాణ శాఖ మంత్రి ఆ కమిటీ అధ్యక్షుడుగా నియమింపబడ్డారు. ప్రస్తుతపు మార్కెటింగు పరిస్థితుల్ని యింకా అభివృద్ధి పరచటకు వుద్దేశించబడిన ఆ సిఫార్సులు ప్రభుత్వ పరిశీలనలో వున్నవి.

తెలంగాణా ప్రాంతంలో 1956-57 లో ఆయ వ్యయాలు

	ఆదాయం	* వ్యయం
వరంగల్లు ప్రాంతం	3 51,789	1,72,153
నిజామాబాదు ప్రాంతం	3,82,973	99,383
హైదరాబాదు నగర ప్రాంతం	3,07,019	78,633
మొత్తం	10 41,790	3,50,151

* ఎస్టాబిలిష్మెంటు, అత్యవసర ఖర్చులు, నిర్మాణాలకయిన వ్యయం. (ఏకీకృతమైన నిధికియిచ్చే 30%, సెంట్రల్ పూల్కియిచ్చే 10% యిందులో చేరి లేవు.)

కమిటీవుద్యోగుల సమావేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మార్కెటు కమిటీ వుద్యోగులు, మార్కెటింగు ఆఫీసర్ల సమావేశం, స్టేట్ మార్కెటింగు ఆఫీసర్ కార్యాలయంలో 1957 నవంబరు 14 వ. తేదీనుంచి 16 వ. తేదీ వరకూ జరిగింది. దానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రారంభించగా ప్రభుత్వ వ్యవసాయ శాఖడైరెక్టరు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ అంతటా ఒకేరకమైన శాసనాన్ని అమలుపరుచుటకై ఆంధ్ర, హైదరాబాదు మార్కెటుచట్టాల్ని తక్షణం యేకంచేయాలని యీసమావేశం నిశ్చయించింది.

దిగువ ముఖ్య విషయాలలో తీర్మానాలు ఆమోదించబడినవి:

1. అన్ని వ్యవసాయ పంటలకి, యీ రాష్ట్రంలోని 'లైవ్ స్టాక్'కి కొన్ని అటవీ వస్తువులకి యీ చట్టం నిబంధనలు వర్తించాలి.

2. సెస్సు, ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో అమలులో వున్న రాశి ప్రాతిపదిక పైకాక 'అద్వలోరెం' ప్రాతిపదిక పై వసూలు చేయబడాలి.

3. సెస్సు, ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో వలె వుత్పత్తిదారుని వద్దకాక వ్యాపారస్థుని వద్దనుంచి వసూలు చేయబడాలి.

4. కొనుగోలు, అమ్మకం, నిలవ, ప్రోసెసింగు, తూకం మున్నగువాటికి సంబధించి సరుకులన్నిటితో వ్యవహరించడానికి ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో వున్నట్టు రెండు లైసెన్సులు కాక ఒకేఒక లైసెన్సు వుండవచ్చు.

5. వుత్పత్తి దారులైనసభ్యులు ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలోవలె యెన్నిక కాకుండా ప్రభుత్వంచే నియమితులు కావాలి.

6. రైతులకు, సహకార సంస్థలకు విస్తృతప్రాతినిధ్యం లభింప చేయడానికై మార్కెటు కమిటీలు ప్రస్తుతంలో వలె 12 మంది సభ్యులతో కాక 16 మంది సభ్యులతో యేర్పాటు కావాలి.

విస్తరణ పధకాలు

అ. విత్తనాల అభివృద్ధి పథకం:

కొత్తగా సాధించిన రకాలు, స్థానిక రకాలకంటె మంచివని 'ట్రయల్', ప్రదర్శన ప్లాట్లలో రుజువైన పిమ్మట అవి విత్తనాల క్షేత్రాలలో యెక్కువగా పండించబడతయ్. విత్తనాల క్షేత్రాలు రైతుల భూములై వుంటాయి. ఈ రైతులు ప్రభుత్వ శాఖ సిఫార్సుల ప్రకారం ఆ రకాన్ని, మిశ్రమం చేయకుండా పండించటానికి అంగీకరించిన వారై వుంటారు. ఒక రకం విత్తనాలు జల్లిన పొలంలో అందుకు భిన్నమైన రకం మొక్కలు కనబడితే, అవి తీసివేయబడతాయి. ఈ విత్తనాల ధాన్యం ప్రత్యేకంగా నూర్చి, బాగా యెండబెట్టి, సరైన పద్ధతిలో నిలవచేయ బడతాయి. ఈ కార్యక్రమం ప్రతి దశలోను యీ విత్తనాల ధాన్యంలో మరొక రకం ధాన్యం కలవకుండా జాగ్రత్త తీసుకో బడుతుంది. పొలంలో అవాంఛనీయమైన రకం మొక్కల్ని తొలగించి స్వచ్ఛమైన విత్తనాల వుత్పత్తికి తోడ్పడిన రైతులకి డబ్బు కూడా చెల్లించబడుతుంది. తరువాత యీ విత్తనాల్ని ప్రభుత్వ వ్యవసాయశాఖ,స్థానిక మార్కెటుధర ప్లస్ 10% ప్రీమియంచొప్పున కొని పిమ్మటవాటిని రైతులకు లాభ నష్టాలులేని ప్రాతిపదిక పై విక్రయిస్తుంది. ఇలా వుత్పత్తి అయిన స్వచ్ఛమైన విత్తనాలను రైతులు విరివిగా వాడుతున్నందున అవి బాగా ఖర్చవుతున్నవి. ఆ పైన యీ విత్తనాలను పండించిన రైతులు కూడా వాటిని తోటి రైతులకి అమ్ముతారు. ఈ విధంగా యీ వుత్తమ రకాల వాడకం బాగా వ్యాప్తి చెందుతుంది. దీనికి "సహజ వ్యాప్తి" అని పేరు.

తెలంగాణాలో వుత్తమరకాల విత్తనాలు మొదట ప్రభుత్వ భూములలో ఖచ్చితమైన అజమాయిషీ క్రింద పండించ బడతవి. వీటికి 'న్యూక్లియస్' విత్తనాలు అని పేరు. ఆయా పంటల నిపుణుల కేటాయింపు ననుసరించి, వ్యవసాయశాఖ డైరెక్టరు తుది ఆమోదాన్ని పొందిన పిమ్మట యివి జిల్లాలకి సరఫరా చేయబడతాయి. జిల్లా విస్తరణ సిబ్బంది వీటిని 'ఎ' తరగతి రైతులకి పంపిణీ చేస్తుంది. ఈ వుత్తమ విత్తనాలు మార్కెటు రేటుప్లస్ మణుగుకి అర్ధరూపాయ ప్రీమియం చొప్పున (వరి, గోధుమలకు) సేకరించ బడతాయి.

వ్యవసాయ శాఖ విడుదల చేసే వుత్తమ రకం విత్తనాల్ని రైతులు బాగా వాడు తున్నారు. ఈ విషయంలో వరి, చెఱకు, ప్రత్తిల విషయంలో

బాగా అభివృద్ధి సాధించ బడింది. వరి క్రింద వున్న మొత్తం భూమిలో 77% యిప్పటికే వుత్తమరకం విత్తనాల క్రింద వున్నది. ద్వితీయ ప్రణాళిక అఖరి నాటికి యింకా యెక్కువ భూమిని వీటి క్రిందకి తేవాలనిసంకల్పించబడింది.వర్షాధారమైనప్రదేశాలు, చౌడుభూములు, మున్నగు వాటిలో పెరిగేరకాలు ప్రస్తుతం లేవు. అట్టివాటి సాధన కవసరమైన పథకాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినవి. చెఱకు క్రిందగల మొత్తం ప్రదేశంలో ఆంధ్రలో 99%, తెలంగాణాలో 5% వుత్తమరకం చెఱకు క్రింద వున్నవి. ప్రత్తి విషయంలో, వుత్తమ రకాల క్రింద వున్న ప్రదేశాలశాతం ఆంధ్రి తెలంగాణాలలో వరుసగా 68,46 అయి ఉన్నది.

మెట్టధాన్యాల విషయంలో, జొన్న, రాగి, కొర్రల క్రింద వున్న మొత్తం ప్రదేశంలో దాదాపు 40% వుత్తమరకాలక్రింద వున్నది. సజ్జవిషయంలో మాత్రం యీ శాతం కేవలం 2. మెట్టధాన్యాలు ప్రకృతి సిద్ధంగా ఆయా ప్రాంతాలలో స్థిరీకరింపబడ్డాయి. ప్రభుత్వశాఖ వీటి విషయంలో వుత్తమ రకాల్ని స్వల్పంగా మాత్రమే సాధించింది. ద్వితీయ ప్రణాళికలో రాష్ట్రంలో 7 ప్రాంతీయ మెట్టధాన్యం కేంద్రాల ప్రారంభం సంకల్పించబడింది. పప్పు దినుసులు, నూనెగింజల విషయంలో కూడా కేవలం కొన్నిరకాలు మాత్రమే సాధించబడినవి. వేరుసెనగ పంట క్రింద వున్న మొత్తం భూమిలో 13% వుత్తమ రకం పంట క్రింద వున్నది. పప్పుదినుసులు, నూనెగింజలలో వుత్తమరకాల సాధన కుద్దేశించబడిన పథకాలు ద్వితీయ ప్రణాళికలో చేర్చబడినవి. 1956-57 లో వివిధ పంటల క్రింద పంపిణీచేయబడిన వుత్తమ విత్తనాల పరిమాణాల వివరాలు యివి:

విత్తనాల పేరు	పంపిణీ చేసిన సరుకు టన్నులు	పౌనులు
వరి	5,743	—
మెట్టధాన్యాలు	334	—
పప్పుదినుసులు	7	—
పచ్చి యెరువు విత్తనాలు	203	1,172
నూనెగింజలు	68	1,603

(ఆ) ప్రత్తి విస్తరణ పథకం :

ఈ పథకం ముఖ్యాంశాలు యివి: (1) సంవత్సరానికి ఒక్క పంటపండే మాగాణీ భూములు ఖాళీగా వున్నప్పుడు వాటిలో ప్రత్తి పండించుట (2) వేరుసెనగ, మిర్చి, రాగి మున్నగు పంటలతో మిశ్రమ పంటగా దానిని పండించుట (3) ఉత్తమ విత్తనాల పంపిణీ. ఈ విషయంలో సాధించిన అభివృద్ధి వివరాలు యివి.

1956-57 పంట క్రిందవున్న భూమి	లక్ష్యాలు	సిద్ధించిన ఫలితాలు
యెకరాలలో	50,747	64,611
ఉత్పత్తి బేళ్లలో	23,503	28,256

బొంబాయి రాష్ట్రంనుంచి 2,000 ఇంపీరియలు మణుగుల లక్ష్మి ప్రత్తి సేకరించబడి, పంపిణీ చేయబడింది.

(ఇ) పొగాకు విస్తరణ పథకం :

ఈ పథకం గుంటూరు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో 2 సంవత్సరాల పాటు అమలు జరుగుటకై మంజూరు చేయబడింది. ఈ పంటను సరైన పద్ధతిలో పండించడం మున్నగు పనుల్ని వర్జీనియా పొగాకు వుత్పత్తి దారులకు, ప్రదర్శనల ద్వారా ప్రత్యక్షంగా చూపించి, ఆ విధముగా వారికి యీ విషయంలో అనుభవ పూర్వకమైన విజ్ఞానాన్ని కలుగజేయడం యీ పథకం ఆశయం. ఈ పథకం, కృష్ణా. తూర్పు గోదావరి జిల్లాలకు కూడా విస్తరింప చేయబడుతున్నది.

(ఈ) చెఱకు అభివృద్ధి పథకం :

రాష్ట్రంలో చెఱకు యెకరా వుత్పత్తిని కనీసం 20% హెచ్చించడం, చెఱకు తోటల పెంపకంలో రైతులకు తోడ్పడ్డం, పంచదార ఫ్యాక్టరీలలోని రికవరీ శాతాన్ని హెచ్చించడం యీ పథకం ఆశయాలు. సామర్లకోటలో ఒక లైజాన్ చెఱకు పంట కేంద్రమున్నది. వుత్తమ రకాలు, లాభదాయక

మైన వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనకై యిది ప్రాంతీయ కేంద్రంగా వుపయోగిస్తున్నది. ఈ లైజాన్ కేంద్రంలో వుత్తమ రకాల విత్తనపు సరుకు కూడా పండించబడి, చెఱకు వుత్పత్తిదార్లకు సరఫరా చేయబడుతుంది. ఈ పథకం క్రింద, రాష్ట్రంలో చెఱకు పండే ప్రధాన కేంద్రాలలో 10 మంది వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్లు నియమితులైనారు. వారు వుత్తమ పద్ధతిలో చెఱకు పండించుటను గురించి ప్రచారం చేస్తారు. పరిశోధన ఫలితాల్ని రైతులకి తెలియచేస్తారు. చెఱకు తోటలకు పీడపట్టినా, వ్యాధిగ్రస్తమైనా చూచి, వాటి నివారణకై మొక్కల రక్షణ సిబ్బంది సహకారంతో వారు సత్వరచర్యను గైకొంటారు. ఈ పథకం ప్రకారం జరిగిన తీవ్ర కృషి వల్ల రాష్ట్రంలో చెఱకు పంట బాగా అభివృద్ధి చెందింది.

ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మరి 8 కేంద్రాలకు విస్తరింప చేయాలని సంకల్పించబడింది. దీనితో రాష్ట్రంలోని తీవ్ర కృషి కేంద్రాల సంఖ్య 18కి హెచ్చుతుంది. ఈ సిబ్బంది ప్రభుత్వ శాఖ సిఫార్సు చేసిన శాస్త్రీయ పద్ధతిలో ఆయా రైతుల కమతాలలో ప్రదర్శన, పరిశీలన ప్లాట్లను యేర్పాటు చేసి, తద్వారా ఆ పద్ధతి విశిష్టతను వారికి తెలియచేస్తుంది. సామర్లకోటలో వున్న కేంద్రం కాక మరి మూడు లైజాన్ కేంద్రాలు బొబ్బిలి (శ్రీకాకుళంజిల్లా), తణుకు (పశ్చిమగోదావరిజిల్లా), వుయ్యూరు (కృష్ణా జిల్లా) లలో యిదివరకే యేర్పాటు చేయబడినవి. అట్టి మరొక కేంద్రాన్ని త్వరలోనే హిందూపురం (అనంతపురం జిల్లా) లో యేర్పాటు చేయాలని సంకల్పం.

రసాయన యెరువుల పంపిణీ

1956 లో రాష్ట్రంలో అమ్మోనియం సల్ఫేటు పంపిణీ కార్యక్రమం సహకార సంఘాలకి అప్పగించబడింది. ఆంధ్ర ప్రాంతంలో 361 సహకార డిపోలు పని చేస్తున్నాయి. తెలంగాణాలో 248 గిడ్డంగుల ద్వారా అది పంపిణీ చేయబడింది. 1956-57 లో అమ్మోనియం సల్ఫేటు ఆంధ్ర ప్రాంతానికి 95,000 టన్నులు, తెలంగాణా ప్రాంతానికి 7,500 టన్నులు కేటాయించ బడింది. దీనిలో అప్పుడే 88,186 టన్నులు పంపిణీ చేయబడినవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 2,67,500 టన్నులను పంపిణీ చేయాలని సంకల్పం.

ఇతర రసాయన యెరువుల విషయంలో రాష్ట్రంలో 26,892 టన్నుల సూపర్ ఫాస్ఫేటు, 33,369 టన్నుల మూత్ర పదార్థాలు, 11,149 టన్నుల పాడీ ఫెర్టిలైజర్ మిశ్రమం వాడకమయినవి.

1957-58లో మొత్తం ఆంధ్రప్రదేశ్‌కి వివిధ రసాయన యెరువుల విషయంలో నిర్ణయమైన లక్ష్యాలు యివి :

1. అమ్మోనియం సల్ఫేటు	1,33,500	టన్నులు
2. సూపర్ ఫాస్ఫేటు	11,200	,,
3. మూత్ర పదార్థాలు	10,000	,,
4. అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు	1,000	,,
5. పాడీ ఫెర్టిలైజర్ మిశ్రమం	5,000	,,

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరి నాటికి సూపర్ ఫాస్ఫేటు వాడకాన్ని 49,600 టన్నులకు హెచ్చించుటకు, మూత్ర పదార్థాలు, అమ్మోనియం సల్ఫేట్ నైట్రేటు మున్నగు కొత్త రసాయన యెరువుల వాడకాన్ని విస్తరింప చేయుటకు యిప్పుడు తలపెట్టబడింది. ఇప్పుడు పరిమితంగా వాడక మవుతున్న యీ క్రొత్త రసాయన యెరువుల వాడకం నిరంతర ప్రదర్శన, ప్రచారాల ద్వారా వ్యాప్తిలోకి తేబడుతుంది.

దీనికి తోడు రాష్ట్రంలో ఒక పచ్చి యెరువు వాడకం పథకం కూడా పని చేస్తున్నది. పిల్లి పెసర వంటి పచ్చి యెరువు మొక్కల్ని పెంచి, పంటలకు పచ్చి యెరువు వాడకాన్ని వ్యాప్తి లోకి తేవడానికి కృషి జరుగుతున్నది. ద్వితీయ ప్రణాళిక కాలం ఆఖరునాటికి 600 టన్నుల పచ్చి యెరువు విత్తనాల్ని పంపిణీ చేయడానికి తల పెట్టబడింది.

ఆధునిక పద్ధతుల అవలంబన

(1) జపాను పద్ధతి వరిసాగు

మన రాష్ట్రంలో జపాను పద్ధతి వరిసాగుకి సంబంధించిన కార్యక్రమం సంతృప్తి కరంగా కొనసాగుతున్నది. ఆయా సంవత్సరాలలో యీ పద్ధతి వరిసాగు క్రిందవున్న ప్రాంతాల వివరాలు యివి :

	ఆంధ్రప్రాంతం ఎకరాలు	తెలంగాణా ప్రాంతం ఎకరాలు	మొత్తం ఎకరాలు
1954—55	49,305	1,65,316	2,14,621
1955—56	3,09,975	1,95,606	5,05,481
1956—57	5,29,151	1,86,249	7,09,400

1957-58 సంవత్సరానికి 9 లక్షల యెకరాల లక్ష్యం నిర్ణయించ బడింది. ఇంతవరకూ యీ విషయంలో సంతృప్తి కరమైన అభివృద్ధి సాధించబడింది.

(2) పంటల పోటీలు

ప్రస్తుతం వరి, జొన్న, చెఱకు, వేరుసెనగ, పొగాకుల విషయంలో పంటల పోటీలు జరుపబడుతున్నాయి. గడచిన కొన్ని సంవత్సరాలలో యీ పోటీలలో పాల్గొన్న వారి సంఖ్యా వివరాలు దిగువ యివ్వబడినవి.

పంటపేరు	లిస్టులో చేరినపోటీల సంఖ్య			
	1953—54	1954—55	1955—56	1956—57
వరి	29,067	26,187	39,720	42,563
జొన్న	882	1,482	3,341	4,276
చెఱకు	157	388	3,331	5,796
పొగాకు				
(అ) ఉత్తమపంట	—	125	249	351
(ఆ) ఉత్తమ ఫ్లూక్యూరింగు	—	52	234	282
వేరుసెనగ	—	913	260	6,490
ప్రత్తి	372	571	79	200

1955-56 లో యీ పంటల పోటీలలో మిక్కిలి యెక్కువ వుత్పత్తిని సాధించిన పంటల వివరాలు యివి:

పంట		ఎకరా వుత్పత్తి	
వరి	(ఆంధ్ర)	10,290	పౌనులు
	(తెలంగాణా) ఆబీ	12,937	,,
	తాబీ	10,080	,,
జొన్న		5,963	,,
చెఱకు		107—1,020	,,
వేరుసెనగ కాయలు		4,800	,,
ప్రత్తి		2,997	,, (కపాస్)

రైతులకి ఆర్థిక సహాయం

(1) తీవ్రయెరువు వాడకం పథకం

ఈపథకం క్రింద రైతులకి యెకరానికి రూ 35-చొప్పున ఒక్కొక్కరికి గరిష్ఠం రూ 500 వరకూ రసాయన యెరువుల కొనుగోలుకై స్వల్ప కాలిక ఋణాలు యివ్వబడతాయి. వీటిపై సంవత్సరానికి రూ $4\frac{1}{2}\%$ వడ్డీ విధించ బడుతుంది. 1956-57 సంవత్సరానికి రూ 125/-లక్షలు మంజూరుకాగా రూ 1,20,16,999 పంపిణీచేయబడినవి. 1957-58కి రూ 96 లక్షలు కేటాయించబడగా రూ 41,10,485పంపిణీ చేయబడినవి. ఈ పథకంక్రింద 1954-55, 1955-56 లలో వరుసగా రూ 70.00లక్షలు, రూ 97 లక్షలు కేటాయించబడినవి. ఈ అప్పులు ఒకేఒక వాయిదాలో వసూలు చేయబడతవి. ప్రథమ పంటకి యిచ్చిన అప్పులు ఆసంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీనా, రెండవ పంటకు యిచ్చిన అప్పులు ఆసంవత్సరం జూన్ 10వ. తేదీనా వసూలు చేయబడతాయి. ఈ అప్పుల్ని ప్రభుత్వ వ్యవసాయశాఖ మంజూరు చేయగా రెవిన్యూశాఖ వసూలు చేస్తుంది.

(2) తక్కావీ అప్పులు

విత్తనాలు, యెరువులు, వ్యవసాయ పరికరాల కొనుగోలుకి తక్కావీఅప్పులు కూడా యివ్వబడతాయి. వీటిక్రింద 1953-54లో రూ 17.00 లక్షలు 1954-55లో రూ 21.00 లక్షలు పంపిణీచేయబడగా 1956-57లో రూ 12,33,870 పంపిణీచేయబడినవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో యీఅప్పుల్ని యింకాతీవ్రంగా యివ్వాలని సంకల్పించ బడింది. ఇవి, విత్తనాలు, యెరువుల సందర్భంలో ఒక్కొక్కరికి గరిష్ఠం రూ 120/- వరకూను, వ్యవసాయ పరికరాల సందర్భంలో రూ. 100/- వరకూను యివ్వబడతాయి. వాటిపై $5\frac{1}{2}\%$ వడ్డీ విధించ బడుతుంది. ఇవికూడా ఒకేఒక వాయిదాలో రెవిన్యూశాఖచేతనే వసూలుచేయబడతాయి.

రైతులకి అప్పు సొమ్మును సకాలంలో లభింపచేయడానికై యీ అప్పుల మంజూరీకి సులభమైన పద్ధతి రూపొందించబడింది. ఇందు నిమిత్తం రైతులు దరఖాస్తులు పంపుతూ తమకి యెంత భూమి వున్నదో సూచిస్తూ గ్రామోద్యోగులు యిద్దరూ కూడా యిచ్చిన సర్టిఫికెట్లను పంపాలి. అప్పులు పట్టాదార్లు లేక 'మార్టిగేజర్ల'కి యివ్వబడతాయి. ఇందు నిమిత్తం దరఖాస్తుదారు, మరిద్దరు వ్యక్తులు సష్టిగా హామీ యివ్వాలి. హామీ యిచ్చే మరిద్దరు వ్యక్తులలో ప్రతి ఒక్కరు రూ. 500/- వరకూ అప్పు తీర్చగల స్తోమత గలిగివుండాలి. ఆపైన వ్యవసాయ డిమానుస్ట్రేటరు దర్యాప్తు ద్వారా అప్పుదరఖాస్తు నిజాయితీని గురించి సంతృప్తి చెందవలసి వుంటుంది. ఈ తక్కావీ అప్పులు రెవిన్యూ బోర్డుచే విత్తనాలు, యెరువుల సందర్భములో జిల్లా కలక్టర్లకి, వ్యవసాయ పరికరాల సందర్భములో వ్యవసాయ శాఖ డైరెక్టరికి కేటాయించబడతాయి. అవి మళ్లీ ఆయా అధికార్లచే రాష్ట్రంలోని వివిధ జిల్లా వ్యవసాయ ఆఫీసర్లకి పంపిణీ చేయబడతాయి.

మొక్కల రక్షణ

విస్తరణ కార్యక్రమం విషయంలో, ఆంధ్రలో అయిదుగురు ప్రాంతీయ మొక్కల రక్షణ అధికార్లు వున్నారు. వీరిలో ఒక్కొక్కరు 4-5 జిల్లాల పనిని చూస్తారు. వీరి క్రింద

ఆంధ్రలో యిద్దరు మొక్కల రక్షణ అసిస్టెంట్లు, తెలంగాణాలో ఒక మొక్కల రక్షణ అసిస్టెంటు పని చేస్తారు. వీరు కాక హెడ్‌క్వార్టర్సులో ఒక మొక్కల రక్షణ అధికారి వున్నారు. వీరు ఆంధ్ర ప్రాంత మంతటి పైనా అధిపత్యం వహిస్తారు. వారు వ్యవసాయ శాఖ డైరెక్టరు ప్రత్యక్షాధికారం క్రింద పని చేస్తారు. జిల్లాల్లో, జిల్లా ముఖ్య పట్టణాలలో వున్న మొక్కల రక్షణ అసిస్టెంట్లు ఆయా జిల్లా వ్యవసాయాధి కార్ల పరిపాలనాధికారం క్రింద పని చేస్తారు. పంటలను పీడించే వివిధ చీడలు, వ్యాధుల నివారణలో వీరు జిల్లాల్లోని విస్తరణ సిబ్బందికి తోడ్పడుతూ పెద్ద యెత్తున వ్యాపించే చీడలు మున్నగువాటి నివారణలో ప్రత్యేక శ్రద్ధను చూపుతారు.

జాతీయ వికాస సేవాకేంద్రాలు, సమాజాభివృద్ధి కేంద్రాలలో మొక్కల రక్షణ కార్యక్రమం వ్యవసాయ విస్తరణాధికార్లకి అప్పగించబడింది. వీరు యీ పనిని గ్రామస్థాయి కార్యకర్తలు, వ్యవసాయ శాఖకి చెందిన యితర సిబ్బందిల చే చేయిస్తారు.

సాధన సంపత్తి

మొక్కల రక్షణ కార్యక్రమం యిప్పుడు బాగా వ్యాప్తిలోకి వచ్చింది. వరిపంటను వేధించే మిడుతల దండు, గొంగళి పురుగులు, పొలం యెలుకలు అలాగే మిర్చి పంటను వేధించే క్రిమి కీటకాల నిర్మూలన కేమి, వరి, జొన్న, చెఱకు మున్నగు పంటల్ని పీడించే వ్యాధుల నివారణ కేమి పెద్ద యెత్తున చర్య గైకొన బడుతున్నది. ఈ సందర్భంలో అవసరమైనప్పుడల్లా రెవిన్యూ శాఖ సహాయం తీసుకొన బడుతున్నది.

ప్రస్తుతం వ్యవసాయ శాఖకి 62 పవర్ స్ప్రేయర్లు, 7 పవర్ డస్టర్లు, 1,398 చేతి స్ప్రేయర్లు, 3,307 చేతి డస్టర్లు వున్నాయి. చేతిపరికరాలు 1955-56 వరకూ రైతులకు వుచితంగా సరఫరా చేయబడినవి. కాని 1955-56 నుంచి చేతి స్ప్రేయరు లేక డస్టర్‌కి రోజుకి పావలా చొప్పున నామమాత్రంగా అద్దె వసూలు చేయబడుతున్నది. మందులు, పరికరాలు, నిపుణులైన సిబ్బందిని మారుమూల గ్రామాలకైనా త్వరగా చేర్చి, అవసరమైన తక్షణం మొక్కల రక్షణకి పూనుకోడానికి వీలుగా రాష్ట్రంలోని నాలుగు వేర్వేరు కేంద్రాలలో 4 సంచార వాన్‌లు వుంటాయి. రక్షణ కార్యక్రమాన్ని అమలు జరిపేటప్పుడు సిబ్బంది వివిధ అవసరాల్ని సమకూర్చుటకై ఆయా వాన్‌లలో ప్రత్యేక సదుపాయాలు వుంటాయి.

ఆంధ్ర ప్రాంతం మొత్తం అవసరాల నెదుర్కొడానికై అక్కడ మూడు కేంద్రాలలో మూడు వాన్‌లున్నాయి. 1. కాకినాడ, 2. బాపట్ల 3. కడప నాలుగవ వాన్ తెలంగాణా ప్రాంతం అవసరాల నిమిత్తం హైదరాబాదులో వుంచబడుతుంది. ఒక్కొక్క వాన్ అనుభవశాలియైన ఒక్కొక్క మొక్కల రక్షణ అసిస్టెంటు అధ్వర్యంలో వుంటుంది. ఈ వాన్‌లు సంచరిస్తున్నప్పుడు రైతులు ఆయా గ్రామాలలోనే క్రిమి సంహారకమైన మందుల్ని మామూలు ధరలకి కొనుక్కోవచ్చు. ఇందువల్ల వారు వాటికై తాలూకా ముఖ్య పట్నానికి వెళ్ళే శ్రమ తప్పుతుందన్న మాట.

స్ప్రేయర్లు, డస్టర్ల కొనుగోలు నిమిత్తం కూడా తక్కావీ అప్పులు యివ్వబడతాయి. పురోగాములైన రైతులు యీ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారు.

కార్య ప్రణాళిక

ప్రతి జిల్లాలోను జరుపవలసిన విస్తరణ కార్యక్రమం కార్య ప్రణాళికను ప్రతి సంవత్సరం బాగా ముందుగానే వ్యవసాయ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్లు తయారు చేస్తారు. ఇందు నిమిత్తం ప్రతి జిల్లాలోను కలయికతో విస్తరణ సిబ్బందితోను సమావేశాలు జరపబడతాయి. ప్రతి జిల్లాలోను అమలు పరచబడే వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు సాధించవలసిన నిర్దిష్టమైన లక్ష్యాలు నిర్ణయించబడతాయి. ఇలా తయారైన యీ కార్య ప్రణాళిక ప్రకారం

పని జరుగుతున్నదో లేదో తెలుసుకొనుటకై ప్రతి జిల్లాలోను మూడు నెలల కొకసారి సమావేశాలు జరుపబడతాయి. అప్పుడు జరిగిన అభివృద్ధి క్రమ పద్ధతిలో సమీక్షించ బడుతుంది. లోపాలు సరి దిద్దుట కవసరమైన చర్య తీసుకొన బడుతుంది. నిర్ణీతమైన లక్ష్యాలను సాధించుటకు మార్గం సూచించబడుతుంది. ఈ సమావేశాల పద్ధతి వల్ల వ్యవసాయ విస్తరణ కార్యక్రమం జరుపు సమగ్రంగా అమలు జరుగుతున్నది.

ఏజన్సీల అభివృద్ధి

ఆంధ్రలో యేజన్సీ ప్రాంతాలు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో మాత్రమే వున్నాయి. వీటిలో చాల భాగం కొండమయమై, అడవులతో నిండి వుంటుంది. ఏజన్సీ ప్రజలు చాల పేదవారు. వారి వ్యవసాయ, జీవన ప్రమాణాలు శోచనీయమైనవి. గిరిజనులు ముఖ్యంగా శాశ్వతసాగుకి తగినంత మైదాను భూమి లేని మెట్ట ప్రాంతాలలో నివసించే వారు 'పోడు' వ్యవసాయం చేస్తారు. వారు పూర్వకాలపు వ్యవసాయ పద్ధతుల్నే అవలంబిస్తారు. పంటల వుత్పత్తీ తక్కువే. కాబట్టి అక్కడ వ్యవసాయాభివృద్ధికి యెంతైన అవకాశం వుంది.

గిరిజనులు వ్యవసాయాన్ని ఒక చోటి నుంచి మరొక చోటికి తిప్పకుండా చేయవలసి వున్నది. అక్కడ సాధించవలసిన ముఖ్యమైన అభివృద్ధులలో యిది ఒకటి. ఆపైన వారు ఆధునిక వ్యవసాయ పద్ధతుల నవలంబించేట్టు చేయవలసి వున్నది. ఈ ఆశయ సిద్ధికై సమష్టి మద్రాసు రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట, గుమ్మ లక్ష్మీపురం యేజన్సీ ప్రాంతాలలో సాలీనా రూ. 20,000/- ఖర్చుపై ఒక అభివృద్ధి పథకాన్ని ఆరంభించింది. ఆధునిక వ్యవసాయ పద్ధతులలో గిరిజనులకు సలహా యివ్వడానికి అవసరమైన ఫీల్డు సిబ్బందితో రెండు వ్యవసాయ డిపోలు తెరువ బడ్డాయి. ఇక్కడ మిరపాయింపు ధరలకు వుత్తమ విత్తనాలు, యెరువులు మున్నగునవి కూడా అమ్మబడినవి. తొలి ప్రణాళిక కాలంలో, ప్రభుత్వ వ్యవసాయశాఖ సాధించిన వుత్తమ రకాల పంట క్రింది కి 5,000 యెకరాలు తేబడినవి.

ఏజన్సీ ప్రాంతాలలో భూమిస్వభావం, శీతోష్ణస్థితి, వర్షపాతం, మొక్కల పెరుగుదల కవసరమైన యితర అంశాల విషయంలో ఒక చోటికి మరొక చోటికి చాలా వ్యత్యాస ముంటుంది. కాబట్టి అక్కడ కాయధాన్యాలు, పప్పుదినుసులు, నూనెగింజలు మున్నగు చాల రకాల పంటల్ని పండించవచ్చు. ఫలోత్పత్తి అభివృద్ధికి కూడా అక్కడ గొప్ప అవకాశాలున్నవి. ఈ ఆశయ సిద్ధికై ప్రదర్శన సదుపాయాలుగల పరిశోధన క్షేత్రం ఒకటి రంపచోడవరంలో, 1955 మార్చిలో యేర్పాటు చేయబడింది. ఈ క్షేత్రం నారింజ, మామిడి, పనస, అనాస, జామ మున్నగు ఫలాల అభివృద్ధికి కృషి చేస్తుంది. ఆ ప్రదేశంలో కొత్తరకాల సబ్-ట్రాపికల్ ఫలాలు, సుగంధ ద్రవ్యాలు మున్నగునవి ఫలిస్తాయేమో కూడా ప్రయత్నించి చూడబడుతుంది.

తొలి ప్రణాళిక కాలంలో శరభన్నపాలెం వ్యవసాయ సంఘం సభ్యులకు చెందిన 250 యెకరాల భూమి బాగుకై 1954-55 లో ఒక పథకం మంజూరు చేయబడింది. ఇంత వరకూ మొత్తము 144 యెకరాలు బాగుచేయబడ్డాయి. ఆ ప్రదేశం సర్వే, మిగిలిన బాగుపని జరుగుతున్నాయి.

ఈ సందర్భంలో మరొకపథకం కూడా యిప్పుడు అమలు జరుగుతున్నది. దానిక్రింద భూములు గల గిరిజనులకి ఆధునిక వ్యవసాయ పద్ధతులలో శిక్షణ యివ్వబడుతుంది. ఏజన్సీ ప్రాంతాలలో మేస్త్రీలుగా నియమితులు కావడానికి తగిన శిక్షణ గిరిజనులకు యివ్వబడుతుంది. ప్రతి సంవత్సరం పైతరగతులలో ప్రతి ఒక్క దానిలోను 30 మంది అభ్యర్థులకి శిక్షణ యిచ్చుటకు నిర్ణయమైంది. ఏజన్సీ ప్రజలకి ఆధునిక వ్యవసాయ పద్ధతుల్ని గురించి యేజన్సీ అభ్యర్థుల

చేతనే బాగా చెప్పించుటకై యీ శిక్షణ కార్యక్రమం చేపట్టబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో వివిధ పథకాల క్రింద మొత్తం రూ. 7.65 లక్షలు ఖర్చు చేయాలని సంకల్పం. అమలుపరచ సంకల్పించిన పథకాల వివరాలు దిగువ యివ్వబడినవి.

(1) ప్రత్యేక జిల్లా వ్యవసాయాధికారి

ఏజన్సీ ప్రజలు బాగా వెనుక బడివుండి, పూర్వ కాలపు వ్యవసాయ పద్ధతుల్ని అవలంబిస్తున్నారు. వారు మామూలుగ చేసే 'పోడు' వ్యవసాయాన్ని మాన్పించుటకు తీవ్ర ప్రచారం అవసరం. నిరంతర ప్రచారం, ప్రదర్శనలద్వారా వారిని ప్రబోధించాలి. ప్రస్తుతం ఏజన్సీ ప్రాంతాలలో 13 మంది వ్యవసాయ డిమానుస్ట్రేటర్లు పనిచేస్తున్నారు. నాలుగు యేజన్సీ జిల్లాల సరిహద్దు ప్రాంతాలలో మరి 8 మందిని, ద్వితీయప్రణాళిక 3వ సంవత్సరంలో, నియమించాలని సంకల్పించబడింది. ఏజన్సీ ప్రాంతాలలోని వ్యవసాయ డిమానుస్ట్రేటర్ల పనిని ప్రస్తుతం ఆయా జిల్లాల వ్యవసాయాధికార్లు అజమాయిషీ చేస్తున్నారు. వారికి మైదానాలలోని పని భారం అధికంగా వున్నందున, ఏజన్సీ ప్రాంతాలలో పర్యటించి, అక్కడి పనిని సరిగా అజమాయిషీ చేయడం కుదరడం లేదు. కాబట్టి యిందు నిమిత్తం ఒక ప్రత్యేక జిల్లా వ్యవసాయాధికారి తగిన సిబ్బందితో, నియమితులైనారు. ఆయన ముఖ్య కార్యాలయం కాకినాడలో యేర్పాటుచేయబడింది.

(2) గిరిజనుల శిక్షణ

స్థానికంగా వుత్పత్తి అయిన విత్తనాలు, మొక్కలు మున్నగువాటిని గిరిజనులలో ఎక్కువ మందికి పంపిణీ చేయడానికై ముఖ్యమైన ప్రదేశాలలో పైలట్ ఫారమ్‌ల ఆరంభం ఏజన్సీ అభివృద్ధి దశ వర్ష ప్రణాళికలో సూచించబడింది. ప్రదర్శనకి, ఆ ప్రదేశానికి తగిన విత్తనాల వుత్పత్తికి యీ ఫారమ్‌లు వుద్దేశించబడినవి. వివిధ పరిశోధనా కేంద్రాలలో సాధించబడిన వేర్వేరు రకాలు, స్ట్రెయినులు ఫలిస్తాయేమో కూడా యిక్కడ ప్రయత్నించి చూడబడుతుంది. గిరిజనుల సరఫరాకై కూరగాయల విత్తనాలు, పళ్ళ మొక్కల అంట్లు కూడా యిక్కడతయారు చేయబడతవి. ద్వితీయ ప్రణాళిక కాలంలో యీ పైలట్ ఫారమ్‌లను దిగువ ప్రదేశాలలో యేర్పాటు చేయాలని సంకల్పం.

1. బుట్టాయగూడెం ... ప. గోదావరి జిల్లా
2. [illegible] ... [illegible] జిల్లా
3. శితంపేట ... శ్రీకాకుళం జిల్లా

ప్రతి క్షేత్రానికి ప్రభుత్వ పోరంబోకు భూమి నుంచి 20 యెకరాలు తీసుకొనబడి, సాగులాయకైన భూమిగా మార్చబడుతుంది.

(3) ప్రదర్శన యూనిట్లు

ఆధునిక వ్యవసాయ పద్ధతుల్ని గురించి గిరిజనులకి తెలియపరచుటకు తీవ్ర ప్రచారం, వ్యవసాయశాఖ వివిధ కార్యక్రమాల ప్రత్యక్ష ప్రదర్శన అవసరం. ఇందుకు యింకెక్కువ ప్రదర్శన యూనిట్లు అవసరం. కాబట్టి ద్వితీయ ప్రణాళిక మూడవ సంవత్సరంలో మరి 8 మంది వ్యవసాయ డిమానుస్ట్రేటర్లను, తగిన సిబ్బందితో, నియమించాలని సంకల్పించబడింది.

ఇవిగాక, అరకులో ఒక వ్యవసాయ పరిశోధన కేంద్రం పని చేస్తున్నది. ప్రభుత్వ రెవిన్యూ శాఖ అధ్వర్యంలో వున్న యీ కేంద్రం, సాంకేతిక విషయాలలో ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారానికి లోబడి పని చేస్తుంది. ఇది స్థానిక గిరిజనులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల నవలంబించడానికి తోడ్పడుతుంది. ఏజన్సీ ప్రాంతాలకి మిక్కిలి అనువైన పళ్ల రకాల్ని తెలుసుకొనడం, వుత్తమ విత్తనాల వుత్పత్తి మున్నగునవి యీ కేంద్రం చేసే ముఖ్యమైన పనులు. ఇక్కడ గణించిన అనుభవంతో అరకులోయ ఫారానికి ప్రక్క గ్రామాలలో వ్యవసాయ విస్తరణ కార్యక్రమం చేపట్ట బడుతుంది. 1–4–56 న అరకు లోయలో ఒక జాతీయ వికాస సేవా కేంద్రం ప్రారంభించబడింది. అరకు, హుకుంపేటలలో బహుళార్థ సాధక ప్రాజెక్టులు పని ప్రారంభించాయి.

చర్చాగోష్ఠి :

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికై ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఒక సమగ్రమైన కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమం ముఖ్యాంశాలను ప్రతిబింబించే చర్చాగోష్ఠి ఒకటి యిటీవల ఆలిండియా రేడియో హైదరాబాదు కేంద్రంనుంచి ప్రసారమైంది. ఈ గోష్ఠిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ డాయిరెక్టరు డా. ఆర్. వి. రావు, హైదరాబాదు ఖాదీ సమితి కార్యదర్శి శ్రీ వి. కె. నాయక్, "హిందూ" పత్రిక విలేఖరి శ్రీ వామనరావుగారలు పాల్గొన్నారు. వారి చర్చల సారంయిది ;

శ్రీ నాయక్ : ఇప్పుడు మనం పరిశ్రమల కత్యంత ప్రాధాన్యతనిస్తున్న ద్వితీయ పంచ వర్ష ప్రణాళిక ద్వితీయ సంవత్సరంలో వున్నాం. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి గల అవకాశాలను గురించి మీరు, పరిశ్రమల శాఖజాయింటు డైరెక్టరుగా తీవ్రంగా యోచించి వుంటారు. ఆవిషయాలను నాకు తెలియ జేస్తారా?

డా. ఆర్. వి. రావు: మీరు అతి ముఖ్యమైన యీ ప్రశ్న అడిగినందుకు నాకు సంతోషంగా వుందండి నాయక్ గారూ. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి అంతర్భూతమైనశక్తి చాలావున్నది. ఆంధ్రప్రదేశ్ లో బొగ్గు, ముడియినుం, మాంగనీసు, సున్నపురాయి, కొన్ని రకాల బంకమట్టి, ఆస్బెస్టాస్, అభ్రకం, జిప్సం, రాగి, నాణ్యమైన యిసుక, శిలాస్ఫటికాల వంటి ఖనిజాలు పుష్కలంగా వున్నవి. ఇవి యిప్పుడు పెక్కు భారీ పరిశ్రమలకు ముడి పదార్థాలుగా వుపయోగిస్తున్నవి. ఈ భారీ పరిశ్రమలలో ఇనుం (పిగ్ ఐరన్), ప్లాస్టిక్సు, పింగాణీ సరుకులు, సిమెంటు తయారీ, తదితర పరిశ్రమలు చేరి వున్నవి. మనకి వ్యవసాయ, అటవీ సంపదల అభివృద్ధికి కూడా చాలా అవకాశాలున్నవి. వీటికితోడు, అదృష్ట వశాత్తూ థెర్మల్ విద్యుచ్ఛక్తిని, జల విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేసుకునే అవకాశాలు కూడా వున్నవి. ఇప్పటికే ఆంధ్ర ప్రాంతంలో 1,44,100 కి. వా., తెలంగాణా ప్రాంతంలో 78,775 కి. వా. విద్యుచ్ఛక్తి వుత్పత్తి అవుతున్నది. వివిధ నదీలోయ ప్రాజెక్టుల వల్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి బాగా హెచ్చుతుంది. ఈ ప్రాజెక్టులు భారీ పరిశ్రమల స్థాపనకు యింకా అవకాశం కల్పిస్తవి కూడా. మనకి సుదీర్ఘమైన తీర ప్రదేశం, ఓడరేవులు, వలలా అల్లుకొని వున్న నదులు కూడా వున్నవి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సహాయ సంస్థ పరిశ్రమలకు పెట్టు బడి సంస్థగా కూడా పని చేస్తున్నది. అన్నటికి మించి, మన రాష్ట్రంలో శీఘ్రంగా పరిశ్రమలను అభివృద్ధి పరచుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా మిక్కిలి శ్రద్ధ వైగొంటున్నవి.

కాగితం

శ్రీ వామనరావు: ఆంధ్రప్రదేశ్‌లో కాగితం పరిశ్రమ అభివృద్ధికి గల అవకాశాలేమిటి? 'బెగ్గసీ' నుంచి న్యూస్-ప్రింటు తయారీని గురించి చాలా విన్నాం. ఈ విషయంలో మీరు తాజా సమాచారాన్ని యివ్వగలరా?

డా. ఆర్. వి. రావు: ఆంధ్రప్రదేశ్‌లో కాగితం పరిశ్రమ అభివృద్ధికి చాలా చక్కని

అవకాశాలున్నవి, వామనరావు గారూ మన అరణ్య ప్రాంతాలలో వెదుళ్లు పుష్కలంగా వున్నందున, రాజమండ్రీలోని ఆంధ్ర పేపర్ మిల్లుల విస్తరణకి మేమప్పుడే యేర్పాటు చేశాం. దీని ప్రకారం రోజుకు మరి 50 టన్నుల కాగితం అదనంగా వుత్పత్తి అవుతుంది. ఇందుకు రూ 242 లక్షలు వ్యయమవుతవి. సిర్పూరు పేపర్ మిల్లులు యిప్పటికే రోజుకి 50 టన్నుల కాగితాన్ని తయారు చేస్తున్నవి. ద్వితీయ పంచ వర్ష ప్రణాళికలో యీ వుత్పత్తిని రెట్టింపు చేయగాలని నిర్ణయించ జరుగుతున్నది. అపైన. భారతదేశంలో తొలి కొత్త బోధన్‌లో 'శక్తి' మంచి న్యూస్ ప్రింటు తయారు చేసే ఫ్యాక్టరీ నొకదాన్ని రూ 5-6 కోట్ల వ్యయంపై నెలకొల్పాలని సంకల్పించ బడింది. అలాగే చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో కాగితం అట్టలు తయారు చేయ బడతవి. ఇక్కడ యిందు కవసరమైన ముడిపదార్థాలు పుష్కలంగా వున్నవి. మరో విశేషం. మనకు పుష్కలంగా దొరికే వెదుళ్లను, ఆంధ్రప్రాంతంలో మరొక రేయన్ ఫ్యాక్టరీ స్థాపనకు వుపయోగించుకోవచ్చు. ఇది సిర్‌సిల్కు ఫ్యాక్టరీకి తోడుగా వుంటుంది. సిర్‌సిల్కు ఫ్యాక్టరీ సెల్యులోజ్ ఆసిటేట్ పద్ధతిలో ఆసిటేట్ రేయన్‌ని తయారు చేస్తున్నది. ఇది భారత దేశానికి మార్గదర్శకమైన కృషి.

శ్రీ నాయక్: మన రాష్ట్రంలో రసాయన యెరువుల ఫ్యాక్టరీ స్థాపన నుద్దేశిస్తున్న పథకమేమైనా వుందాండీ?

డా. రావు: ఉందండీ. రసాయన యెరువుల వినియోగం, వుత్పత్తుల దృష్ట్యా, నత్రజని యెరువుల ఫ్యాక్టరీ స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శ ప్రాయమైన ప్రదేశం. ఆ యెరువుల తయారీ కవసరమైన ముడి పదార్థాలు యిక్కడికి చాల సమీపంలో లభ్యమవుతవి.

బొగ్గు గనులు

శ్రీ వామనరావు: ఆంధ్రప్రదేశ్‌లో వున్న గనులనుంచి బొగ్గును త్రవ్వడానికేమైనా అవకాశాలున్నాయండీ?

డా. రావు: గోదావరి నదీలోయలో సింగరేణి, బెల్లంపల్లిలు, తదితర ప్రదేశాలలో విస్తారమైన బొగ్గు గనులున్నవి. సింగరేణి బొగ్గు గనుల లిమిటెడ్ వారు బొగ్గు త్రవ్వకానికి పూనుకుని, కాగా పని చేస్తున్నారు. ప్రస్తుతం సాలీనా 20 లక్షల టన్నుల బొగ్గు త్రవ్వబడుతున్నది. దీనిని 30 లక్షల టన్నులకు హెచ్చించుటకు వారి విస్తరణ కార్యక్రమంలో వసతి వున్నది. ఇందుకు మొత్తం రూ. 9 కోట్లు వ్యయమవుతవి.

తక్కువగ్రేడ్ బొగ్గు నాణ్యాన్ని హెచ్చించుటకై తక్కువ వుష్ణోగ్రత వద్ద పనిచేసే కార్బొనైజేషన్ ప్లాంటు నొకదానిని స్థాపించాలని కూడా సంకల్పించబడింది. ఇలా తయారైన బొగ్గు దిమ్మలు గృహ వాడకానికే కాక చిన్న రకం ఫౌండ్రీలకు (లోహాల్ని కరిగించి, పోతపోసే కర్మాగారాలు) సైతం వుపకరిస్తవి. కార్బొనైజుడ్ బొగ్గు యినుం (పిగ్ ఐరన్) తయారీకి కూడా వుపకరిస్తుంది

శ్రీ నాయక్: పిగ్ ఐరన్ తయారీకోండీ ?

డా. రావు: అందుకూ ఉన్నాయండీ. ఇంత వరకూ చేరిన సమాచారం ప్రకారం ముడి యినుం, మాంగనీసు, డోలొమైటు మున్నగునవి లభిస్తవి కనుక లోహాప్తు పద్ధతిని, నాన్ కోకింగు బొగ్గును వుపయోగించుకునే చిన్న రకం పిగ్ ఐరన్ (తయారీ) యంత్రాలను నెలకొల్పవచ్చు. అయితే యీ విషయం యింకా పరిశీలించబడుతున్నది.

శ్రీ వామనరావు: ఆంధ్రప్రదేశ్‌లో మరికొన్ని సిమెంటు ఫ్యాక్టరీల స్థాపనకు అవకాశ ముందంటారా ?

డా. రావు : వుందండి. పరిసరాలలో మంచి రకం సున్నపురాయి, బొగ్గు లభిస్తవి కనుక మనం మరికొన్ని సిమెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పుకో వచ్చు. ప్రస్తుతం విజయవాడ, మంగళగిరులలో రెండు ఫ్యాక్టరీలున్నవి. మరి 7 నిర్మాణ దశలో వున్నవి.

పింగాణీ పరిశ్రమ

శ్రీ నాయక్ : పింగాణీ పరిశ్రమ అభివృద్ధి కోండి ?

డా. రావు : అందుకూ వుందండి. కుండలు, బొమ్మలు, పింగాణీ సామాను మున్నగువాటి తయారీకి పనికివచ్చే మట్టి రాష్ట్రంలో ఎక్కు చోట్ల సమృద్ధిగా వున్నది. దీనిని సాధ్యమైనంత యెక్కువగా వుపయోగించుకోవాలి. గూడూరు లోని ప్రభుత్వ పింగాణీ ఫ్యాక్టరీలో ప్రస్తుతం యెక్కువగా వాడకమవుతున్న పింగాణీ పాత్రి సామాను, శానిటరీ సామాన్లు మాత్రమే తయా రవుతున్నవి. టన్నెల్ కిల్న్ స్థాపనతో హై, లో టెన్షన్ ఎలెక్ట్రికల్ ఇన్సులేటర్ల వుత్పత్తి ఆరంభమవుతుంది. ఆ ఫ్యాక్టరీలో ప్రస్తుతం తయారయే సరుకుల వుత్పత్తికూడా హెచ్చు తుంది. చిన్నరకం పరిశ్రమల విషయంలో రాజ మండ్రీలో ఒక రాతి గొట్టాల ఫ్యాక్టరీ నెలకొల్ప బడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో కుంభకార పరిశ్రమ, పింగాణీ పరిశ్రమలలో శిక్షణ-వుత్పత్తి కేంద్రాలు కూడా యేర్పాటు చేయ బడతవి.

శ్రీ వామనరావు : పంచదార పరిశ్రమమాట యేమిటండి మరి ?

డా. రావు : బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆసియాలోని మిక్కిలి పెద్ద పంచదార ఫ్యాక్టరీలలో ఒకటి. ఇది రోజుకి 3,750 టన్నుల చెఱకును ఆడగలదు. ఇదిగాక ఆంధ్ర ప్రాంతంలో మరి 9 పంచదార ఫ్యాక్టరీలు పని చేస్తున్నవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 6 సహకార పంచదార ఫ్యాక్టరీలను నెలకొల్పా లని కూడా సంకల్పించబడింది.

శ్రీ నాయక్ : మన రాష్ట్రంలో పొగాకు వుత్పత్తి అవుతున్నదాండి ?

డా. రావు : ఆఁ. ప్రస్తుతం హైదరాబాదులో 4 సిగరెట్టు ఫ్యాక్టరీలున్నవి. అవి యించుమించు 48,000 లక్షల చౌకరకం సిగరెట్లను తయారు చేస్తవి. ఈ ఫ్యాక్టరీలు పొగాకును ఆంధ్ర ప్రాంతం నుంచి తెప్పించుకుంటవి.

శ్రీ వామనరావు : మరి, ప్రత్తి, జనపనార కూడా అటువంటి వ్యవసాయ వస్తువులే కదా. అవి యెలా వుపయోగించబడుతున్న వంటారు ?

డా. రావు : అదీ చెబుతాను. ఆంధ్రప్రదేశ్‌లో 14 బట్టల మిల్లులున్నవి. వాటిలో 3 తెలం గాణాలో వున్నవి. వాటిలో పనిచేసే మొత్తం కదుళ్ల సంఖ్య యించుమించు 2,16,882. మగ్గాల సంఖ్య 1,793. ఇవి గాక 12,000 కదుళ్లతో పని చేయు మరొక బట్టల మిల్లు నిర్మితమవుతున్నది. కొంతకాలం క్రితం మూసివేయబడిన హైదరా బాదు నూలు, నేతమిల్లు మళ్లీ సహకార నూలు మిల్లుగా పని ప్రారంభిస్తుందని భావించబడు తున్నది. చీరాలలో మరొక సహకార నూలు మిల్లు నెలకొల్పబడుతున్నది.

జనపనార విషయంలో, నెల్లిమర్ల, చిట్టివలస (విశాఖపట్నం జిల్లా), ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా), గుంటూరులలో మొత్తం నాలుగు జనప నార మిల్లులున్నవి.

శ్రీ నాయక్ : రాష్ట్రంలో మరికొన్ని ముఖ్య పరిశ్రమల స్థాపనకేమైనా అవకాశాలున్నా యాండి ?

డా. రావు : ఎందుకు లేవండి ? ప్రాగాటూల్సు కార్పొరేషన్‌కి పెద్ద మెకానికల్ వర్కుషాపు వున్నది. ఆధునిక యంత్ర సామగ్రితో పనిచేసే

ఆ వర్కు-షాపు కొలత, మార్కింగు సాధనాలను, వివిధ మెషిన్, చేతి పరికరాలతో సహా, తయారు చేస్తున్నది. రెఫ్రిజి రేటర్లు, బస్సు ప్రధాన భాగాలు, రైల్వే వాగన్లు మున్నగువాటి తయారీకై ఆల్విన్ వర్కు్సకి కూడా ఒక విస్తరణ కార్యక్రమమున్నది. ఇంజన్లు మున్నగువాటిని, విశాఖపట్నం లోని హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో నౌకల నిర్మాణాని కవసరమైన వివిధ విడి భాగాలు మున్నగు వాటిని తయారుచేయుటకై యించుమించు రూ. 4 కోట్ల వ్యయంపై ఒక ఫ్యాక్టరీని నెలకొల్పాలని సంకల్పించబడింది.

శ్రీ వామనరావు : మధ్యలో అడ్డు వస్తున్నందుకు క్షమించాలండీ. తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో పరిశ్రమల అభివృద్ధికి తీసుకున్న చర్యలేమిటో తెలియజేస్తారా ?

డా. రావు : ఆంధ్ర రాష్ట్రం 1.10.53న యేర్పడింది. ఆంధ్రపారిశ్రామికంగా యెక్కువ అభివృద్ధ చెందలేదు. కాబట్టి తొలి ప్రణాళిక కాలంలో వ్యవసాయానికి అధికతను ప్రాధాన్యత ఇవ్వబడింది. అయితే వ్యవసాయంలో యెక్కువ వున్నవారిని క్రమేణా పరిశ్రమలలోనికి, ఉద్యోగాలలోనికి పంపించివేయనట్లయితే ఒక హద్దును మించి వ్యవసాయం అభివృద్ధి చెందలేదు. కార్మికులు వ్యవసాయంలో కంటె పరిశ్రమలలో యెక్కువ సాధిస్తారనే విషయాన్ని పరిగణించుకుని కూడా పరిశ్రమల్ని శీఘ్రంగా అభివృద్ధి చేయవలసి వున్నది. ప్రభుత్వ విభాగంలో భారీ పరిశ్రమల అభివృద్ధికై, అంకురార్పణ జరిగింది.

తెలంగాణా ప్రాంతంలో తొలి ప్రణాళిక కాలంలో, సిర్పూరు కాగితం మిల్లులు లిమిటెడ్, సిర్ సిల్కు లిమిటెడ్, సింగరేణి బొగ్గుగనుల కంపెనీ లిమిటెడ్ లకు ఆర్థిక సహాయం చేయబడింది. శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనకుద్దేశించ బడిన కేంద్ర లేబొరేటరీల భవన నిర్మాణ కార్యక్రమానికై రూ 17.00 లక్షలు వెచ్చించ బడినవి.

శ్రీ నాయక్: ద్వితీయ పంచ వర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికై యెంత సొమ్ము కేటాయించ బడిందండీ?

డా. రావు: రూ 1,425.95 లక్షలు వీటిలో రూ 292.72 లక్షలు, భారీ పరిశ్రమల కుద్దేశించ బడినవి. ఇదికాక, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు కేంద్ర కేటాయింపుక్రింద మరి రూ 985 లక్షలు కేటాయించ బడినవి.

సకల్షాభివృద్ధి

శ్రీ వామనరావు: రావుగారూ, యిప్పుడు మాకు తెలియ చేసిన వివరాలను బట్టి, ప్రాంతీయమైన హెచ్చు తగ్గుల్ని నివారించాలని మీరు భావించడం లేదా?

డా. రావు: భావిస్తున్నాను వామనరావుగారూ. పరిశ్రమలు ఒక ప్రాంతంలో తక్కువగాను, మరొక ప్రాంతంలో యెక్కువగాను కాక అంతటా సమానంగా వుండేట్టు చూడటానికి, సమన్వయ పూర్వకమైన పారిశ్రామికాభివృద్ధిని సాధించటానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విభాగంలో కొన్ని పరిశ్రమల్ని నెల కొల్పడం అవసరం. ఉదాహరణకి రసాయన యెరువుల ఫ్యాక్టరీ, లో టెంపరేచర్ కార్బొనైజేషన్ ప్లాంటు, డీసిల్ ఇంజన్ ఫ్యాక్టరీ, స్ట్రక్చరల్ వర్కు-షాపు, సోడా యాష్ ప్లాంటు, చిన్న రకం వుక్కు ప్లాంటు మున్నగునవి.

శ్రీ వామనరావు: కుటీర, లఘు పరిశ్రమల్ని గురించి కూడా యేమైనా కొంచెం చెబుతారా?

డా. రావు: తప్పకుండాను. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో కుటీర, లఘు పరిశ్రమలకు విస్పష్టమైన పాత్రవున్నది. అవి చాల మందికి పూర్తికాలం పనిని, సగం కాలం పనిని కల్పిస్తవి. వాటివల్ల చిన్న యెత్తు వస్తుసంపద, పెట్టుబడి, పనికౌశలం వుపయోగానికి వస్తున్నవి. ద్వితీయ పంచవర్ష

ప్రణాళికలో యీ విభాగం అభివృద్ధికై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వివిధ చర్యల్ని గైకొన్నది. రాష్ట్రంలో పరిశ్రమల శీఘ్రాభివృద్ధికి చక్కని అవకాశాలున్నవి. ఈ సందర్భంలో ఫలితాలు, ప్రభుత్వ, ప్రైవేటు విభాగాలలో జరిగే యేకీకృతమైన కృషిపై ఆధార పడి వుంటవి.

ఏమండీ, మీరు రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాల్ని అర్థం చేసుకున్నందుకు చాలా సంతోషంగావుంది. ప్రకృతి మాత ఆంధ్రప్రదేశ్ కి పుష్కలమైన వస్తు సంపదను ప్రసాదించింది. దానిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత మన మీదవుంది. అర్థ, అంగ బలాలను, యంత్ర సామగ్రిని సమీకరించి, అవసరమైతే పెట్టుబడి, యంత్ర సామగ్రి, సాంకేతిక విషయపరిజ్ఞానాల సేకరణలో విదేశ సహాయాన్ని కూడా తీసుకుని పారిశ్రామిక రంగానికి నాయకత్వం వహించే ఒక తరగతి పారిశ్రామికులు మన రాష్ట్రంలో తయారు కావలసి వుంది. మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి పారిశ్రామికీకరణ యొక్కటే [illegible] ఆర్థిక వ్యవస్థకే విధ్యానికి కూడా మార్గ మేర్పడు తుంది.

[ఆలిండియా రేడియో సౌజన్యంతో]



ప్రశ్నోత్తరావళి

ప్రశ్న (11): ఆంధ్రప్రదేశ్‌లో బహుళార్థ సాధక పాఠశాలలు యెన్ని వున్నవి?

జవాబు: 37,479.

ప్రశ్న (12): జరిగే సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యపై యెంత సొమ్ము ఖర్చు చేయబడుతుంది?

జవాబు: బడ్జెట్టులో రూ. 11,68,98,000 కేటాయించబడినవి.

ప్రశ్న (13): కర్నూలులోని ప్రభుత్వ స్త్రీల కళాశాల యెప్పటినుంచి పని ప్రారంభిస్తుంది?

జవాబు: 1958-59 విద్యా సంవత్సరం నుంచి.

ప్రశ్న (14): తాజా అంచనా ప్రకారం మన దేశం జనసంఖ్య యెంత? (1951 జనాభా లెఖ్కలు కావని గమనించ ప్రార్థన). భారతదేశంలో సరిగ్గా యెన్ని గ్రామాలున్నాయి?

జవాబు: లభ్యమయే తాజా అంచనా అల్లా 1955 అంచనాయే. దాని ప్రకారం జనసంఖ్య యించుమించు 3820 లక్షలు. భారతదేశంలో 5,58,089 గ్రామాలున్నవి.

ప్రశ్న (15): మన దేశంలో తలసరి సగటు రాబడి అంచనా యెంత?

జవాబు: 1952-58 అంచనా ప్రకారం రూ. 267.

ప్రశ్న (16): బోధన్‌లోని పంచదార ఫ్యాక్టరీకి వున్న వ్యవసాయ భూమి యెంత? అక్కడ సగటు యెకరా వుత్పత్తి యెంత?

జవాబు: 15,997 యెకరాలు. సగటు యెకరా వుత్పత్తి 48 టన్నులు.

ప్రశ్న (17): మెట్రిక్ సిస్టంలో యెకరం దేనికి సమానం?

జవాబు: ఒక యెకరం 4046.856 చదరపు మీటర్లు లేక 0.404 హెక్టర్లుకి సమానం.

ప్రశ్న (18): ఆంధ్రప్రదేశ్‌లో యిప్పుడు వ్యవసాయ పరిశోధన కేంద్రాలు యెన్ని వున్నవి?

జవాబు: మొత్తం 34 పరిశోధన కేంద్రాలు పని చేస్తున్నవి.

ప్రశ్న (19): భారతీయ రైలుమార్గాలపై యెంత సొమ్ము పెట్టుబడి పెట్టబడింది? వాటి ద్వారా యెంత సామాను రవాణా అవుతున్నది? ఎందరు ప్రయాణీకులు రాకపోకలు జరుపుతున్నారు? మొత్తం వాటి నిడివి యెంత?

జవాబు: మొత్తం పెట్టుబడి రూ. 1,00,000 లక్షలకు మించుతుంది. దేశంలో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లే సామానులో 80 శాతం రవాణా, ప్రయాణీకులలో 70 శాతం ప్రయాణాలు రైళ్ల ద్వారా జరుగుతున్నవి. 1956 మార్చి 31 వ. తేదీనాటికి వున్న రైలుమార్గాల నిడివి 34,705 మైళ్లు.

మెదక్

మెదక్ జిల్లాకు [illegible] [illegible], [illegible] [illegible], [illegible] పడమరాన [illegible] [illegible], [illegible] ముఖ్యమైనవి.



శ్రీ కృష్ణమాచారి, శా. స. (సంగారెడ్డి)

పశ్చిమాన మైసూరు రాష్ట్ర భూభాగం (బీదర్ జిల్లా) వున్నవి. దీని విస్తీర్ణం 3,851 చ. మైళ్ళు. జనసంఖ్య 10,93,985. భాషలు: తెలుగు, ఉర్దూ, కన్నడం.

[illegible] సంవత్సరంలో [illegible] భాగం చక్కగా, ఆహ్లాదకరంగా వుంటుంది. ఇక్కడ భూమి స్థూలంగా మూడు రకాలుగా విభజింపబడింది. 1. ఇసుక బరక మట్టినేలలు 2. ముదురు ఎరుపుతో కూడిన బూడిద వర్ణం నేలలు 3. నల్ల రేగడ భూములు.

వర్షపాతం




శ్రీ [illegible] రావు, శా. స. (సిద్దిపేట)

వర్షాలు ఎక్కువగా జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురుస్తవి. సగటు వర్షపాతం 36-45 అంగుళాల మధ్య వుంటుంది. వర్షాలు జిల్లా అంతటా [illegible] కురియును.

వ్యవసాయం

బియ్యం, జొన్న, మొక్కజొన్న, సాములు, రాగులు యీ జిల్లా ప్రధాన పంటలుగా వున్నవి.

జనాభా




శ్రీ ఆర్. నరసింహారెడ్డి శా. స. (గజ్వేల్)

జనసంఖ్యలో యించుమించు [illegible]% వ్యవసాయం పై ఆధారపడి వున్నది. ఇందులో పని చేసేవారు దాదాపు 50%. సేవ పని వారు మొత్తం జనాభాలో 5% వుండగా పరిశ్రమలు, వాణిజ్యంలో వున్న వారు యించుమించు 10% వుంటారు. ఇక్కడ కొన్ని కుటీర పరిశ్రమలు వున్నవి. [illegible] గ్రామాలలో కంబళ్ళు నేయబడుతవి. సిద్దిపేట, సంగారెడ్డి పట్టణాలు సిల్కు బట్టలకి ప్రసిద్ధి. [illegible] శాలలో చర్మకార పరిశ్రమ కూడా వున్నది.


రాకపోకల సౌకర్యాలు

ఈ జిల్లాగుండా మూడు [illegible] రహదార్లు పోతున్నవి. 1. హైదరాబాదు-షోలాపూరు రోడ్డు 2. హైదరాబాదు - నాగపూరు రోడ్డు 3. హైదరాబాదు - నాందేడు - అకోలా రోడ్డు. ఈ జిల్లా వివిధ భాగాలను కలిపే యితర రోడ్లు (14) వున్నవి. రైలు మార్గం నాలుగు తాలూకాల మీదుగా పోతున్నది.



శ్రీ [illegible] జంగారెడ్డి శా. స. ([illegible]రాబాదు)

MEDAK DISTRICT A.P.



1. సంగారెడ్డి, 2. జహీరాబాదు, 3. మెదక్, 4. గజ్వేల్.


పట్టణాల జనసంఖ్య

1. సంగారెడ్డి	...	8,084
2. అందోలు	...	9,458
3. నరసాపూర్	...	4,009
4. మెదక్	...	14,984
5. సిద్దిపేట	...	12,109
6. గజ్వేల్	...	4,[illegible]
7. జహీరాబాదు	...	11,891
8. నారాయణ ఖేడ్	...	5,590

సాగునీటి వనరులు

పెద్దరకం సాగునీటి వనర్లు యివి :

1. రాయనపల్లి ప్రాజెక్టు 2. ఘనపూరు ఆనకట్ట 3. గంగకట్వ ప్రాజెక్టు.




శ్రీ జి. వీరయ్య శా. స. (నరసాపూర్)

దర్శనీయమైన స్థలాలు

మెదక్: మెదక్‌లో ఒక ప్రసిద్ధమైన కోట, ఒక పెద్ద మెథాడిస్టు చర్చి వున్నవి. కాకతీయ వంశపు రాజులలో ఒకడైన ప్రతాప రుద్రుడు మెదక్ కోటను నిర్మించాడని చెబుతారు. చర్చి, యించుమించు 4,5 దశాబ్దాల క్రితం రెవరెండు ఛార్లెస్ పోసెట్ చే నిర్మించబడింది. ఇది భారతదేశంలో మిక్కిలి పెద్ద చర్చిలలో మూడవదిగా పరిగణించబడుతున్నది. దీని నిర్మాణ కౌశలం ప్రసిద్ధమైనది.

కొండాపురం

కొండాపురం సంగారెడ్డి తాలూకాలో ఒక చిన్న గ్రామం. ఇది హెడ్‌క్వార్టర్సుకి 5 మైళ్ల దూరంలో వున్నది. ఒకప్పుడిది సంస్కృతీ కేంద్రంగా ప్రాముఖ్యం కలిగి వుండేది. 13 వ. శతాబ్దంలో శాతవాహనుల పరిపాలనా కాలంలో యిది కళా సంస్కృతులకు ఆటపట్టుగా వర్ధిల్లేది. ఇటీవల ప్రభుత్వ పురావస్తు శాఖచే యీ గ్రామంలో త్రవ్వబడిన చరిత్రాత్మక వస్తు విశేషాలు యీ విషయాన్ని విదితం చేస్తున్నవి.



శ్రీ [illegible]

పార్లమెంటు సభ్యులు

1. శ్రీమతి సంగం లక్ష్మీబాయ్ : వికారాబాద్ హెచ్. పి. నియోజక వర్గంనుంచి, కాంగ్రెసు పక్షాన నిలచి, పోటీలేకుండా ఎన్నికైనారు. జన్మస్థలం సికిందరాబాదు. హైదరాబాదు ప్రభుత్వంలో విద్యాశాఖ వుపమంత్రిణిగా వుండేవారు. శ్రీమతి లక్ష్మీబాయ్ సంఘ సేవకురాలు. జిల్లాప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యురాలు.

2. శ్రీ పి. హనుమంతరావు : కాంగ్రెసు పక్షాన నిలచి, మెదక్ హెచ్. పి. నియోజక వర్గం నుంచి, ప్రతిపక్ష పి. డి. ఎఫ్. అభ్యర్థిని ఓడించి యెన్నికైనారు. వీరు హైకోర్టులో న్యాయవాదులు. హైదరాబాదు ప్రభుత్వంలో రెవిన్యూశాఖ వుప మంత్రిగా వుండేవారు. ఇప్పుడు జిల్లా ప్లానింగు, అభివృద్ధి సంఘంలో సభ్యులు.



శ్రీ బసవమానయ్య శా. స. (అందోలు)

శాసన సభ్యులు

1. శ్రీ బాగారెడ్డి: జహీరాబాదు నియోజక వర్గం నుంచి, కాంగ్రెసు పక్షాన నిలచి, స్వతంత్ర అభ్యర్థిని ఓడించి యెన్ని

కైనారు. వీరు [illegible] పట్టభద్రులు. [illegible] జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యులు.

2. శ్రీ [illegible]: [illegible] నియోజక వర్గంనుంచి, కాంగ్రెసు పక్షాన నిలిచి, స్వతంత్ర అభ్యర్థిని ఓడించి యెన్నికైనారు. వీరి స్వస్థలం [illegible]. 1952 నుంచి [illegible] వుంటున్నారు. వీరు జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ వుపాధ్యక్షులు, జిల్లా బోర్డు సభ్యులు అయివున్నారు.




శ్రీ అంతయ్య, శా. స.

3. శ్రీ [illegible]: అందోలు నియోజక వర్గంనుంచి, స్వతంత్ర అభ్యర్థిగా, కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి, యెన్నికైనారు. స్వస్థలం జోగిపేట. వీరు జోగిపేట పురపాలక సంఘం అధ్యక్షులు. జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యులు.

4. శ్రీ [illegible] కృష్ణమాచారి: [illegible] ద్విసభ్య నియోజకవర్గంలో సాధారణ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా, కాంగ్రెసు, తదితర స్వతంత్ర అభ్యర్థులను ఓడించి, యెన్నికైనారు. వీరు జిల్లా బోర్డు సభ్యులు. జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా.

5. శ్రీ డి. [illegible]: నరసాపూరు నియోజక వర్గంనుంచి, కాంగ్రెసు పక్షాన నిలిచి, పి.డి.ఎఫ్., స్వతంత్ర అభ్యర్థుల్ని ఓడించి, యెన్నికైనారు. వృత్తిలో వీరు వ్యవసాయదార్లు, ఆపైన నరసాపూరు పురపాలక సంఘం అధ్యక్షులు.



శ్రీ జె.బి. ముత్యాలు

జిల్లా కాంగ్రెసు [illegible] వుపాధ్యక్షులుగా ఎన్నికైనారు. వీరు జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా.

6. శ్రీ [illegible] వేశ్వరరావు: మెదక్ నియోజక వర్గంనుంచి, కాంగ్రెసు పక్షాన నిలిచి, పి.డి.ఎఫ్., స్వతంత్ర అభ్యర్థుల్ని ఓడించి యెన్నికైనారు. వీరు న్యాయవాదులు. 1951 లో జరిగిన సాధారణ యెన్నికలలో కాంగ్రెసు పక్షాన [illegible]

7. శ్రీ [illegible]. నరసింహారెడ్డి: గజ్వేల్ ద్విసభ్య నియోజక వర్గంనుంచి, కాంగ్రెసు పక్షాన నిలిచి, పి.డి.ఎఫ్., [illegible] స్వతంత్ర అభ్యర్థుల్ని ఓడించి యెన్నికైనారు. వీరు కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా వుండేవారు. ఇప్పుడు జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యులు.




శ్రీమతి [illegible] లక్ష్మీబాయి, ఎమ్. [illegible]

8. శ్రీ జె.బి. ముత్యాలరావు: గజ్వేల్ ద్విసభ్య నియోజక వర్గం రిజర్వుడు స్థానానికి కాంగ్రెసు పక్షాన నిలిచి, ప్రతిపక్షులు పి.డి.ఎఫ్. స్వతంత్ర అభ్యర్థుల్ని ఓడించి, యెన్నికైనారు. స్వస్థలం బొలారం. వీరు 1952 నుంచి శాసన సభ్యులుగా వుంటున్నారు. జిల్లా ప్లానింగు. అభివృద్ధి కమిటీలోకూడా వీరికి సభ్యత్వమున్నది.

9. శ్రీ అనంత రెడ్డి: దొమ్మాట నియోజక వర్గం నుంచి, పి. డి. ఎఫ్. పక్షాన నిలిచి, ప్రతిపక్షులు కాంగ్రెసు, స్వతంత్ర అభ్యర్థుల్ని ఓడించి, ఎన్నికైనారు. వీరి స్వస్థలం సిద్దిపేట. వీరు జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యులు.

10. శ్రీ పి. వి. రాజేశ్వర రావు: సిద్దిపేట నియోజక వర్గం నుంచి, కాంగ్రెసు పక్షాన నిలిచి,




మెదక్ చర్చి

ప. డి. ఎఫ్. అభ్యర్థిని ఓడించి, యెన్నికైనారు, స్వస్థలం సిద్దిపేట. వీరు న్యాయ శాస్త్ర పట్టభద్రులు. క్రిందటి సంవత్సరం జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా వున్న వీరు యీ సంవత్సరం కూడా అదే స్థానానికి యెన్నికైనారు. వీరు జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటీ సభ్యులు.

11. శ్రీ అంతయ్య వీరు సంగారెడ్డి వాస్తవ్యులు. నిమ్నజాతి సమాఖ్య సభ్యులు. సంగారెడ్డి నియోజక వర్గంలో రిజర్వుడు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా వీరు శాసన సభకు యెన్నికైనారు. వీరు జిల్లా ప్లానింగు, అభివృద్ధి కమిటి సభ్యులు.

ప్రభుత్వాధికార్లు

1 శ్రీ కె. బి. లాల్, ఐ. ఏ. ఎస్. జిల్లా కలక్టరు



మెదక్ కోట

2 శ్రీ ముర్తుజాఖాన్, సెషన్సు జడ్జి.

3 శ్రీ అఫ్‌జల్ హుస్సేన్ ఫరూకీ, జిల్లా మేజస్ట్రేటు.

4 శ్రీ సఫ్‌దర్ హుస్సేన్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు.

5 డా. సయ్యదలీ, జిల్లా వైద్యాధికారి.

6 శ్రీ జి బాపూరావు, పబ్లిక్ వర్క్సు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రోడ్లు, భవనాలు)

7 శ్రీ మొహిసినుద్దీన్ హాకానీ, ప. వ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (సాగునీటి సరఫరా బ్రాంచి)

8 రఫీయుద్దీన్, జిల్లా అడవుల అధికారి.

9 శ్రీ ప్రేమ్ రాజమాధుర్, జిల్లా ప్లానింగు ఆఫీసరు.

10 శ్రీ జి బి అప్పలస్వామి, ఎక్సైజు సూపరింటెండెంటు.

11 శ్రీ గోవింద రావు, జిల్లా వ్యవసాయాధికారి.

12 శ్రీ సయ్యద్ మహమ్మద్ ఇజాక్, వాణిజ్యం, పరిశ్రమల సూపరింటెండెంటు.

13 శ్రీ మీర్ మహమ్మదాలి, సహకార సంఘాల అసిస్టెంటు రిజిస్ట్రారు.

14 శ్రీ ఎస్. శంకరం, వాణిజ్య పన్నుల అధికారి.

15 శ్రీ ఎస్. రామకృష్ణయ్య, జిల్లా విద్యాధికారి.

16 డా. మాణిక్ చందర్, జిల్లా ఆరోగ్యాధికారి.

17 శ్రీ పురుషోత్తమ రావు, జిల్లా పశు వైద్యాధికారి

అభివృద్ధి కార్యక్రమ కేంద్రాల విశేషాలు

నాగార్జున సాగర్‌కి చైనా ఇంజనీర్ల ఆగమనం

భారతదేశంలో పర్యటిస్తూ వివిధ నదీ లోయ ప్రాజెక్టుల్ని సందర్శిస్తున్న నలుగురు నవచైనా చీఫ్ ఇంజనీర్లు 1958 ఫిబ్రవరి 26 నుంచి 28 వరకూ నాగార్జున సాగర్ ఆనకట్ట వద్ద గడిపారు.

ఈ మూడు రోజులలోను వారు ఆనకట్టను, కాలవలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనిని శ్రద్ధగా పరిశీలించారు. అధికాహార ోత్పత్తికై సువిశాలమైన భూములకు నీటిని అందజేయుగల బ్రహ్మాండమైన ఆనకట్ట నిర్మాణాన్ని చూచి వారు హర్షించారు. ఆనకట్ట స్థానికంగా లభ్యమయే నిపుణులు, వస్తు పరికరాలతో నిర్మింపబడుతున్నదని తెలుసుకొని వారు మరీ సంతోషించారు. అందుకు వారు ఆంధ్ర ప్రదేశ్, భారత ప్రభుత్వాలను అభినందించారు.

నాగార్జున కొండను కూడా సందర్శించిన తరువాత వారు 1958 ఫిబ్రవరి 28వ తేదీన హైదరాబాదుకు ప్రయాణమై బయలుదేరారు.

గ్రామ నాయకుల శిక్షణాశిబిరాలు

కృష్ణా జిల్లా మచిలీపట్నం తాలూకా లోని గూడూరు జాతీయ వికాస సేవాకేంద్రం అధ్వర్యాన 1958 ఫిబ్రవరి 26 నుండి 28వ తేదీవరకూ పొట్లపాలెం గ్రామంలో గ్రామనాయకుల శిక్షణా శిబిర మొకటి ఏర్పాటు చేయబడింది.

1958 ఫిబ్రవరి 26వ తేదీన బ్లాకు అభివృద్ధి అధికారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంలో, ఆ గ్రామం రైతు, గ్రామ నాయకులలో ఒకరు అయిన శ్రీ వి. కాంకోటయ్య అధ్యక్షతవహించారు. అయినగూడూరు పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ వై.వి. రాఘవరావు శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. ప్రజలు అభిప్రాయభేదాల్ని విస్మరించి అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని ఉద్బోధించారు. దేశ స్వాతంత్ర్యానంతరము ముఖ్యంగా పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రజలు పొందిన అభివృద్ధికరమైన వివిధ మార్పులను గురించి కూడా ఆయన శిక్షణ పొందుటకు వచ్చినవారికి వివరించి చెప్పారు.

మరునటి రోజు కార్యక్రమాలకి గూడూరు జిల్లా బ్లాకు ప్లానింగ్ అండ్ డెవలప్మెంటు కమిటీ వైస్ చైర్మన్ శ్రీ బి. నిరంజనరావు అధ్యక్షత వహించారు. మచిలీపట్నం వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరు జపానుపద్ధతి సేద్యంలో గల లాభాలను ముఖ్యంగా విత్తనాల తయారీని గూర్చి వివరించి చెప్పారు. గ్రామ పారిశుద్ధ్యాన్ని గూర్చి ఆరోగ్యాన్ని కాపాడుకోడానికి అవలంబించవలసిన పద్ధతులను గూర్చి హెల్తు ఇన్‌స్పెక్టరు మాట్లాడారు. జాతీయ వికాస సేవా కార్యక్రమాల విజయానికి స్త్రీలు వహించవలసిన పాత్రను గూర్చి సాంఘిక విద్యా ఆర్గనైజరు (స్త్రీ) మాట్లాడారు.

ఆఖరురోజు కార్యక్రమానికి శిక్షణ పొందుతున్న గ్రామ నాయకులలో ఒకరైన శ్రీ వి. రామయ్య అధ్యక్షత వహించారు. మత్స్య పరిశ్రమల శాఖకు చెందిన అసిస్టెంటు ఇన్స్పెక్టరు మంచిచేపల వల్ల కలిగే లాభాలను వివరిస్తూ, చెరువులలోను బావులలోను ఎక్కువగా చిరుచేపల్ని పెంచమని వుద్బోధించారు.


శిబిరంలోని నాయకులు గ్రామస్థుల సహాయంతో ఒక ఫర్లాంగు పొడుగున కచ్చారోడ్డు నిర్మించారు. ఇందులో దాదాపు 75 మంది పాల్గొన్నారు.

సముద్ర చేపలు, మంచినీటి చేపల ప్రదర్శనం ఒకటి ఏర్పాటు చేయబడింది.

శిబిర [illegible] కు 191 [illegible] పాల్గొన్నారు. గ్రామస్థులే [illegible] కార్యక్రమం జరగడం ఇదే తొలిసారి. ఇక్కడ 7 గ్రామాలకి చెందిన గ్రామనాయకులు మొత్తం 54 మంది శిక్షణ పొందారు.

2. గూడూరు జాతీయ వికాస సేవాకేంద్రం అధ్వర్యాన 1958 మార్చి 6 నుండి 8 వ. తేదీవరకు తరకటూరులో మరొక గ్రామనాయకుల శిక్షణా శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంలో హరిజన సేవక సమాజ్ కన్వీనరు శ్రీ కొడాలి ఆంజనేయులు, శ్రీ ఆర్. అచ్యుతరామయ్య, పెన్కురు జిల్లా ప్లానింగ్ ఉద్యోగులు శిక్షణపొందే గ్రామనాయకులను ఉద్దేశించి తమతమరంగాలలో జరుగుతున్న కార్యకలాపాలను గూర్చి మాట్లాడారు. తరకటూరు గ్రూపుక్రింద ఉన్న గ్రామాలనుంచి వచ్చిన గ్రామనాయకులు మొత్తం 50 మంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ [illegible] [illegible] ప్రదర్శనం [illegible] కలాపాలు ఏర్పాటు చేయబడినవి.

3. శ్రీకాకుళం జిల్లాలోని బుర్జా జా. వి. సే. కేంద్రం బ్లాకుస్థాయి రెండవ మేలా, గ్రామనాయకుల 6 వ. శిక్షణా శిబిరం 1958 ఫిబ్రవరి 11 వ. తేదీనుంచి 13 వ. తేదీవరకూ వెంకటపతిరాజుపేటలో పుచితరీతిని జరుపబడినవి. ఇందుకయిన ఖర్చులో నూటికి నూరుపాళ్ళను గ్రామస్థులు భరించారు. ఇవి 1957-58 లో గ్రామస్థుల పూర్తి ఖర్చుపై జరిగిన మొట్టమొదటి మేలా,



తిరుమలాయ పాలెం సమాజాభివృద్ధి కేంద్రంలో గ్రామ నాయకుల శిక్షణా శిబిరం ప్రారంభం.

గ్రామనాయకుల అయిదవ శిక్షణా శిబిరం (ఎప లైజుడు) అయివున్నవి.

ఫిబ్రవరి 13 న పశుప్రదర్శన మొకటి పర్పాటు చేయబడింది. ఆటల పోటీలు జరుపబడ్డాయి. వాటిలో చుట్టుప్రక్కల 4 గ్రామాలలోని బడిపిల్లలు 200 మంది పాల్గొన్నారు. పాలకొండ స్కూళ్ళ ఇన్స్పెక్టరు గెలుపొందిన పిల్లలకు బహుమతులు పంచిపెట్టినారు. 12-2-58 న ఒక ప్రదర్శనం యేర్పాటు చేయబడింది. అక్కడ వ్యవసాయ, కుటీర పరిశ్రమల వస్తువులు, చేమగ్గాలు జనపనార, జనపనార వస్తువులు, కుట్టుపని వస్తువులు మున్నగునవి ప్రదర్శించబడినవి.

బ్లాకు గ్రామాలనుంచి గ్రామస్థులు ప్రదర్శన వస్తువుల్ని తెచ్చి, పోటీలలో పాల్గొన్నారు. జిల్లా పశువైద్యాధికారి, ప్రముఖ అనధికారులతో కూడిన ఒక సంఘం ఉత్తమమైన పశువులను, కోళ్ళను నిర్ణయించింది. వాటికి బహుమతులు యివ్వబడినవి. వుత్తమ వ్యవసాయ వస్తువులు, తదితర వస్తువులకు కూడా బహుమతులు ఇవ్వబడినవి. రాత్రిళ్లు బుర్రకథలు, సమాజాభివృద్ధి కార్యక్రమం పై చలనచిత్ర ప్రదర్శనములు మున్నగు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహింప బడినవి.

తిరుమలాయ పాలెం సమాజాభివృద్ధి కేంద్రం

ఖమ్మం జిల్లాలోని తిరుమలాయ పాలెం సి. డి. బ్లాకులోని తీర్థల్ గ్రామంలో 1958 ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు ఒక మేలా జరుపబడింది. బ్లాకు సిబ్బందివారు ప్రదర్శించిన వస్తువుల్ని సుమారు 3 వేల మంది ప్రజలు చూచి, ఆనందించారు. పోస్టర్లు, బ్లాకులు, చార్టులు, ప్రత్యక్ష ప్రదర్శనముల ద్వారా బ్లాకులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించ బడినవి.

ఇదే బ్లాకులోని వెంకటాయపాలెం గ్రామంలో 1958 ఫిబ్రవరి 23 నుంచి 25 వరకు గ్రామనాయకుల శిక్షణా శిబిరం పర్పాటు చేయబడింది ఆరు గ్రామాలకి చెందిన 40 మందికి ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పశువైద్య, సాగునీటి సరఫరా పద్ధతులలో శిక్షణ యివ్వబడింది.

(4) హైదరాబాదు జిల్లా చేవెళ్ల జా. వి. సే. కేంద్రంలోని షహాబాదులో 1958 ఫిబ్రవరి 21 నుంచి 23 వరకు గ్రామనాయకుల శిక్షణా శిబిరం ఒకటి పర్పాటు చేయ బడింది. ఈ శిబిరానికి, స్థానిక గ్రామనాయకుడు, బ్లాకు ప్లానింగ్, అభివృద్ధి కమిటీ సభ్యుడు అయిన శ్రీ ఎం. సింగప్ప అధ్యక్షుడుగా ఎన్నుకో బడెను. ఇక్కడ శిక్షణ పొందుటకు షహాబాదు మండలంలోని గ్రామాలనుంచి 50 మంది వచ్చారు. ఈ శిబిరం నిర్వహించబడిన సమయంలోనే స్వల్ప మొత్తాల పొదుపు వుద్యమానికి సంబంధించిన సమావేశం కూడా జరగడం తటస్థించింది. చిన్న మొత్తాల పొదుపు పథకం ప్రాముఖ్యాన్ని గూర్చి డిప్యూటీ కలెక్టరు, తహశీల్దారు, ఇతర స్థానిక నాయకులు మాట్లాడుతూ, ప్రజలు తమ శక్తికొలది దానికి పెట్టుబడి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

(5) కృష్ణాజిల్లాలోని కంచికచెర్ల జా. వి. సే. కేంద్రంలోని మోగల్లు గ్రామంలో 1958 ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు గ్రామనాయకుల శిక్షణా శిబిరం (స్పెషలైజుడు) నిర్వహించ బడింది.

(6) అరకు లోయలోని సొవ్వ గ్రామంలో 1958 ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు గ్రామనాయకుల ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించ బడింది. ఇక్కడ 18 వూళ్లనుంచి వచ్చిన 30 మంది ఆదివాసులకు శిక్షణ ఇవ్వబడింది. శిక్షణ పొందిన గ్రామనాయకుడు శ్రీ బి బాలాజీ 1958 ఫిబ్రవరి 26 వ. తేదీ ఉదయం 8 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆ తరువాత ఆ ప్రాంతంలోని పశుసంపద అభివృద్ధికిగల అవకాశాలను గూర్చి చర్చించుటకు ఒక చర్చాగోష్ఠి జరుప బడింది. పశువులకు షెడ్లు వుండాలనీ, పశుపోషణకు ఆరోగ్య కరమైన పద్ధతులు అవలంబించ బడాలనీ ఆది వాసులకు నచ్చచెప్ప బడింది. పశువులకు వచ్చే వివిధ వ్యాధులు, వాటి నివారణోపాయాలు వారికి వివరించి చెప్ప


బడినవి. పశువుల వ్యాధులు వ్యాపించినప్పుడు ఆ విషయాన్ని తెలియచేసి, వాటిని అరికట్ట డానికి వీలు కలిగించాలని శిక్షణ పొందేవారిని కోరడం జరిగింది. గిరిజనులకు పశువుల పాలు పిండే అలవాటు లేదు. కాబట్టి, పాలలోగల ఆహార పుష్టిని గురించి తెలియజేస్తూ, వారికి ఆవుపాలుపిండి చూపించడం జరిగింది. ఆరోగ్యాల ప్రాముఖ్యాన్ని గురించి వారికి వివరించ బడింది. ఆదర్శ రైతులకు సేద్యపు ఎద్దుల కొనుగోలుకై అప్పులను పంపి, మేలుజాతి పశువులను పెంపొందించుకోమని వారు ప్రోత్సహించ బడినారు. అక్కడ వట్టిగడ్డి తయారీ, గొర్రెల పెంపకం, కోళ్ల అభివృద్ధి మున్నగు విషయాలు కూడా బోధించ బడినవి.

శ్రీ బి. బాలాజీ తన ముఠా గ్రామాలలో విరాళాలు సేకరించి శిక్షణా శిబిరాన్ని నిర్వహించే బాధ్యతను తనంతటతానే స్వీకరించారు. విరాళాలు సేకరించేందుకై ఆయన పరిసర గ్రామనాయకులతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. వీరందరూ కలసి రూ. 100 లు సేకరించారు. అంతేగాక పందిళ్లకి కావలసిన సామగ్రి మున్నగు వాటిని కూడా సమకూర్చ గలిగారు. నిస్థానికంగా లభ్యం కానట్టి ఉప్పు, కిరసనాయిల్, నువ్వులనూనె మున్నగు వాటిని కొనుటకై ప్రాజెక్టు నిధినుండి రూ. 20 లు మాత్రమే ఖర్చుపెట్ట బడినవి.

క్రొత్త పాఠశాలా భవనం

తిరుమలాయ పాలెం సమగ్రాభివృద్ధి కేంద్రంలో జిడ్డచెర్వు గ్రామంలో ఖమ్మం జిల్లా కలెక్టరు 1958 ఫిబ్రవరి 28 వ తేదీన ఒక క్రొత్త పాఠశాలా భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ తన గ్రామం పిల్లల సంక్షేమం కొరకై పాఠశాలా భవనాన్ని నిర్మించిన శ్రీ రాఘవరెడ్డి గారి మార్గాన్నే అందరూ అనుసరించాలని ఆయన ఉద్బోధించారు.

కలెక్టరు సతీమణి తిరుమలాయ పాలెంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెరిచారు.



కోయ మహాసభ

ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా సుదిమళ్ల గ్రామంలో జిల్లా కోయ మహాసభ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు గారి అధ్యక్షతన జరుప బడినది. మహాసభ కన్వీనరు శ్రీ దాసరి వెంకట్రాములు గారు అధ్యక్షులకు, సభికులకు స్వాగతం చెప్పుతూ వెనుక బడిన వర్గాలుగా యింత వరకూ జీవితం గడుపు తున్న కోయ ప్రజల సాధక బాధకాలనూ, ఇబ్బందులనూ వివరించారు.

అనంతరం అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "స్వాతంత్ర్యం లేని దేశంలో ఆర్థిక, సామాజిక రంగాలలోనేమి, తదితర రంగాలలోనేమి పురోగమనం కుంటు పడుతుంది. నేడు మనం స్వేచ్ఛా జీవులం. పట్టణాలలో, పల్లెలలో, అరణ్యాలలో వుండే ప్రజలందరం మన జీవితాన్ని చక్క దిద్దుకుంటూ ముందుకు సాగిపోవాలి. మన సమాజంలో ఇప్పటికీ పాతుకు పోయిన అన్యాయాలు అనేకం ఉన్నాయి. వాటి వెనుక సంవత్సరాల చరిత్ర దాగివుంది. ఈ అవకతవకల నుండి ప్రజానీకాన్ని తప్పించి వారిని ఐకమత్య మార్గంలో పయనింప చేయాలి. ప్రజా సమస్యలు కేవలం ఉపన్యాసాల వలన, తీర్మానాల వలన తీరేవి కావు. వాటిని కేవలం నిర్మాణ కార్య క్రమం వలననే పరిష్కరింప గలం. ప్రభుత్వం వెనుక బడిన వర్గాల అభివృద్ధికోసం విపుల మైన కార్యక్రమాన్ని నిర్ణయించింది. వారికి కావలసిన సౌకర్యాలను, రక్షణలను కల్పిస్తున్నది. ఈ కార్య క్రమంలో మనం కూడ భాగస్వాములు కావాలి. ప్రభుత్వం సంకల్పించిన ఉదార ఆశయాల సాధనకు అధికారులు అనధికారులు నిష్పాక్షిక బుద్ధితో సహకరిస్తే అనైక్యత, సాంఘిక విభేదాలు సమసి పోతాయి."

తదుపరి శ్రీ శీలం సిద్దారెడ్డిగారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రెండు వెనుకబడిన తాలుకాలు కలవన్నారు. "ఈ తాలూకాలలో వేలాది వెనుక బడిన జాతులు తగిన సౌకర్యాలు లేక నివసిస్తున్నారు. ప్రభుత్వం పెద్ద మొత్తాలు ఈ జాతుల వికాసానికి ఖర్చు పెడుతున్నది. 5, 6 సంవత్సరాల నుండి యీ తాలూకాలలో కొన్ని చోట్లచెప్పుకోదగిన అభివృద్ధి సాధింప బడింది. అయినా కొన్ని ప్రదేశాలలో కోయలు యింకా తమ పాత విధానాలకు స్వస్తిచెప్పలేదు. చాలమంది కోయలు తమ పిల్లలను ఊళ్లలో పాఠశాల లున్నప్పటికీ పంపడంలేదు. ఇది వారికే నష్టదాయకం. నిరక్షరాస్యులుగా జీవించడం వల్లనే ఇంతకాలం వారు ఎన్నో అన్యాయాలకు గురికావడం జరిగింది" అన్నారు.

శ్రీ రాయ్ హీరాలాల్ మోరియాగారు ప్రసంగిస్తూ కులమత వర్గ విభేదాలు తరతరాలుగా మనలను ముందుకు పోకుండా నిలిపివేస్తున్నాయన్నారు. "కొంతమంది పెత్తందారులు అధికారాలను హస్తగతం చేసుకుని అమాయకులపై అనవసరమైన ఆంక్షలు విధించి దోచుకున్నారు. హరిజనోద్ధరణ కోసం గాంధీజీ తన జీవితాన్ని అంకితం చేశారు. మహాత్ముని ప్రయత్న ఫలితంగా యీనాడు వారిపైగల ఆంక్షలు చాలా వరకు తొలగినవి. ప్రభుత్వం యీనాడు ఈవర్గాల కోసం పెడుతున్న ఖర్చు సక్రమంగా వినియోగమవుతున్నదీ లేనిదీ బహు జాగ్రత్తగా గమనించాలి. సమాజంలో ఒక వర్గానికీ మరొక వర్గానికీ ఒక కులానికీ వేరొక కులానికీ మధ్య ఏకీభావం కుదరనంత వరకు స్వాతంత్ర్యసముపార్జన యొక్క సంపూర్ణ లక్ష్యం సిద్ధించదు.

"ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్లు, మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, కర్నూలు జిల్లాల్లో వెనుకబడిన వర్గాలవారి సంఖ్య ఎనిమిది లక్షలకు పైగా వుంది. ద్వితీయ ప్రణాళికా కాలంలో తెలంగాణా ప్రాంతానికి చెందిన వెనుకబడిన జిల్లాలలో ప్రభుత్వం రు. 19 లక్షలు ఖర్చు పెట్టాలని నిర్ణయించింది. ఇంకా యితర అభివృద్ధి కార్యక్రమాలకు రు 60 లక్షలు కూడా ప్రభుత్వం ఖర్చు పెట్టనున్నది.

"ప్రభుత్వం తలపెట్టిన యీ అభివృద్ధి పథకాలకు ప్రజలు సంపూర్ణ సహకారాన్ని యిచ్చి దేశ కల్యాణానికి తోడ్పడాలి" అన్నారు, శ్రీ మోరియా.

శ్రీ చింతల రాములుగారు, జిల్లా వెనుకబడిన వర్గసంఘ కార్యదర్శి, వారి ఇబ్బందులు, సమస్యలు గురించి వివరణాత్మకంగా మాట్లాడారు.

మహాసభ కన్వీనరు శ్రీ దాసరి వెంకట్రాములు గారు ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టారు.

1. వెనుకబడిన విద్యార్థుల విద్యాస్థాయి పెరుగుటకు, హెచ్చుసంఖ్యలో విద్యార్థులు పాల్గొనుటకు తగిన వసతి సౌకర్యాలు, ఉపకార వేతనములు, ఉచిత భోజన సౌకర్యాలు, గృహవసతులు, ప్రభుత్వం ఏర్పరుచుట, యీ వర్గాల రైతులకు భూవసతులు కల్పించుట.

2. వివిధ వృత్తులలో ఉన్నవారికి తగిన పరికరములు ఉచిత ధరలకు ప్రభుత్వము ఇప్పించుట. ఉత్పత్తి వస్తువుల విక్రయం ఎక్కువగా జరిపించి వారి అభివృద్ధికి తోడ్పడుట.

తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.



తెలంగాణా ప్రాంతపు సిబ్బంది రక్షణలు

కష్ట నిష్ఠూరాల పరిశీలనకు కమిటీ నియామకం :

ప్రభుత్వోద్యోగాలలో తెలంగాణా ప్రాంతపు సిబ్బందికి కల్పించబడిన రక్షణలు ఉల్లంఘించబడుతున్నాయని ప్రభుత్వంపై ఆరోపణ మోపబడింది. ఈ ఆరోపణలు కేవలం నిరాధారమైనవని వివరిస్తూ యీ సందర్భంలో ప్రజలకు కలిగిన అపోహను నివారించుటకు ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనను చేసింది. వివరాలు యివి.

ఉద్యోగాల విషయంలో తెలంగాణా ప్రాంతపు సిబ్బందికి యివ్వబడిన రక్షణలను అమలు జరపడం లేదని ప్రభుత్వాన్ని నిందిస్తూ యిటీవల ప్రజలు, వార్తా పత్రికలు, ఆఖరికి శాసన సభలోను కూడా పెక్కు ఫిర్యాదులు వినవస్తున్నాయి. ఈ ఫిర్యాదులు కొంత వరకూ అస్పష్టంగా వున్నాయి. హైదరాబాదు రాష్ట్రం నుంచి తీసికోబడిన తెలంగాణా ప్రాంతపు సిబ్బందికివ్వబడిన రక్షణలు, ప్రభుత్వోద్యోగాల ప్రారంభ రిక్రూట్‌మెంటులో తెలంగాణా అభ్యర్థులకి యివ్వబడిన కేటాయింపుల విషయాలు సరిగా అర్థం చేసుకొనబడలేదని మొత్తం మీద ఆ ఫిర్యాదుల వల్ల తెలుస్తున్నది. ఆంధ్ర రాష్ట్రం నుంచి వచ్చిన సిబ్బంది, హైద్రాబాదు రాష్ట్రం సిబ్బంది ఉద్యోగాలలో ముఖ్యంగా సీనియరు కేటగరీలకి సంబంధించిన వాటిలో యే నిష్పత్తిలో వున్నారో కూడా వారికి తెలియదు.

రక్షణలు స్థూలంగా మూడు రకాలుగా వున్నాయి.

1. సామాన్య గ్రెడేషన్ జాబితాలలో యేకీకరణ,
2. జీతం, ఉద్యోగ నిబంధనలు,
3. రిక్రూటు మెంటు

వీటిలో ప్రతి ఒక్క అంశం పరిస్థితి దిగువ యివ్వబడింది.

ఉద్యోగాల సమన్వయం :- తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలవ్యవస్థ, వుద్యోగ నిబంధనలలో వ్యత్యాసమున్న కారణాన ఆ రెండు ప్రాంతాల సిబ్బందులను యేకీకృతం చేయడం కష్టం. అందుకుకొంత ఆలస్యం కూడా జరుగుతుంది. ఈ రెండు ప్రాంతాల ఉద్యోగాలను సమీకృతం చేసి, సామాన్య గ్రెడేషన్ జాబితాలను తయారు చేయడానికై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను యిచ్చింది. ఈ జాబితాలకి శీఘ్రంగా తుది రూపమివ్వడానికి వీలుగా సలహా సంఘాల యేర్పాటును కూడా అది సూచించి వున్నది. ఆ ప్రకారము, గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగాలు రెండిటి విషయంలోను కూడా సలహా సంఘాలు యేర్పాటు చేయబడినవి. వాటిలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ప్రతినిధులు సమసంఖ్యలో వున్నారు. చాలా సందర్భాలలో యీ సలహా సంఘాల సిఫార్సులు యేకగ్రీవంగా వున్నాయి. మొత్తము మీద వాటిని ప్రభుత్వం ఆమోదించింది. స్టేట్ సర్వీసులలో వుండి ప్రభుత్వం ఉత్తరువుల వల్ల నష్టం కలిగిందనుకొన్న వారు పంపే అప్పీళ్ళ విచారణకై కేంద్ర ప్రభుత్వం కూడా ఒక సంఘాన్ని యేర్పాటు చేసింది. కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యులలో ఒకరు దాని అధ్యక్షుడు. పదవీ విరమణ చేసిన హైకోర్టు జడ్జి ఒకరు, ఉద్యోగంలో వున్న లేక పదవీ విరమణ చేసిన సీనియరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు ఒకరు దాని సభ్యులుగా వుంటారు.

స్టేట్ సర్వీసులు కాని యితర సర్వీసులన్నిటి నుంచి వచ్చే అప్పీళ్లు, విజ్ఞప్తుల పరిశీలనకై కూడా

కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని యేర్పాటు చేసి ఎ. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్. సభ్యులలో ఒకరు దాని అధ్యక్షుడు. దానిలో కేంద్ర ప్రభుత్వ శాఖకి చెందిన ఒక డిప్యూటీ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఒక వ్యక్తి యిద్దరూ సభ్యులుగా వుంటారు.

ఈ విధంగా, ఉద్యోగాల సమీకరణ, సామాన్య గ్రేడేషన్ జాబితాల తయారీ కేంద్ర ప్రభుత్వపు ఆదేశాల ననుసరించి జరుగుతాయి. ఈ ఆదేశాలు పునర్వ్యవస్థీకృతమైన రాష్ట్రాలన్నిటికీ వర్తిస్తాయి. ఇందువల్లనష్టం కలిగిందనుకొన్న యెవరైనా కేంద్ర ప్రభుత్వం యేర్పాటు చేసిన నిప్పుడు పాతమైన సంఘానికి అప్పీలు చేసుకోవచ్చు.

ఉద్యోగనిబంధనలు :- ప్రొబేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వపు హామీ యేమీ లేదు. కాని యేర్పడిన ఖాళీల విషయంలో, ఆంధ్ర సర్వీసు నిబంధనావళి క్రింద ఆంధ్రలో అప్రూవుడు ప్రొబేషనర్లకి ముందు ప్రాధాన్యత వున్నది. ఆంధ్రలో దాదాపు అన్ని తరగతుల ఉద్యోగాలకి ప్రొబేషన్ సిస్టంవున్నది. కాని తెలంగాణాలో మొత్తం మీద ఉద్యోగంలో మొదట చేరినప్పుడు తప్ప అటువంటి పద్ధతి లేదు. ఆంధ్రలో ప్రొబేషనరు లేక అప్రూవుడు ప్రొబేషనరు ఖాళీ లేక క్రింది ఉద్యోగంలోనికి పంపబడినప్పుడు, ఆ తరువాతి ఖాళీలో తిరిగి నియమించబడ్డానికి అతనికి చట్టబద్ధమైన హక్కు వుంటుంది. తెలంగాణాలో, స్పష్టమైన ఖాళీ వున్నప్పుడే, ఉద్యోగాభివృద్ధి, రెగ్యులర్ గా, యివ్వబడేది. స్వల్ప కాలం సెలవు లేక తదితరమైన ఖాళీలు యేర్పడినప్పుడు, పునర్నియామకానికై చట్టబద్ధమైన హక్కులేమీ లేకుండా కేవలం నెషనల్ ప్రమోషన్లు యివ్వబడేవి. కొన్ని ఉద్యోగాలలో, క్రింది వుద్యోగాలకి పంపబడిన ఆంధ్ర ప్రొబేషనర్లు లేక అప్రూవుడు ప్రొబేషనర్లు పెక్కురు వున్నారు. కొత్త వారికి ఉద్యోగాభివృద్ధి యివ్వకుండా వీరందర్ని తిరిగి నియమించాలంటే ప్రొబేషన్ సిస్టం లేని తెలంగాణా ప్రాంతపు సిబ్బందికి యిబ్బంది కలుగుతుంది. ఈ యిబ్బందిని తగ్గించడానికై ఆంధ్ర ప్రొబేషనర్ల జాబితా అఖరైపోయే వరకు, యేర్పడే ప్రతి మూడు ఖాళీలలోను రెండవ దానిని తగిన సీనియరు తెలంగాణా వ్యక్తికి యివ్వాలని ప్రభుత్వం వుత్తరువు చేసింది. ఆంధ్ర అప్రూవుడు ప్రొబేషనర్ల జాబితా అఖరయే వరకూ దీని వల్ల తెలంగాణా వారికి రక్షణ సమకూరుతుంది. ఆ తరువాత ప్రతిభ — సీనియారిటీ ప్రకారం నియామకాలు జరుగుతాయి.

వేతనపు స్కేళ్లు : ఖాయపు ఉద్యోగుల విషయంలో సబ్‌స్టాన్టివ్ వేతనం యథాతథంగా యివ్వబడుతుంది. ఒకరి స్థానంలో పని చేస్తున్న వారి సందర్భంలో వేతనం, వేతనపు స్కేలు కూడా 1-11-56కి కనీసం 3 సంవత్సరాల ముందు నుంచి ఆ వేతనం తీసుకుంటున్న వారి విషయంలో మార్చబడవు. తాత్కాలికోద్యోగుల విషయంలో, ఒకానొక స్కేలులో తీసుకునే వేతనం యథా ప్రకారం యివ్వబడుతుంది. కాని అదే స్కేలు మాత్రం యివ్వబడదు. అయితే అందుకు 1-11-56కు పూర్వం 3 సంవత్సరాలకి తక్కువ కాని కాలంలో ఆ వేతనాన్ని తీసుకుంటూ ఉండాలి. చేసే ఉద్యోగం అంతస్థు పునర్వ్యవస్థీకరణ తేదీకి ముందున్న అంతస్థుకంటె తగ్గకూడదు కూడా. 1-11-56కి పూర్వం 5 సంవత్సరాలకి తక్కువ కాకుండా ఆ వేతనం తీసుకుంటున్న తాత్కాలికోద్యోగి విషయంలో వేతనపు స్కేలుకూడా మార్చబడదు. 1-11-56కి పూర్వం అసందిగ్ధంగా హయ్యర్ టైం స్కేలుకి బదులు తీసుకొనబడే సందర్భంలో ప్రత్యేక వేతనానికి కూడా వేతనం మేరకే రక్షణ కల్పించబడుతుంది. ఈ విషయంలో సవివరమైన ఆదేశాలు ఇవ్వబడినవి. రక్షణలన్నీ అమలు జరుపబడుతున్నాయి. ఒక వేళ ఎక్కడైనా పొరపాట్లు జరిగితే, తెలియబరిస్తే అవి సరిదిద్ద బడగలవు.

రిక్రూటుమెంటు

తెలంగాణాలో జిల్లా స్థాయి సబార్డినేటు ఉద్యోగాలలో ఏర్పడే ఖాళీలు పూర్తిగాను, సెక్రటే

రియట్, రాజధానీ నగరంలో వున్న ప్రభుత్వ శాఖాధిపతుల కార్యాలయాల్లో ఏర్పడే ప్రతి మూడు ఖాళీలలోను ఒకటి నేరు నియామకంతో భర్తీ చేయవలసిన సందర్భంలో, ముల్కీ లకి అనగా తెలంగాణా ప్రాంతంలో 15 సంవత్సరాలు నివసించిన వారికి కేటాయించబడినవి. ప్రభుత్వానికి తెలిసినంతవరకూ యీ హామీ ఉల్లంఘించబడలేదు.

పూర్వం తెలంగాణా ప్రాంతంలో వయసడలించి తగినవారికి ప్రభుత్వోద్యోగాలు కేటాయించబడేవి కావు. ఇప్పుడు వారికి ప్రభుత్వం 25 శాతాన్ని కేటాయించుట ద్వారా ఆంధ్ర ప్రాంతంలో వున్న అటువంటి ప్రత్యేక సదుపాయాలతో సమానమైన వాటిని తెలంగాణా ప్రాంతానికి కూడా కల్పించింది.

ప్రామోషన్లు :- తెలంగాణా ఉద్యోగి మొట్ట మొదటిసారి ఉద్యోగాభివృద్ధి పొందినప్పుడు పూర్వ హైదరాబాదు స్కేలు లేక ఏకీకృతమైన కొత్త స్కేలు యీ రెండిటిలో దేనినైనా ఎన్నుకో వచ్చును. ఇదే ఉద్యోగాభివృద్ధి విషయంలో ఇవ్వ బడిన ఏకైక హామీ.

తగ్గించిన సిబ్బంది నియామకం

పూర్వ హైదరాబాదు రాష్ట్రం తగ్గించిన సిబ్బందిని 'ఎ', 'బి', 'సి' అని మూడు తరగతులుగా విభజించింది. 'ఎ' జాబితాలోని వారందరూ నేరుగా ఉద్యోగాలలోనికి తిరిగి తీసుకోబడినారు. 'బి' జాబితాలోనివారు పబ్లిక్ సర్వీసు కమిషన్ లేక ఉద్యోగ సాధక సంస్థల ద్వారా తీసుకో బడినారు. 'సి' జాబితాలోనివారు తిరిగి ఉద్యోగములోనికి తీసుకొనుటకు అర్హులు కారని నిశ్చ యించ బడింది.

తర్వాత తగ్గించబడిన ఉద్యోగులందరినీ తిరిగి తీసుకోవాలనే నియమం లేదు. కాని యీ విష యంలో ప్రజలు చాలా అపోహపడుతున్నారు. కమిషన్ వారిచే ప్రకటించబడిన లేక వారిచే ఖాళీలు నింపబడిన పదవుల విషయంలో పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులకు వయః పరిమితి నిబంధనల సడలింపు సౌకర్యము చేయబడింది. హైదరాబాదు పబ్లిక్ సర్వీసు కమీషను వారిచే లోగడ ఎన్నిక చేయ బడిన అభ్యర్థులను ఖాళీలు ఎర్పడగానే వారిలో నియమించడం జరుగుతున్నది. పూర్వ హైదరా బాదు సైన్యంలోని అధికారులు మినహా రిట్రెంచ్ చేయబడిన సివిల్ అధికారులలో ఉద్యోగ నియామకం అంతా ఉద్యోగాలలోనికి తీసుకో బడినారు. 'సి' జాబితాలోగల రిట్రెంచ్ చేయ బడిన నాన్ గెజెటెడ్ ఉద్యోగులను కూడా, తిరిగి సర్వీసు కమిషన్ వారి నిమిత్తం లేకుండా ఉద్యోగాలలోనికి తీసుకోవలెనా అనే విషయం పరిశీలనలో ఉన్నది.

ప్రాంతీయ సంఘం :- భారత రాజ్యాంగం 371 వ. సూత్రం క్రింద భారత ప్రభుత్వం ఒక ప్రాంతీయ సంఘాన్ని నియమించింది. ఈ సం ఘాన్ని నియమిస్తూ జారీ చేయబడిన ఉత్తర్వుకు అనుబంధంగా గల షెడ్యూలులోని విషయాలను పరిశీలించుటకు ఇది నియమించబడినది. ఈ షెడ్యూలులోని విషయాలు స్థానిక స్వపరిపాలన, ప్రజారోగ్యం, పరిశ్రమలు, వ్యవసాయం మొదలైన వాటికే సంబంధించి ఉన్నవి గాని ఉద్యోగ ములతో వీటికేమీ నిమిత్తం లేదు. సర్వీసుల విషయంలో ఇదివరకు పేర్కొన్న ప్రత్యేక గ్యారంటీలు అమలు జరుగుతున్నవి.

రక్షణ ఫలితాలు :- ఏమైనా వ్యక్తిగతంగా కలిగిన ఇబ్బందులనుగురించి ప్రభుత్వానికి నిర్దిష్టంగా ఫిర్యాదు లేమీ రాలేదు. సమన్వయం చేయబడిన సామాన్య గ్రేడేషన్ జాబితాలలో సీనియారిటీ నిర్ణయం విషయంలో కొన్ని విజ్ఞప్తులు వచ్చినవి. వాటిని పరిష్కరించుటకు భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక సంఘాలు యీ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించగలవు. జీత భత్యముల విషయాలలో వ్యక్తిగతంగా వచ్చే విజ్ఞప్తులు వాటి వాటి మంచి చెడులను బట్టి పరిష్కరించబడ గలవు.

ఇవి కాకుండా తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో ఒకే విధమైన ఉద్యోగ హోదాలోలేని అధికారులకు ఒకేవిధమైన విధులను కేటాయించే విషయంలో కొన్ని ఇబ్బందులు సాధారణంగా ఉన్నవి ఉదాహరణకు, తాసిల్దారు పదవులు తెలంగాణాలో గెజెటెడ్ ఉద్యోగాలు. ఆంధ్రలో నాన్-గెజెటెడ్ ఉద్యోగాలు. కాని యీ పదవులలో [illegible] వారు సర్వసామాన్యం [illegible] ఒకటే. సహా [illegible], తెలంగాణాలోని [illegible] స్ట్రార్లు, ఆంధ్రలోని సబ్ రిజిస్ట్రార్లు [illegible] ఇంతే. ఇటువంటి వారి [illegible] గజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఉభయులూ ఒకే సీనియారిటీ జాబితాలో చేర్చబడ లేదు. వారి జాబితాలు వేర్వేరుగా చూపబడినవి కాబట్టి యీ విషయంలో ఎవరికీ యిబ్బంది కలగదు. ప్రమోషన్లలో ఉభయ ప్రాంతాలకు కొంత నిష్పత్తిని కేటాయించడం ద్వారా యీ రెండు తరగతులవారి ప్రయోజనాలు సంరక్షించ బడినవి. ప్రత్యేక తరగతులకు చెందిన పదవులలో గల తెలంగాణా అధికార్లందరినీ సాధ్యమైనంత త్వరలో సమన్వయ పరచుకొని, క్రొత్త నియామకాలకి మామూలు స్కేళ్లు, తరగతులు మాత్రమే వర్తింప చేయాలని సంకల్పం. ఇప్పటి ఆందోళనలో అధిక భాగం వాణిజ్య పన్నులశాఖ నుండియే ప్రారంభమైనది. ఆ శాఖలో కొన్ని వ్యత్యాసాలు ఏర్పడినవి తెలంగాణాలోని రెండవతరగతి అమ్మకంపన్ను అధికార్లు గెజిటెడ్ అధికార్లు. 1957 సంవత్సరపు అమ్మకం పన్నుచట్టం అమలుతో వీరికి ఆంధ్రలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులైన డిప్యూటీ వాణిజ్య పన్నుల అధికార్లకుగల బాధ్యతలే ఇవ్వబడినవి. రెండవ తరగతి అమ్మకంపన్ను అధికార్లు, పై వాణిజ్యపన్నుల అధికార్లు, విడివిడిగా, రెండు ప్రత్యేక తరగతులక్రిందనే ఉంచబడినారు. అయితే హైదరాబాదునగరంలో అమ్మకం పన్నుల మండలాలను 11 నుండి 4 కు తగ్గించినందున, లోగడ మండలాల అధిపతులుగా పనిచేసిన రెండవతరగతి అమ్మకం పన్ను అధికార్లు 6 గురు లేక 7 గురు, ఇప్పుడు 1 వ తరగతి అమ్మకంపన్ను అధికార్లక్రింద పని చేయవలసివస్తున్నది. వారికి మున్ముందు ప్రమోషను వచ్చేవరకు యీ విధంగా వారు పనిచేయవలసి ఉంటుంది. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమ్మకం పన్నుల వ్యవహారాలలో ఐక్యత సాధించుటకై మండలాలను తగ్గించిన ఫలితంగా దురదృష్టకరమైన యీ పరిస్థితి తప్పనిసరిగా ఏర్పడింది. నగరంలో 11 మండలాలు ఏర్పాటు చేయటం ఏమంత భావ్యంకాదు. మద్రాసులో, ఇంతకంటే 3 రెట్లు [illegible] మండలాలు మాత్రమే ఏర్పాటై వున్నవి. [illegible] సామాన్యాలు [illegible] కాని మండలాలు తగ్గించుటచే [illegible] ప్రతి రెండవ తరగతి అమ్మకం పన్ను అధికారికీ మండలాధిపత్యం ఇవ్వటానికి మాత్రం వీలు కలుగలేదు. మరి కేవలం ఇందుకోసం మండలాలను ఏర్పాటు చేయలేముకదా.

ఇంకా తక్కువ స్థాయిలోగల ఉద్యోగులు ప్రత్యేక ప్రాంతీయ తరగతులలోనే ఉంటున్నారు. వారిలో ఒకరితో ఒకరికి పోటీలేదు. డిప్యూటీ వాణిజ్య పన్నుల అధికార్లు, అంతకు తక్కువ హోదాగల ఉద్యోగులు అనంతపురం, గుంటూరు, కాకినాడలలోని డిప్యూటీ వాణిజ్య పన్నుల కమిషనర్ల రేంజీల ననుసరించి ప్రాంతీయ సీనియారిటీ జాబితాలలో చూపబడినారు. అలాగే తెలంగాణా ప్రాంతంలోని వారుకూడా ప్రత్యేక తరగతిక్రింద పేర్కొన బడినారు. వారికి వుండే ప్రమోషను అవకాశాలు ఉండనే ఉన్నవి.

సీనియర్ పదవుల పంపిణీ:- పోతే సీనియర్ అధికార్ల విషయంలో, దిగువ పేర్కొన్న సంఖ్యలు గమనార్హములు. జనాభా ప్రాతిపదిక ననుసరించి యీ పదవులలో మూడవవంతు తెలంగాణా వారికి ఉండాలి. కాని వాస్తవంగా అంతకంటే చాలా ఎక్కువగానే ఉన్నాయి.

సచివాలయంలో:- 14 మంది కార్యదర్శులలో 8 మంది ఆంధ్రనుండి వచ్చినారు. 6 గురు తెలంగాణావారు.

డిప్యూటీ సెక్రటరీలు:- 29 మందిలో, 12 మంది ఆంధ్రనుండి వచ్చినవారు, 17 మంది తెలంగాణా వారు.

శాఖాధిపతులు:- గవర్నరు సిబ్బందిని మినహాయిస్తే, 35 మంది ఆంధ్రనుండి వచ్చినవారు, 26 మంది తెలంగాణావారు. ఇందులో, స్టేట్ రోడ్డు రవాణా కార్పొరేషన్ ప్రధాన కార్య నిర్వాహక అధికారి, నిజాం పంచదార ఫ్యాక్టరీ ఆపరేటివ్ డైరెక్టరు, సింగరేణి బొగ్గుగనుల ఆపరేటివ్. డైరెక్టరు పదవులు చేర్చబడలేదు. వీరు ముగ్గురుకూడా తెలంగాణావారే. [illegible] లెక్కిస్తే, ఆంధ్ర నుండి వచ్చినవారు 31 [illegible], తెలంగాణావారు 29 మంది కాగలరు.

ముఖ్యమైన శాఖాధిపతులను మాత్రమే లెక్కలోనికి తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉంటుంది. రెవిన్యూబోర్డుసభ్యులు నలుగురులో ఒకరు తెలంగాణావారు. వ్యవసాయశాఖ డైరెక్టరు, సహకార సంఘాల రిజిస్ట్రారు, మెడికల్ సర్వీసుల డైరెక్టరు, ప్రజారోగ్యశాఖ డైరెక్టరు ఆంధ్రనుండి వచ్చినవారు, పరిశ్రమలశాఖ డైరెక్టరు విద్యాశాఖ డైరెక్టరు తెలంగాణాకు చెందినవారు. 9 మంది చీఫ్ ఇంజనీర్లలో ఆంధ్రనుండి వచ్చినవారు 6 గురు, తెలంగాణావారు ముగ్గురు.

ఇబ్బందుల పరిష్కార సంఘం:- రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, ఐ.సి.ఎస్. రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ గులాం హైదర్, ఐ ఎ ఎస్. రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్త సభ్యులుగా ప్రభుత్వం ఉద్యోగుల ఇబ్బందుల పరిష్కార సంఘాన్ని నియమించింది. సిబ్బందినుండి వచ్చే ఫిర్యాదులు వ్యక్తిగతమైనవైనా, తరగతుల వారీగా వచ్చినవైనా గెజెటెడ్ ఉద్యోగులకు చెందినవైనా లేక నాన్ గెజెటెడ్ తరగతులకు చెందినట్టివైనా, యీ సంఘంవారు పరిశీలించి ప్రతి సందర్భంలోను తీసుకోవలసిన లేక తీసుకొనుట వాంఛనీయమైన చర్యను గురించి ప్రభుత్వానికిగానీ, లేక ఆయా శాఖలకుగాని, సలహా ఇస్తారు. ఈ కమిటీ పరిశీలించే విషయాలు యివి:-

1. రాష్ట్ర పునర్నిర్మాణ ఫలితంగా ఏర్పడిన ఇబ్బందులు.
2. పూర్వపు హైదరాబాదు రాష్ట్రానికి చెందిన [illegible] కలిగే యిబ్బందులు.
3. అన్యాయము, లేక పక్షపాత బుద్ధితో కూడిన చర్యల విషయంలో స్థూలంగా ఋజువు కనిపించే విషయాలు.

విలీనమైన సర్వీసులలో సీనియారిటీకి సంబంధించిన వాటిని యీ కమిటీ పరిశీలించదు. ఎందువల్లనంటే, ఆరకం యిబ్బందుల పరిశీలనకై భారత ప్రభుత్వంవారు యిదివరకే ఒక కమిటీని నియమించారు.

ఈ కమిటీకి తమ యిబ్బందుల్ని తెలియచేయగోరువారు వ్రాతమూలకంగా తెలియజేయాలి. అసలు ప్రతికి నాలుగు ప్రతులనుతీసి, వాటిని తమతమ శాఖాధిపతులద్వారా రాష్ట్రప్రభుత్వ సాధారణ నరిపాలనశాఖ (రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బ్రాంచి) డిప్యూటీ సెక్రటరీ పేర పంపాలి. ఈ సందర్భంలో, అన్ని ఫిర్యాదులు లేక పెటిషన్లు శాఖాధిపతులకు 1958 మే 20 వ. తేదీలోగా పంపబడాలి. శాఖాధిపతులు వాటిని, తమకు అవి చేరిన 10 రోజులలోగా పైకమిటీకి పంపాలనీ, యే పరిస్థితులలోను అందుకు భిన్నంగా వ్యవహరించరాదనీ ఆదేశాలు యివ్వబడుతున్నవి.

అవసరమని భావిస్తే, యీ కమిటీ దరఖాస్తుదార్లు లేక పెటిషనర్లు కోరిన పక్షంలో వారికష్టనిష్టూరాల్ని స్వయంగా వినవచ్చు.

మోటారు శకటాలపై పన్ను విధింపు

రాష్ట్రమంతటా గల పన్నుల, విధింపు కార్యక్రమంలో సమన్వయం సాధనకై ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసన సభవారు దిగువ పేర్కొన్న రెండు బిల్లుల్ని ఆమోదించారు.

1. 1958 మద్రాసు మోటారు శకటాల (ప్రయాణీకులు, వస్తువులపై పన్ను విధింపు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు.

2 1958 హైదరాబాదు మోటారు శకటాల పన్ను విధింపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు.

ఈ రెండు బిల్లులలోని నిబంధనలు 1-4-1958 నుండి గానీ, లేదా అందుకై ప్రకటించ బడు తేదీ నుండి గానీ అమల్లోకి రాగలవు.

మొదటి బిల్లు ననుసరించి ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమల్లో వున్న 1952 మద్రాసు మోటారు శకటాల (ప్రయాణీకులు, సరుకులపై పన్ను విధింపు) చట్టం తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేయ బడింది. స్టేజ్ క్యారేజీలు, పబ్లిక్ కారియర్ శకటాల్లపై వెళ్లే ప్రయాణీకుల పైన, వస్తువులపైన పన్ను విధించటానికి యీ చట్టం ఉద్దేశించ బడింది. ఈ పన్నులు యిప్పుడు ఆంధ్రప్రాంతంలో వసూలు చేయబడు తున్నవి. కాని తెలంగాణా ప్రాంతంలో యీ చట్టం నిబంధనల్ని వస్తు శకటాలకు మాత్రమే వర్తింప చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. తెలంగాణా ప్రాంతంలో స్టేట్ క్యారేజీలలో ప్రయాణించే ప్రయాణీకులనూ వస్తువులనూ పన్ను విధింపు నుండి మినహాయించే ప్రకటన ఒకటి విడిగా చేయబడుతున్నది. ప్రకటనలో పూర్వోక్తన్న నిర్ణీత తేదీ నుండి తెలంగాణాలోని పబ్లిక్ క్యారియర్ల యజమానులు చట్టంలో నిర్ణీతమైన రేట్ల ననుసరించి పన్ను చెల్లించాలి, సరుకుపై ఛార్జీల ద్వారా వారికి వచ్చే మొత్తంలో రూపాయకి 3 నయాపైసల వంతున గానీ లేక నెలకు మొత్తం రూ. 22.50 న. పై.లు గానీ చెల్లించవచ్చు. పన్ను చెల్లింపుకి సంబంధించిన ఇతర వివరాలు ఆయా ప్రాంతాలలోని ప్రాంతీయ ట్రాన్స్‌పోర్టు అథారిటీ కార్యదర్శినుండి గానీ, హైదరాబాదు, సికిందరాబాదు నగరాల విషయంలో రాకపోకల వ్యవహారాలను చూచే పోలీసు డిప్యూటీ కమీషనర్ నుండి గానీ తెలుసుకోవచ్చు

పోతే రెండవ బిల్లు ప్రకారం తెలంగాణా ప్రాంతంలోని మోటారు శకటాల మీద చెల్లింపవలసిన పన్ను రేట్లు పెంచబడినవి. ఈ రేట్లను ఆంధ్ర ప్రాంతపు రేట్లతో. సాధ్యమైనంత వరకు సమాన స్థాయికి తెచ్చుటకై యీ హెచ్చింపు జరిగింది. బిల్లులో పేర్కొన్న రేట్లు ప్రస్తుత రేట్ల కంటే 25 నుండి 300 శాతం వరకు ఎక్కువగా వున్నవి. అయినప్పటికీ యీ రేట్లు యింకా ఆంధ్ర ప్రాంతంలో అదేరకం శకటాలకి వర్తించే రేట్లకంటే చాలా తక్కువగానే వున్నవి. ఈ విషయంలో క్రమక్రమంగా సమాన స్థాయి సాధించబడుతుంది. టోలు పన్ను, యితర మునిసిపల్ పన్నుల విధింపు నుండి మోటారుశకటాలను మినహాయించే సమస్య విడిగా ఆలోచించ బడుతున్నది ఆ విషయంలో ఉత్తరువులు విడిగా జారీకాగలవు. ఇతర వివరాలకు పై పేరాలో పేర్కొన్న అధికారులతో సంప్రదించవచ్చు.


కోర్టు ఫీజు నిబంధనలు

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతములో, 1956 ఆంధ్ర కోర్టురుసుం, దావాల వాల్యుయేషన్ చట్టం. తెలంగాణా ప్రాంతంలో 1324 ఫ. హైదరాబాదు కోర్టురుసుం చట్టం, 1318 ఫ హైదరాబాదు దావాల వాల్యుయేషన్(జూరిస్‌డిక్షన్ ప్రయోజనాలకై) చట్టాలు అమలులో వున్నాయి. రాష్ట్రం యీ రెండు ప్రాంతాలలోను అమలులో వున్న పన్ను విధింపు కార్యక్రమంలో యేకత్వాన్ని సాధించవలసివున్నది. ఆయా ప్రాంతాలలో అమలు జరిగే చట్టాలను యేకం చేసే లోపలే ఆ ప్రయోజనాలను పొందుటకు వీలుగా 1956 ఆంధ్ర కోర్టురుసుం, దావాల వాల్యుయేసన్ చట్టం తక్షణం తెలంగాణా ప్రాంతానికి వర్తింప చేయ బడుతుంది. ఇప్పుడు అక్కడ అమలులోవున్న ఆ రెండు చట్టాలు రద్దుచేయ బడతాయి. ఈ నిర్ణయం అమలుకై 1956 ఆంధ్ర కోర్టురుసుం, దావాల వాల్యుయేషన్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టం అనే పేరుతో ఒక చట్టం చేయబడి, 26-3-58 తేదీగల ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ అసాధారణ సంచికలో ప్రకటింప బడింది. దాని నిబంధనలు 1-4-58 నుంచి అమలు పరచ బడతాయి. ఆ తేదీలునుంచి కోర్టురుసుం తెలంగాణా ప్రాంతంలో కూడా పైన పేర్కొన్న రెండు హైదరాబాదు చట్టాలక్రింద కాక 1956 ఆంధ్ర కోర్టురుసుం, దావాల వాల్యుయేషన్ చట్టం నిబంధనల ననుసరించే చెల్లించ బడాలి.




ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం

హైదరాబాదులోని ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయంలో 1968 మార్చి 18, 19 తేదీలలో బొంబాయి ఖాదీ, కుటీర పరిశ్రమల కమిషన్ యొక్క ఫిల్ము నతుస్ రెండు వార్తా చిత్రాలను ప్రదర్శించింది. ఈ మహా విద్యాలయంలో శిక్షణ పొందుతున్న ఎక్స్టెన్షన్ వుద్యోగుల నిమిత్తం యేర్పాటైన ఈ ప్రదర్శనలో ఖాదీ, కుటీర పరిశ్రమలు, భూదానం, వ్యవసాయం, మున్నగు వాటికి సంబంధించిన వార్తా చిత్రాలు చూపబడినవి. వాటి ప్రదర్శన విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ తోడ్పడింది. ఆ చిత్రాలు చక్కని విషయాలను బోధించేవిగా వున్నవి. శిక్షణ పొందే వారిని అవి బాగా ఆకర్షించాయి.







రాష్ట్ర సమాచార, ప్రణాళికల శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు 26-8-68 న హైదరాబాదులోని ఆలిండియా రేడియో కేంద్రంలో ప్రణాళికా ప్రచారం వేసవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంలో రాష్ట్ర శాసనసభ అధ్యక్షులు శ్రీ ఏ. కాశేశ్వరరావు అధ్యక్షత వహించారు.




కేంద్ర మంత్రిగా నియమితులైన శ్రీ బి. గోపాలరెడ్డికి 24-8-68 న రాష్ట్ర ప్రభుత్వం వీడ్కోలు విందు జరిపిన సందర్భంలో తీయబడిన గ్రూపు ఫోటో.



రాష్ట్ర ముఖ్యమంత్రి 1-3-58 న హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ తొలి ఉద్యాన ప్రదర్శనను ప్రారంభించారు




రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి 12-3-58 న హైదరాబాదులో భారతీయ కేంద్ర నూనెగింజల కమిటీ పదకొండవ (వార్షిక) సాధారణ సమావేశాన్ని ప్రారంభించారు.



రాష్ట్ర సమాచార, ప్రణాళికల శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు 26-3-58 న హైదరాబాదులోని ఆలిండియా రేడియో కేంద్రంలో ప్రణాళికా ప్రచారం వేసవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంలో రాష్ట్ర శాసనసభ అధ్యక్షులు శ్రీ ఏ. కాశేశ్వరరావు అధ్యక్షత వహించారు

కేంద్ర మంత్రిగా నియమితులైన శ్రీ బి. గోపాలరెడ్డికి 24-3-58 న రాష్ట్ర ప్రభుత్వం వీడ్కోలు విందు జరిపిన సందర్భంలో తీయబడిన గ్రూపు ఫోటో



రాష్ట్ర ముఖ్యమంత్రి 16.3.58 న హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ తొలి ద్రాక్ష ప్రదర్శనను ప్రారంభించారు




రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ) పి. తిమ్మారెడ్డి 12.3.58 న హైదరాబాదులో భారతీయ కేంద్ర నూనెగింజల కమిటీ పదకొండవ (వార్షిక) సాధారణ సమావేశాన్ని ప్రారంభించారు.



సాటిలేని మేటిపంట: డా. రామకోటేశ్వరరావు హైదరాబాదు తోలిచౌకిలోని తమ ద్రాక్ష తోటలో ద్రాక్ష పళ్లను యిది వరకు యెవరూ పండించనంత యెక్కువగా పండించారు. ఆ ద్రాక్షతోటను వీక్షిస్తున్న రాష్ట్రగవర్నరును చిత్రంలో చూడవచ్చు.

“ఆ గుంపులో బాలాను గుర్తించ లేక పోరు
అత నొక్కడే తన దుస్తులను ఎల్లప్పుడూ
టినోపాల్లో మెరిసే తెల్లగా
వుండేట్టు చేసుకుంటాడు.”



"టినోపాల్" జె.ఆర్. గెయిగి, ఎస్.ఏ., బాల్, స్విట్జర్లాండ్, వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

నిర్మించిన వారు : సుహృద్ గెయిగి ప్రైవేట్ లిమిటెడ్, వాడి వాడి, బరోడా.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
సుహృద్ గెయిగి ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పి.ఓ. బాక్సు నం 965. బొంబాయి.

SISTA'S-SG-45-TEL

"ఆంధ్రప్రదేశ్" ప్రకటన రేట్లు

—★—

'ఆంధ్రప్రదేశ్' పత్రికలో ఈ దిగువ రేట్లప్రకారం ప్రకటనలు స్వీకరించబడగలవు.

వివరాలు	మూడు భాషల పత్రికలకు			ఒక భాష పత్రికకు		
	పూర్తి పేజీ	సగం పేజీ	పావు పేజీ	పూర్తి పేజీ	సగం పేజీ	పావు పేజీ
	రూ	రూ	రూ	రూ	రూ	రూ
లోపలి పేజీ	200	125	75	100	55	30
వెనుకవైపు కవరుపేజీ	350	—	—	150	—	—
2, 3 కవరు పేజీలు	250	—	—	125	—	—

ఒక సంవత్సరం కొరకు స్థలమును కంట్రాక్టు తీసుకొన్నవారికి 20 శతి రిబేటు ఇవ్వబడుతుంది.

షరతులు

1. సాంకేతిక వివరాలు: $10\frac{3}{4} \times 8\frac{1}{2}$" డెమ్మీ.
2. ముందరి టైటిల్ పేజీపై ప్రకటనలు వేయబడవు.
3. పావు పేజీకంటే తక్కువ ప్రకటనలు స్వీకరించబడవు
4. ప్రకటించవలసిన విషయము, అది వేయబడవలసిన స్థలము మొదలగు వివరాలూ, దానికయ్యే మొత్తమూ ప్రతినెల 8వ తేదీలోపుగా ఈ కార్యాలయానికి చేరినట్లయితే, ఆ ప్రకటన మరుసటినెల పత్రికలో ప్రచురింపబడుతుంది. ప్రకటనకయ్యే మొత్తమును మనియార్డరు ద్వారాగాని, లేక క్రాస్ చేయబడని డిమాండు డ్రాఫ్ట్ద్వారాగాని పంపవలెను. డిమాండుడ్రాఫ్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధముల శాఖ డైరెక్టర్, హైద్రాబాదు–దక్కన్ పేరిట వ్రాయబడవలెను
5. ప్రకటన నిమిత్తమై పంపబడు బ్లాకుల విషయంలో తగు జాగ్రత్త వహింపబడుతుంది. అయితే మిషను మీద బ్లాకులు గనుక పగిలిపోయినట్లయితే అందుకు ఈ శాఖ బాధ్యతవహించదు.
6. ప్రకటన ఎంత స్థలంలో ఏవైనం ప్రకారం వేయవలసింది. ఒక భాష పత్రికలో వేయవలెనా, లేక మూడు భాషల పత్రికలలో వేయవలెనా అనే వివరాలను స్పష్టంగా తెలియపరచాలి. ఉత్తర ప్రత్యుత్తరాలను, పైకమును ఈ దిగువ చిరునామాకు పంపవలెను.

డైరెక్టర్,
సమాచార పౌరసంబంధముల శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
హైద్రాబాదు దక్కన్ — ..

దేశంతోపాటు మీరుకూడా అభ్యుదయం పొందండి!

మీరు మిగుల్చుకున్న డబ్బును భారత ప్రభుత్వ చిన్న మొత్తముల పొదుపు పథకమునకు పెట్టుబడి పెట్టండి!

భారత దేశం యొక్క

సామాజికాభివృద్ధి కార్యక్రమమునకు, గొప్పనదీలోయ ప్రాజెక్టులకు,
రైలు మార్గములు, రోడ్ల అభివృద్ధికి సహాయపడండి!

మీ డబ్బును ఈ క్రింది గ్యారంటీడ్ సెక్యూరిటీలలో దేనిలోనైనా పెట్టుబడి పెట్టండి!

12 సంవత్సరముల ట్రెజరీ ప్లాన్ సేవింగ్స్ సర్టిఫికెట్లు	మెచ్యూరిటీ పొందినమీదట నూటికి ఏడాదికి 5.41 వంతుల చొప్పున వడ్డీ ఇవ్వబడుతుంది. ఇవి రూ. 5 లవి మొదలు రూ. 5,000 లవి కూడా లభిస్తాయి. వ్యక్తిగతంగా ఒక్కొక్కరు రూ. 25,000 ల వరకు కొనవచ్చును.
10 సంవత్సరముల ట్రెజరీ సేవింగ్సు డిపాజిట్ సర్టిఫికెట్లు	ఏడాదికి నూటికి 4 వంతులు చొప్పున వడ్డీ ఇవ్వబడుతుంది. ఒక్కొక్కటి రూ. 100 లవి మొదలు రూ. 25,000 లవి కూడాలభిస్తాయి.
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకుఅకౌంట్లు	డిపాజిట్లపై రూ. 10,000 ల వరకు నూటికి 2½ వంతులచొప్పున వడ్డీ ఇవ్వబడుతుంది. శేషముపై రూ .15,000 ల వరకు నూటికి 2 వంతుల చొప్పున వడ్డీ ఇవ్వబడుతుంది.

15 సంవత్సరముల ఆన్యూటీ సర్టిఫికెట్లు

జారీచేయబడు ధరలు రూ 3,500, రూ. 7,000, రూ 14,000 రూ 28,000 వ్యక్తిగతంగా ఒక్కొక్కరు రూ. 28,000 ల వరకు కొనవచ్చును.	నూటికి ఏడాదికి 3½ వంతుల చక్రవడ్డీతో నెలసరి వాయిదాలుగా 15 ఏండ్ల లోపున తిరిగి చెల్లించబడుతవి.

ఆదాయపు పన్ను లేకుండా మీకు మంచి ఆదాయం లభిస్తుంది!
భారతదేశ ఉజ్జ్వల భవిష్యత్తుకొరకై పెట్టుబడి పెట్టండి!

ఇతర వివరములకు, ఈ పెట్టుబళ్ళకు సంబంధించిన నియమావళికొరకు :

నేషనల్ సేవింగ్సు కమీషనర్, సిమ్లా చిరునామాకుగాని లేక
రీజనల్ ఆఫీసరు, హైద్రాబాదు (దక్కన్)
చిరునామాకు గాని వ్రాయవలెను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

వైశాల్యం ...	106,041 చదరపు మైళ్లు
జనసంఖ్య ...	3,12,60,133
పురుషులు ...	1,57,42 912
స్త్రీలు ...	1,55,17,221
సగటు వర్షపాతం	
ఆంధ్ర ప్రాంతం ...	34.6 అంగుళాలు
తెలంగాణా ...	36.7 ,,
1954–55 లో	
ఆంధ్ర ...	41.5 ,,
తెలంగాణా ...	34.9 ,,
అరణ్య ప్రదేశం ...	1,40,26.000 ఎకరాలు
జిల్లాలు ...	20
తాలూకాలు ...	183
రెవిన్యూ సర్కిళ్లు ...	1,000
పట్టణాలు ...	293
గ్రామాలు ...	26,450
పంటల క్రింది ప్రదేశం ...	2,93,81,000 ఎకరాలు
1955-56 లో	
సాగునీరు లభించిన ప్రదేశం	66.8 లక్షల యెకరాలు
కౌళ్ల సంఖ్య ...	42,42,655
1955-56 లో	
వుత్పత్తి అయిన ఆహారధాన్యాలు ...	50.39 లక్షల టన్నులు
పశువులు	2,95,13,000
కోళ్లు ...	1,47,37,000
పాల వుత్పత్తి ...	15:5 లక్షల గేలన్లు
రైలుమార్గాలు ...	2,902 మైళ్లు
జాతీయ రహదార్లు ...	1,409 ,,
రాష్ట్ర రహదార్లు ...	2,072 ,,
జిల్లా పెద్దరోడ్లు ...	8,527 ,,
జిల్లా ఇతరరోడ్లు ...	3,458 ,,
పాఠశాలలు ...	28,000
కళాశాలలు ...	47
వృత్తి విద్యా కళాశాలలు ...	31

రిజిష్టరు నెం. H-373



భద్రాచలంలో శ్రీరామనవమినాడు శ్రీరామచంద్రస్వామి ఊరేగింపుచుట్టూ గుమిగూడిన భక్త బృందం